# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 310, | పేజీలు -12 | ఆదివారం - 14 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,









## లైంగిక వేధింపుల కేసును మీ 'రెజ్యూమె'లో రాసుకోండి వీసీకి చురక

- ఓ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌పై లైంగిక వేధింపుల కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఆసక్తికర తీర్పు
- తప్పు చేసిన భావన జీవితాంతం గుర్తుండేలా ఇటువంటి చర్యలు దోహదం చేస్తాయి

ఢిల్లీ: ఓ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌పై లైంగిక వేధింపుల కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఆసక్తికర తీర్పు వెలువరించింది. సాంకేతిక కారణాలతో కేసును కొట్టివేసినప్పటికీ ఈ కేసును రెజ్యూమెలో రాసుకోవాలని వీసీని ఆదేశించింది. తప్పు చేసిన భావన జీవితాంతం గుర్తుండేలా ఇటువంటి మిగతా..2లో

## ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం




- దేశ రాజధాని ఢిల్లీలో హెచ్3ఎన్2 వైరస్ కేసులు
- పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి
- ఇది ఇన్ ఫ్లుయెంజా-ఏ రకానికి చెందిన వైరస్
- జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు
- మాస్కులు, చేతుల శుభ్రతే నివారణ మార్గాలని నిపుణుల సూచన
- వృద్ధులు, చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

2లో

## అవినీతిని అస్సలు సహించని వ్యక్తిగా ప్రజల్లో సుశీలకు గుర్తింపు

నేపాల్ తొలి మహిళా సీజే నుంచి.. తొలి మహిళా ప్రధాని దాకా..



2లో

సుశీల కర్కీ ప్రస్థానం

- దేశం అల్లకల్లోలంగా మారిన వేళ
- ఉద్యమకారులకు తొలుత గుర్తొచ్చిన పేరు సుశీల
- వారణాసిలోని బెనారస్ హిందూ వర్సిటీలో
- పొలిటికల్ సైన్స్ పూర్తిచేసిన నేత

## ఫార్ములా ఈ-రేసు కేసులో కీలక పరిణామం

- ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు
- మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం
- ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదిక
- ఆమోదం వచ్చిన వెంటనే నిందితులపై చార్జిషీటు దాఖలు చేసేందుకు తిరిగి నివేదిక ఏసీబీకి చేరనుంది.



హైదరాబాద్: తెలంగాణలో ఫార్ములా ఈ-రేసు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏసీబీ ఇప్పటికే సమగ్రంగా నివేదికను రెడీ చేసింది. ఇక, తాజాగా ఆ రిపోర్టు తాజాగా విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. మిగతా..2లో

## మణిపూర్ సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు

### దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం'... కాంగ్రెస్

- ★ ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదు.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- ★ మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు
- ★ "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం.
- ★ మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది





ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' ) అని పేర్కొన్నారాయన.

ఇక.. మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదంటూ మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. "రెండేళ్ల తర్వాత బాధితులను పరామర్శించడానికి వెళ్లడం బాధాకరం. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడకు వెళ్లే వాళ్లు. స్వాతంత్ర్యం నుంచి అందరూ ప్రధానులు ఇదే సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రధాని మోదీ మాత్రం రెండేళ్లు ఆలస్యంగా దాన్ని పాటిస్తున్నారు అంటూ ఆమె ఎద్దేవా చేశారు.

తెగల మధ్య ఘర్షణలు.. తదనంతరం చెలరేగిన హింసతో చీకట్లో ఉండిపోయిన మణిపూర్‌ని ఇప్పుడు శాంతి-అభివృద్ధి అనే కొత్త ఉదయం తడుతోందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి పాలనలో ఉన్న ఆ రాష్ట్రంలో శనివారం ఆయన పర్యటించారు. వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం.. చురాచంద్‌పూర్ పీస్ గ్రౌండ్ వేదికగా మోదీ ప్రసంగించారు. మిగతా..2లో

## టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం

- ట్రిబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి వచ్చి సమీక్షిస్తారు
- న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తాం
- తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటాం
- ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ
- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం



హైదరాబాద్: ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు మిగతా..2లో



## రాహుల్ గాంధీతో యూపీ మంత్రి వాగ్వాదం..

- రాయ్ బరేలీలో 'దిశా' సమావేశం నిర్వహించిన అధికారులు
- ఎంపీ హోదాలో సమావేశానికి రాహుల్ గాంధీ అధ్యక్షత

## కాంగోలో పెను విషాదం.. రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

వాయవ్య కాంగోలో రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు



2లో

- మొదటి ప్రమాదంలో నదిలో పడవకు నిప్పు, 107 మంది మృతి
- రెండో ప్రమాదంలో 86 మంది విద్యార్థుల జలసమాధి
- అధిక బరువు, రాత్రి ప్రయాణాలే కారణాలని ప్రాథమిక అంచనా

## విదేశీ టీవీ డ్రామాలు చూసినా, షేర్ చేసినా ఉరి.. ఉత్తర కొరియాలో దారుణాలు!

ఉత్తర కొరియాలో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి సంచలన నివేదిక



2లో

- ప్రపంచంలోనే అత్యంత కఠిన ఆంక్షలున్న దేశంగా గుర్తింపు
- విపరీతంగా పెరిగిన నిఘా,
- బలవంతపు చాకిరీ, ఉరిశిక్షలు



2లో

## అంగన్‌వాడీల్లో 4,687 సహాయకుల పోస్టుల భర్తీకి ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్

- ఇటీవల మెయిన్ కేంద్రాలుగా మారిన మినీ అంగన్‌వాడీలలో ఈ నియామకాలు
- పదో తరగతి పాసైన 4,687 మంది మినీ కార్యకర్తలకు పదోన్నతులు
- పదోన్నతి పొందిన వారికి నెలకు రూ.11,500 గౌరవ వేతనం
- నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు
- త్వరలోనే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

## జగన్ మళ్లీ సీఎం అయితే.. పాలన అమరావతి నుంచే

### లక్ష కోట్ల వ్యయం భరించలేకే 3 రాజధానుల ఆలోచన

- ఇక విశాఖకు వెళ్లే ఆలోచన లేదని స్పష్టీకరణ
- మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో సజ్జల కీలక వ్యాఖ్యలు



అమరావతి: ఏపీ రాజధాని విషయంలో వైసీపీ తన వైఖరిని స్పష్టం చేసింది. భవిష్యత్తులో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమరావతి నుంచే పరిపాలన సాగిస్తారని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖపట్నం వెళ్లే ఆలోచన లేదని, అమరావతే రాష్ట్ర రాజధానిగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో మిగతా..2లో

## దేశానికి ఈశాన్య రాష్ట్రాలు వృద్ధి చోదక శక్తిగా మారాయి

- ఈశాన్య భారతం దేశానికే 'గ్రోత్ ఇంజిన్': ప్రధాని మోదీ
- మిజోరంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం
- ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది.. చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ
- కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రారంభించిన ప్రధాని
- ఢిల్లీ, కోల్‌కతా, గువాహటికి మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం
- గత ప్రభుత్వాలు ఈశాన్యంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయని విమర్శ
- దేశ రైల్వే మ్యాప్‌పైకి చేరిన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్



ఢిల్లీ: ఈశాన్య భారతదేశం ఇప్పుడు దేశానికే ఒక 'గ్రోత్ ఇంజిన్' (వృద్ధి చోదక శక్తి) అని, గత 11 ఏళ్లలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మిజోరంలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో రూ. 9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఒకప్పుడు 'సరిహద్దు రాష్ట్రం'గా పిలిచే ఈశాన్యం, ఇప్పుడు దేశానికి 'ఫ్రంట్ రన్నర్'గా మారిందని ఆయన అభివర్ణించారు. ఈ పర్యటనలో భాగంగా అత్యంత కీలకమైన 51.38 కిలోమీటర్ల బైరబీ-సైరంగ్ రైల్వే ప్రాజెక్టును ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మిగతా..2లో

# ఢిల్లీలో ఇన్ ఫ్లు యెంజా వైరస్ కలకలం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఎచ్3ఎన్2 ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు.

ఏమిటీ హెచ్3ఎన్2 వైరస్?

హెచ్3ఎన్2అనేది ఇన్ ఫ్లుయెంజా-ఏ వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. ఇది సాధారణంగా సీజనల్ ఫ్లూ, జలుబుకు కారణమవుతుంది. ఇది మన శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు ఎలా ఉంటాయి?

ఈ వైరస్ సోకినవారిలో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, పొడి దగ్గు లేదా కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయి. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, నీరసం, అలసట వంటివి కూడా బాధిస్తాయి. కొందరిలో, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో వాంతులు, విరేచనాలు కూడా కనిపించవచ్చు.

నివారణ, చికిత్స

ఈ ఫ్లూ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండాలి. సీజనల్ ఇన్ ఫ్లుయెంజా టీకా తీసుకోవడం వల్ల వైరస్ తీవ్రతను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ వైరస్ సోకితే, వైద్యుల సలహాతో పారాసెటమాల్ వంటి మందులు వాడాలి. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవడం, నీరు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. సాధారణంగా 5 నుంచి 7 రోజుల్లో లక్షణాలు తగ్గుముఖం పడతాయి.

వీరికి ప్రమాదం ఎక్కువ

అయితే, కొందరి విషయంలో ఈ వైరస్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

## అవినీతిని అస్సలు సహించని
# వ్యక్తిగా ప్రజల్లో సుశీలకు గుర్తింపు

నేపాల్: నేపాల్ తాత్కాలిక ప్రధానిగా ఆ దేశ మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ ఏర్పాటుకు కేబినెట్ తో కలిసి ఆమె తొలి అడుగు వేశారు. 2026 మార్చి 4న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. నేపాల్ కు తొలి మహిళా ప్రధానిగా ప్రస్తుతం సుశీల చరిత్ర సృష్టించారు. గతంలో ఆమె నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డులకెక్కారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా, అవినీతిని ఏమాత్రం సహించని వ్యక్తిగా సుశీలకు ప్రజల్లో గుర్తింపు ఉంది. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించిన జెన్ జెడ్ యువత ఆమెను తమ ప్రతినిధిగా, దేశ ప్రధానిగా ప్రతిపాదించింది. సుశీల తొలుత పొలిటికల్ సైన్స్ లో పట్టా పుచ్చుకున్నారు. ఉత్తరప్రదేశ్ లోని బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి 1975లో ఆమె ఈ పట్టా అందుకున్నారు. అనంతరం స్వదేశానికి వెళ్లిపోయిన సుశీల.. అక్కడ న్యాయ శాస్త్రంలో ఉన్నత చదువులు పూర్తిచేసి న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. అంచెలంచెలుగా ఎదిగి దేశ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2017లో సీజే సుశీల కర్కీ.. పోలీస్ నియామకాల్లో రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. దీనిపై ఆగ్రహించిన అప్పటి ప్రభుత్వం ఆమెపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టింది. అయితే, సుప్రీంకోర్టు స్టే విధించడంతో ప్రభుత్వం ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకుంది. దీంతో సుశీల సీజేగా 2022లో పదవీ విరమణ చేశారు. తాజాగా ఆమె దేశ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

# రాహుల్ గాంధీతో యూపీ మంత్రి వాగ్వాదం..

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్ లోని రాయ్ బరేలీలో ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ఎంపీ రాహుల్ గాంధీ, యూపీ మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్ ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి దినేశ్ మధ్యలో మాట్లాడడంపై రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి తాను అధ్యక్షత వహిస్తున్నానని, సమావేశంలో ఏదైనా మాట్లాడాలనుకుంటే ముందు అనుమతి కోరాలని రాహుల్ గాంధీ సూచించారు. దీంతో మంత్రి దినేశ్ స్పందిస్తూ.. లోక్ సభలో మీరు స్పీకర్ మాటను మన్నిస్తున్నారా? ఇప్పుడు మీ మాటను నేనెందుకు మన్నించాలని ప్రశ్నించారు. ఈ మేరకు జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దిశా సమావేశంలో జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై చర్చ జరుగుతుండగా మంత్రి దినేశ్ మధ్యలో కల్పించుకుని మాట్లాడడంతో రాహుల్ గాంధీ అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఏదైనా చెప్పాలనుకుంటే ముందుగా సభ అధ్యక్షుడి అనుమతి కోరాలని హితవు పలికారు. దీంతో రాహుల్ గాంధీ, దినేశ్ ల మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, ప్రస్తుతం బీజేపీ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దినేశ్ ప్రతాప్ సింగ్ అంతకుముందు కాంగ్రెస్ నేత కావడం విశేషం. 2022 లో దినేశ్ కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్ తో గెలిచి ప్రస్తుతం మంత్రి పదవిలో కొనసాగుతున్నారు.

## కాంగోలో పెను విషాదం.. రెండు పడవ ప్రమాదాల్లో
# 193 మంది జలసమాధి!

కాంగో: మధ్య ఆఫ్రికా దేశమైన కాంగోలో రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘోర పడవ ప్రమాదాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలో జరిగిన ఈ దుర్ఘటనల్లో విద్యార్థులు సహా కనీసం 193 మంది ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గల్లంతయ్యారు. ఈ ప్రమాదాలు వాయవ్య కాంగోలోని ఈక్వెటార్ ప్రావిన్స్‌లో చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం లుకోలీలా ప్రాంతంలోని కాంగో నదిలో దాదాపు 500 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ పడవలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో పడవ అదుపుతప్పి నదిలో బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 107 మంది మరణించగా, సుమారు 209 మందిని సురక్షితంగా కాపాడినట్లు మానవతా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక నివేదికలో వెల్లడించింది. ఈ సంఘటనకు ఒక రోజు ముందు, బుధవారం బసంకుసు ప్రాంతంలో మరో మోటరైజ్డ్ బోటు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మరణించిన 86 మందిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని ప్రభుత్వ మీడియా నివేదించింది. ఈ ప్రమాదంలోనూ పలువురు గల్లంతైనట్లు తెలిసింది. సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఈ రెండు ప్రమాదాలు జరిగాయి. అధిక బరువు, రాత్రి వేళల్లో ప్రయాణించడం వంటి కారణాల వల్లే బుధవారం నాటి ప్రమాదం జరిగిందని ప్రభుత్వ మీడియా పేర్కొంది. అయితే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉంటుందని స్థానిక పౌర సమాజ సంస్థ ఆరోపించింది. కాంగోలో రోడ్డు మార్గాలు సరిగా లేకపోవడంతో ప్రజలు చౌకగా ఉండే పడవ ప్రయాణాలపైనే ఆధారపడుతున్నారు. అయితే, సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, లైఫ్ జాకెట్లు వంటి భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల తరచూ ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది.

## విదేశీ టీవీ డ్రామాలు చూసినా, షేర్ చేసినా ఉరి..
# ఉత్తర కొరియాలో దారుణాలు!

ఉత్తర కొరియా: ఉత్తర కొరియాలో నియంతృత్వ పాలన రోజురోజుకూ మరింత కఠినంగా మారుతోంది. విదేశీ టీవీ డ్రామాలు చూసినా, షేర్ చేసినా ఉరిశిక్ష విధించే స్థాయికి అక్కడి చట్టాలను కఠినతరం చేశారు. ఆ దేశంలో మానవ హక్కుల అణచివేత తీవ్రస్థాయికి చేరిందని, ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతటి కఠినమైన ఆంక్షల మధ్య ప్రజలు జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల విభాగం తన తాజా నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం ఒక నివేదికను విడుదల చేసింది. సుమారు పదేళ్ల క్రితం ఉత్తర కొరియాలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు జరుగుతున్నాయని ఐరాస ఒక నివేదిక ఇవ్వగా, ప్రస్తుత నివేదిక ఆనాటి నుంచి ఇప్పటివరకు పరిస్థితి మరింత దిగజారినట్లు స్పష్టం చేసింది. 2014 తర్వాత చోటుచేసుకున్న పరిణామాలపై ఈ నివేదికను రూపొందించారు. ఇందుకోసం ఉత్తర కొరియా నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పారిపోయి వచ్చిన 300 మందికి పైగా బాధితులు, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కొత్త టెక్నాలజీ సాయంతో ప్రజల ప్రతి కదలికపైనా నిఘాను తీవ్రతరం చేశారని, శిక్షలను మరింత కఠినతరం చేశారని నివేదిక పేర్కొంది. 2015 తర్వాత అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలు, విధానాలతో పౌరుల జీవితంలోని ప్రతి అంశంపైనా ప్రభుత్వ నియంత్రణ పెరిగిపోయిందని తెలిపింది. బలవంతపు చాకిరీ, బహిరంగ ఉరిశిక్షలు సర్వసాధారణంగా మారాయని ఆందోళన వ్యక్తం చేసింది. "ప్రస్తుత ప్రపంచంలో మరే దేశ ప్రజలు కూడా ఇంతటి కఠినమైన ఆంక్షల కింద జీవించడం లేదు" అని 14 పేజీల నివేదికను ఇచ్చింది. అయితే, ఈ నివేదికను ఉత్తర కొరియా ప్రభుత్వం తిరస్కరించింది. ఈ నివేదికకు అధికారం ఇచ్చిన ఐరాస మానవ హక్కుల మండలి తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ఆ దేశం స్పష్టం చేసింది. ఇదే సమయంలో, కొన్ని పరిమిత మెరుగుదలలు కూడా ఉన్నాయని నివేదిక గుర్తించింది. నిర్బంధ కేంద్రాల్లో గార్డుల హింస తగ్గడం, నిష్పక్షపాత విచారణకు హామీ ఇచ్చేలా కొన్ని కొత్త చట్టాలు రావడం వంటి స్వల్ప సానుకూల అంశాలను కూడా ప్రస్తావించింది.

# టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు.

## అంగన్‌వాడీల్లో 4,687 సహాయకుల
# పోస్టుల భర్తీకి ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్

అమరావతి: ఏపీలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల పూర్తిస్థాయి (మెయిన్) అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అయిన 4,687 కేంద్రాల్లో సహాయకుల (హెల్పర్ల) పోస్టుల భర్తీకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు నియామక ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని 4,687 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయి కేంద్రాలుగా ప్రభుత్వం ఇటీవల మార్చిన విషయం తెలిసిందే. ఈ కేంద్రాల్లో సేవలను మరింత మెరుగుపరచడానికి, కార్యకర్తలపై పనిభారాన్ని తగ్గించడానికి ప్రతి కేంద్రానికి ఒక సహాయకురాలిని నియమించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కొత్తగా 4,687 సహాయకుల పోస్టులను మంజూరు చేస్తూ వాటి భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈ నియామకాలకు పదో తరగతి విద్యార్హతగా నిర్ణయించే అవకాశం ఉంది. మరోవైపు, అప్‌గ్రేడ్ అయిన కేంద్రాల్లో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. పదో తరగతి ఉత్తీర్ణులైన 4,687 మంది మినీ కార్యకర్తలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా గుర్తిస్తూ వారి గౌరవ వేతనాన్ని నెలకు రూ.11,500కు పెంచింది. తాజాగా సహాయకుల నియామకాలకు కూడా అనుమతి ఇవ్వడంతో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడనుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో మహిళా, శిశు సంక్షేమ శాఖ త్వరలోనే నియామకాలకు సంబంధించిన ప్రకటన విడుదల చేయనుంది.

## లైంగిక వేధింపుల కేసును
# మీ 'రెజ్యూమె'లో రాసుకోండి

మొదటి పేజి తరువాయి

సాంకేతిక కారణాలతో కేసును కొట్టివేసినప్పటికీ ఈ కేసును రెజ్యూమెలో రాసుకోవాలని వీసీని ఆదేశించింది. తప్పు చేసిన భావన జీవితాంతం గుర్తుండేలా ఇటువంటి చర్యలు దోహదం చేస్తాయని పేర్కొంది. పశ్చిమబెంగాల్‌లోని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ఉన్న ఎన్‌కే చక్రవర్తి తనను లైంగికంగా వేధించాడంటూ అక్కడే పనిచేస్తున్న అధ్యాపకురాలు ఆరోపించారు. వీసీగా 2019లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తనను పలుమార్లు వేధించాడని పేర్కొన్నారు. అయితే, చివరిగా ఏప్రిల్ 2023లో వేధించినట్లు చెబుతున్నప్పటికీ.. ఫిర్యాదు మాత్రం డిసెంబర్ 2023లో చేశారు. నిర్ణీత గడువుతోపాటు (మూడు నెలల) అదనపు (ఆరు నెలలు) వ్యవధి తర్వాత ఆ ఫిర్యాదు వచ్చిందన్న కారణంతో స్థానిక ఫిర్యాదు కమిటీ (ఎల్‌సీసీ) దాన్ని తిరస్కరించింది. అదే సమయంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించి బాధితురాలిపై ఫిర్యాదులు రావడం, వాటిపై విచారణ జరిగింది. ఆ తర్వాత ఓ విభాగానికి డైరెక్టర్‌గా ఉన్న ఆమెను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ఈ నేపథ్యంలోనే తనను లైంగిక వేధింపులకు పాల్పడడంతోపాటు ఇతర కేసుల్లో బాధితురాలిగా చేశారని ఆరోపిస్తూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌తోపాటు ఛాన్సలర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఈ వ్యవహారం సుప్రీంకు చేరింది. పిటిషన్‌ను విచారించిన జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ ప్రసన్నా బాలచంద్ర వర్లేలతో కూడిన ధర్మాసనం వేధింపుల గురించి స్థానిక ఫిర్యాదు కమిటీ కి ఆలస్యంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే, వేధింపులకు, బాధ్యతల నుంచి తప్పించేందుకు ఎటువంటి సంబంధం లేదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తప్పు చేసిన వారిని క్షమించవచ్చేమో కానీ, తప్పును మరచిపోకూడదని అభిప్రాయపడింది. సాంకేతిక కారణాలతో బాధితురాలు చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టలేకున్నా.. అభియోగాలను మాత్రం మరచిపోవద్దని పేర్కొంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తప్పు చేసిన భావన ఎప్పటికీ గుర్తుండేలా ఈ తీర్పును తన రెజ్యూమెలో రాసుకోవాలని ఆదేశించింది.

## దేశానికి ఈశాన్య రాష్ట్రాలు వృద్ధి
# చోదక శక్తిగా మారాయి

మొదటి పేజి తరువాయి

ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. దీంతో పాటు ఐజ్వాల్‌ను దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలతో కలిపే మూడు కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కొత్త రైల్వే లైన్, సర్వీసులతో మిజోరం కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడనుంది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'కాలాదాన్ మల్టీమోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రాజెక్ట్' గురించి ప్రస్తావించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే మిజోరంతో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు నేరుగా బంగాళాఖాతంతో అనుసంధానం అవుతాయని తెలిపారు. మయన్మార్ మీదుగా సాగే ఈ రవాణా కారిడార్, భారతదేశ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో భాగమని, ఇది ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని మోదీ వివరించారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు ఈశాన్యంలో కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు చేశాయని, వారి వైఖరి వల్లే ఈ ప్రాంతం తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని విమర్శించారు. "మా ఆలోచన, ప్రణాళికలు వేరు. ఈ ప్రాంతంలో శాంతి, అభివృద్ధిని తీసుకురావడమే మా లక్ష్యం. రైలు, రోడ్డు, వాయు, జల మార్గాల కనెక్టివిటీని ఇప్పటికే గణనీయంగా మెరుగుపరిచాం, భవిష్యత్తులో మరింత విస్తరిస్తాం" అని ప్రధాని స్పష్టం చేశారు. మిజోరం పర్యటన అనంతరం ప్రధాని మణిపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ చురచంద్‌పూర్, ఇంఫాల్‌లలో సుమారు రూ. 8,500 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. వీటిలో సైరంగ్-ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతా-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (వారానికి మూడుసార్లు), గువాహటి-సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును రూ.8,070 కోట్ల వ్యయంతో పూర్తి చేశామని తెలిపారు. 45 సొరంగాలు, 55 ప్రధాన వంతెనలతో ఈ మార్గం నిర్మాణం అత్యంత సవాలుగా సాగిందని ఆయన వివరించారు. 2014కు ముందు ఈశాన్య రాష్ట్రాల రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.2,000 కోట్లు కేటాయిస్తే, తమ ప్రభుత్వం వచ్చాక ఆ నిధులను ఐదు రెట్లు పెంచిందని కేంద్రమంత్రి పేర్కొన్నారు. రైల్వే ప్రాజెక్టుతో పాటు ప్రధాని పలు కీలక రహదారులకు కూడా శంకుస్థాపన చేశారు. ఐజ్వాల్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రూ.500 కోట్లతో నిర్మించనున్న ఐజ్వాల్ బైపాస్ రోడ్, అలాగే తెన్జాల్%-%సియాల్‌సుక్, ఖాన్‌కాన్%-%రొంగురా రహదారుల పనులకు శ్రీకారం చుట్టారు. వీటితో పాటు, ఐజ్వాల్‌లోని మువాల్‌ఖాంగ్‌లో ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్‌కు, క్రీడాభివృద్ధి కోసం ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ హాల్‌కు, రెండు రెసిడెన్షియల్ పాఠశాలలకు కూడా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు మిజోరం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది.

## మణిపూర్ సభలో ప్రధాని మోదీ
# కీలక వ్యాఖ్యలు.. కాంగ్రెస్ సెటైర్లు

ఢిల్లీ: మణిపూర్ ఆశల భూమి. గతంలో హింస అనే చీకటి ఈ అందమైన ప్రాంతాన్ని కమ్మేసింది. కానీ ఇప్పుడు నమ్మకం, శాంతి, అభివృద్ధి అనే కొత్త వేకువ రాబోతోంది. హింసతో ఎవరికీ లాభం ఉండదు. మీ పిల్లల భవిష్యత్తు కోసం శాంతిని ఎంచుకోండి. శాంతి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తించండి.. ఇంఫాల్‌లో కొత్త విమానాశ్రయం, జిరిబాం-ఇంఫాల్ రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు, మహిళా హాస్టళ్లు, ఐటీ పార్కులు వంటి వేల కోట్ల రూపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాం. మణిపూర్‌లో 60,000 పక్కా ఇళ్లు నిర్మించాం. 3.5 లక్షల ఇళ్లకు త్రాగునీటి సరఫరా అందిస్తున్నాం. మణిపూర్ అంతటా పక్కా ఇళ్లు నిర్మించాలన్నది మా అభిమతం. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ మణిపూర్ ప్రజలతోనే ఉంటుంది. గతంలో ఢిల్లీ నుంచి నిర్ణయాలు మణిపూర్‌కు రావడానికి నెలలు, సంవత్సరాలు పట్టేవి. ఓటు బ్యాంకు రాజకీయాలు ఈశాన్య భారతాన్ని ఇబ్బంది పెట్టాయి. కానీ గత 11 ఏళ్లుగా.. ఇక్కడి ఎన్నో సంక్షోభాలు పరిష్కారానికి నోచుకున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వంతో నిర్ణయాలు అమలు కావడానికి ఎంతో సమయం పట్టదు. మీరు కలలు కనండి. మేము వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తాం. భారత్ త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. అభివృద్ధిలో మణిపూర్ దేశంతో పాటు ముందుకు సాగుతుంది" అని అన్నారాయన. మోదీ రూ.8,500 కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులకు మణిపూర్‌లో శంకుస్థాపన చేశారు. ఇంఫాల్‌కు కొత్త ఎయిర్‌పోర్ట్, కొత్త హైవేలు, రైలు-రోడ్డు మార్గం అనుసంధానం, జిరిబమ్ ఇంఫాల్ మధ్య రైల్వే ప్రాజెక్టు, మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం కంటే ముందు.. చురాచంద్‌పూర్‌లో హింసాత్మక ఘటనల కారణంగా నిరాశ్రయులైన వారిని కలిసి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆ సమయంలో వాళ్లకు ఆయన ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు, హక్కుల విషయంలో మైతేయి, కుకీ తెగల మధ్య 2023 మే నెలలో ఘర్షణలు మొదలై.. ఆ అల్లర్లలో హింస ప్రజ్వరిల్లింది. ఆ ఘర్షణల్లో 250 మంది దాకా మరణించారు. వేలాది మంది(60 వేల మందికిపైనే) నిరాశ్రయులయ్యారు. అప్పటి నుంచి అక్కడ ఇంటర్నెట్ సేవలపై ఆంక్షల కారణంగా.. బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ నేపథ్యంతో.. వేల మంది ఇంకా తమ ఇళ్లకు చేరకుండా క్యాంపుల్లోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే బీరెన్ సింగ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అప్పటి నుంచి అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది.

ఇదిలా ఉంటే.. గతంలో.. మోదీ 2014లో ప్రధాని అయిన తర్వాత 2018లో ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను తొలిసారి సందర్శించారు. ఆ సమయంలో ఇంఫాల్ నగరంలో జరిగిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, 2022లో కూడా ఆయన మణిపూర్‌కు వర్చువల్ రూపంలో అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం కోసం ప్రసంగించారు. హింసాత్మక ఘర్షణల తర్వాత మోదీ ఇక్కడ పర్యటించడం ఇవాళే తొలిసారి(29 నెలల తర్వాత). 2023 జూలై 20న, హింసపై తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కు పెట్టాయి. మోదీ పర్యటన.. మణిపూర్ ప్రజలను అవమానించడమే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు.

ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన పెద్ద విషయమేమీ కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ చాలా కాలంగా సమస్యల్లో ఉంది. ఇప్పుడు ప్రధాని అక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది పెద్ద విషయం కాదు. ప్రస్తుతం దేశంలో అసలు సమస్య 'ఓటు దొంగతనం' ) అని పేర్కొన్నారాయన.

## జగన్ మళ్లీ సీఎం అయితే..
# పాలన అమరావతి నుంచే

మొదటి పేజి తరువాయి

మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సజ్జల ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడానికి గల కారణాలను సజ్జల వివరించారు. "అమరావతి నిర్మాణానికి సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చవుతుందని చంద్రబాబే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంత పెద్ద మొత్తంలో భారం మోయలేదనే ఉద్దేశంతోనే జగన్ మూడు రాజధానుల ఆలోచన చేశారు. అందులో అమరావతి కూడా ఒకటి" అని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచి ఉంటే జగన్ తప్పకుండా విశాఖ నుంచే పాలించేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ఈ విషయంపై ఇటీవల జరిగిన మీడియా సమావేశంలో జగనే స్వయంగా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. 2019కి ముందు జగన్‌కు మూడు రాజధానుల ఆలోచన లేదని సజ్జల తెలిపారు. రాజధానికి ప్రభుత్వ భూమి అయితే మంచిదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో చెప్పారని, అందుకే ఆయన ఇక్కడ ఇల్లు కూడా కట్టుకున్నారని అన్నారు. అమరావతిలో కొత్తగా భవనాలు నిర్మించాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న సచివాలయం పరిపాలనకు సరిపోతుందని అభిప్రాయపడ్డారు. గుంటూరు, విజయవాడ, మచిలీపట్నం కలిపి ఒక మెగా సిటీగా అభివృద్ధి చేస్తే చాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వంపై సజ్జల విమర్శలు చేశారు. తమ పార్టీ నాయకులపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తామనే విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని, వారికి కచ్చితంగా హెచ్చరికలు ఇవ్వాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన 'వే2న్యూస్' కాంక్లేవ్‌లో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి సజ్జల పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో
# కీలక పరిణామం

మొదటి పేజి తరువాయి

ఇక, తాజాగా ఆ రిపోర్టు తాజాగా విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. దీంతో, ఈ కేసులో ఏం జరుగుతుందా? అనే సస్పెన్స్ నెలకొంది. వివరాల ప్రకారం.. ఫార్ములా ఈ-రేసు కేసులో ఏసీబీ నివేదిక విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరింది. కాగా, మరో రెండు రోజుల్లో ఫైల్‌పై విజిలెన్స్ తుది నిర్ణయం తీసుకోనుంది. అనంతరం, ప్రభుత్వానికి ఫార్ములా ఈ-రేసు కేసు తుది నివేదికను అందజేయనుంది. ఒకవేళ, అక్కడ ఆమోదం వచ్చిన వెంటనే నిందితులపై చార్జిషీటు దాఖలు చేసేందుకు తిరిగి నివేదిక ఏసీబీకి చేరనుంది.

ఇక, ఫార్ములా ఈ-రేసు కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిలతో పాటు మరో ఇద్దరు ఏ4, ఏ5 నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. ఫార్ములా ఈ-కారు రేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది.

## భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం
## 86 శాతం పూర్తయింది: రామ్మోహన్ నాయుడు

విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు గుర్తించామని చెప్పారు. "మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. శ ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ పెంచేందుకు దృష్టి సారించాం." అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## జీఎస్టీ సవరణలతో దేశ ప్రజలపై తగ్గనున్న భారం: మోదీ

ఢిల్లీ:: 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. "2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారింది" అని అన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు.

## అధికారం కోసమే రాజధానిపై
## జగన్ మాట మారుస్తున్నారు: మంత్రి నారాయణ

విజయవాడ: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. "రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన" అని మంత్రి నారాయణ వివరించారు.

విజయవాడలో డయేరియా మూలాలు కనుక్కునేందుకు దృష్టి పెట్టాం

విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

## ఏపీలో 14 జిల్లాలకు
# కొత్త ఎస్పీలు నియామకం

అమరావతి: ఏపీలో 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా.. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

బీఆర్ అంబేడ్కర్ కోనసీమ- రాహుల్ మీనా, బాపట్ల- ఉమామహేశ్వర్, కృష్ణా- విద్యాసాగర్ నాయుడు, నెల్లూరు- అజితా వేజెండ్ల, తిరుపతి- సుబ్బరాయుడు, అన్నమయ్య- ధీరజ్ కునుగిలి, కడప- నచికేత్, గుంటూరు- వకుల్ జిందాల్, నంద్యాల- సునీల్ షెరాన్, విజయనగరం- ఏఆర్ దామోదర్, పల్నాడు- డి.కృష్ణారావు, ప్రకాశం- హర్షవర్ధన్ రాజు.

### ఎస్.ఆర్ పథకం కింద జోస్ అలుకాస్ ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల విలువైన

# కంప్యూటర్లు బహుకరణ.

## శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కార్పొరేట్ సామాజిక బాధ్యత పథకం కింద హనుమకొండలోని జోస్ అలుకాస్ బంగారు నగల దుకాణం వరంగల్, హనుమకొండ, కాజీపేట లోని ఆరు ప్రభుత్వ పాఠశాలలకు 12 లక్షల విలువైన కంప్యూటర్లు, ఇతర వస్తువులను హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జోస్ అలుకాస్, హనుమకొండ మేనేజర్ టీ .స్మితీష్, అసిస్టెంట్ మేనేజర్ గిరీష్, అకౌంట్స్ మేనేజర్ సుధీష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూలై వాడ, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల, లష్కర్ బజార్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రైల్వే గేట్, కిలా వరంగల్, ప్రభుత్వ ప్రాథమిక బాలుర పాఠశాల, కాజీపేట, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,కాజీపేట జాగీర్, మండల ప్రజా పరిషత్ పాఠశాల, వేలేరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం

## .....రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి.



నిర్మల్ : లోకల్ గైడ్ :కోర్టు కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్ గొప్ప అవకాశం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శ్యామ్ కోశి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పెంచనర్ల భవనంలో జరిగిన మూడవ జాతీయ లోక్ అదాలత్ సేవల, కమ్యూనిటీ మీడియేషన్ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయ మూర్తి మాట్లాడుతూ, కోర్టు కేసుల్లో రాజీ మార్గాల ద్వారా ఇరు వర్గాలకూ న్యాయం చేకూరుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు కక్షిదారులు ప్రశాంతంగా జీవించవచ్చని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి సుజన కళాసికం మాట్లాడుతూ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్ అదాలత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తోంది. వరకట్నం, గృహహింస, చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు వంటి కేసులు తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ, న్యాయవాదులు ప్రజలకు లోక్ అదాలత్ గురించి అవగాహన కల్పించి, వారిని కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, ఆస్తి గొడవలు తదితర కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు సులభంగా పరిష్కారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ సేవలు కోర్టులపై భారాన్ని తగ్గించడమే కాకుండా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిష్కారం చూపుతున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు ఈ విధానం ద్వారా సులభంగా పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కేసులను ఉపసంహరించుకున్న వారికి న్యాయమూర్తులు, కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. పలు కేసుల్లో బాధితులకు మంజూరైన నష్టపరిహార చెక్కులు, అటవీ జంతువుల దాడిలో నష్టపోయిన వారికి పరిహార చెక్కులు అందజేశారు. అనంతరం అతిథులను సన్మానించారు. అంతకుముందు జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తులను అటవీ శాఖ వసతి గృహంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు పూల మొక్కలతో స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యుడు పంచాక్షరి, డిఎల్ఎస్ఏ సెక్రటరీ రాధిక, ఎస్పీ జానకి షర్మిల, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, కోర్టు అధికారులు, న్యాయవాదులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

# అందించిన అభిమన్యు రెడ్డి.




జడ్చర్ల సెప్టెంబర్ 13( లోకల్ గైడ్):జడ్చర్ల నియోజక వర్గం రాజాపూర్ మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గడ్డం రమేష్ (45) సంవత్సరాలు అనారోగ్యం తో మరణించారు.ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండ శ్రీను.శ్రీనివాస్.అశోక్.నరేష్.మల్లేష్.బుచ్చయ్య గౌడ్.మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్న దారిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కుక్కలకు వ్యాక్సినేషన్,

# స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడుతుంది

## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). దేశంలో ఇటీవల కుక్క కాట్లు పెరిగిపోతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలలో అప్రమత్తతతో పాటు కుక్కలకు వాక్సినేషన్, స్టెరిలైజేషన్ వంటి కార్యక్రమాలు అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ పార్కులో కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద కుక్కల దత్తత కార్యక్రమాన్నినల్గొండ జిల్లాలో నిర్వహించడం పట్ల ఆయన అభినందించారు. ఒకవైపు కుక్కల సంతతి పెరగకుండా స్టెరిలైజేషన్ ఇస్తూనే, కుక్కలను కాపాడే ప్రయత్నం చేయాలని, ఎవరూ కుక్కలకు హాని చేయవద్దని, ఎట్టి పరిస్థితిలో చంపకూడదని అన్నారు.కుక్క కాట్ల పై ఇటీవలి సుప్రీం కోర్టు స్పందనను ఆయా ప్రస్తావించారు. నల్గొండ జిల్లాలో సుమారు 40 వేల కుక్కలు ఉన్నట్లు అధికారిక లెక్కల ప్రకారం తెలుస్తున్నదని,అయితే అమెరికా లాంటి దేశాల్లో కుక్కలను సైతం మనుషుల్లాగా చూస్తున్నారని, కుక్కలకు కూడా ఎంతో విలువ ఇస్తారని ,ప్రత్యేకించి కుక్కలకు ఫైవ్ స్టార్ హోటళ్లు ఉన్నాయని తెలిపారు.కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చిన వారిని ఆయన అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలకు భవిష్యత్తులో పూర్తి సహకారం ఇస్తామని, ప్రజలు కుక్కల బారిన పడకుండా ఉండేందుకుగాను కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన జిల్లా యంత్రాంగానికి సూచించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇటీవల కాలంలో వీధి కుక్కలు కోతులు, పిల్లుల సంఖ్య పెరిగిపోయి వాటి దాడులు ఎక్కువ అవుతున్నాయని, వాటిని నివారించేందుకు కుక్కల దత్తత వ్యాక్సినేషన్స్, స్టరీలైజేషన్ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహారాన్ని వీధుల్లో వేయడం, కుక్కలకు ఆహార పదార్థాలను అందించడం, తదితర కారణాలవల్ల కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఆహారాన్ని బయట పడవేయొద్దని కోరారు. కుక్కలను చంపడం నేరమని, అలా కాకుండా కుక్కల సంఖ్య పెరగకుండా స్టరీలైజేషన్ చేయడం వాక్సినేషన్ చేయడం వంటివి చేపట్టడం జరుగుతున్నదని, కుక్క కొరికిన వారు తప్పనిసరిగా రాబిస్ వ్యాధి సోకకుండా వ్యాక్సినేషన్ వేయించుకోవాలని, పెంపుడు కుక్కలకు ఇండ్లలో వ్యాక్సినేషన్ ఇప్పించాలని ఆమె తెలిపారు. నల్గొండ జిల్లాలో 92000 గృహాలు ఉండగా, సుమారు 5000 కుక్కలు ఉన్నాయని ఒక్కొక్కరుఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే కుక్కల బెడద ఉండదని తెలిపారు. శనివారం నిర్వహించిన కుక్కల దత్తత కార్యక్రమంలో 49 కుక్కలను దత్తత ఇచ్చినట్లు ఆమె తెలిపారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, దేవరకొండ ఏసీపీ మౌనిక, అడిషనల్ రమేష్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి , పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

### పురుషులతో పాటు మహిళలు

# ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). పురుషులతో పాటు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ కాలనీ సమీపంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి పెట్రోల్ పంపు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకొస్తున్నారని, తాను 2004 సంవత్సరంలో శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఒక్కో గ్రామంలో స్వయం



సహాయక మహిళా సంఘాలకు 15 కోట్ల వరకు రుణాలు ఇప్పించడం జరిగిందని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అన్ని పథకాల లబ్ధిని మహిళలకి ఇస్తున్నదని, ముఖ్యంగా ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం వంటివి ఉదాహరణగా చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు కలిసికట్టుగా పని చేసుకోవాలని కోరారు. ఎస్ఎల్బీసీ వద్ద ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ భవిష్యత్తులో బాగా నడుస్తుందని, మెడికల్ కళాశాల పక్కనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల, ఇటు హైదరాబాద్ రహదారికి ,నాగార్జునసాగర్ రహదారికి చేరువలో ఉండటం, పెట్రోల్ పంపు తో పాటు, ఏవి చార్జింగ్ మిషన్, కేఫ్ టేరియా,సూపర్ మార్కెట్ వంటివి ఇక్కడ బాగా నడుస్తాయని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ ఆస్పత్రికి మంచి వైద్య సేవలు అందిస్తున్నదని, ఇటీవలే ఏ ఐ జి ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల తో పాటు, జిజిహెచ్ ను దత్తత తీసుకున్నదని, కనగల్ లో పి హెచ్ డి లో గ్లూకోమా సెంటర్ ఏర్పాటు చేశామని, మహిళల ద్వారా కట్టంగూరు మండలం అయిటిపాములలో సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహిళలు బాగా పనిచేస్తే ఆర్థికంగా పురుషులతో పాటు, సమానంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సెర్ప్ సి ఈ ఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయ సంఘాలకు 20వేల కోట్ల రూపాయల రుణాలు ఇస్తున్నామని, చిన్న సంఘాల ద్వారానే మహిళల్లో ధైర్యం వస్తుందని, ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే మహిళ ముందడుగు వేస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకుని స్వయం సహాయక మహిళా సంఘాలలోని సభ్యులకు ప్రతి ఇంటికి రుణం వెళ్లే విధంగా చూడాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మహిళలకు అప్పగించగా, రాష్ట్రవ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తే నల్గొండ జిల్లాలో కోటీ 40 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ధాన్యం కొనుగోలులో సైతం 80 కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వయం సహాయక మహిళా సంఘాలు రాష్ట్రంలో ఆదాయం అర్జించారని, ప్రభుత్వము మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో పాటు ఆరోగ్యం, పిల్లల చదువు, పౌష్టికాహారం అందించాలని, గ్రామాలలో గృహహింసకు వ్యతిరేకంగా మహిళలకు తోడుగా నిలవాలని, ఆరోగ్యం, సామాజిక భద్రత చూసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే మహిళలు వాణిజ్య, వ్యవసాయ రంగాలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన పెట్రోల్ పంపును సక్రమంగా నిర్వహించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపు మూడవదని, మరో మూడు పెట్రోల్ పంపులు జిల్లాకు మంజూరు అయ్యాయని తెలిపారు. ఐ ఓ సి ఎల్ జనరల్ మేనేజర్ సుదీప్ రాయ్, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి మాట్లాడారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపుకలెక్టర్. జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫిష్ అవుట్ లెట్ ను ప్రారంభించారు

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

## సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం.

## సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే.

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి.

## సిపిఐ 77వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు.







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఆరోపించారు . ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామం లో ఉన్న అమరవీరుల స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పడమటి పల్లి నుండి దేవరకొండ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో 77వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించడం జరిగిందిఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుంచి, దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహర్లు అర్పిస్తూ.సామాన్యులే సాయుధులై భారతదేశ చరిత్రలో ఒక మహోజ్వల ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటం.రాచరికం, భూస్వామ్య వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమది.నిజాం నిరంకుశానికి, భూస్వాముల అరాచకానికి రజాకార్ల రాక్షసకాండకు, వ్యతిరేకంగా జరిగిన ఉద్ధృత సాయుధ పోరాటం అది.సామాన్యులే సాయుధులై చేసిన ప్రతి ఘటన ఇది.రైతులు ఎదిరించి,విద్యార్థులు ఉద్యమించి. మాతృమూర్తులు నడుం బిగించి,అణిచివేతపై పేదవాడు తన కోపాగ్నినే అంకుశంగా ఎక్కుపెట్టిన చిరస్మరణీయ యుద్ధమది,సామాన్యులే ఇంత త్యాగాలు చేసిన అరుదైన ఉద్యమమని చరిత్రకారులు చెబుతారు.అందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కించుకుంది. నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టెందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్ధ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారు పై సాయుధ పోరాటానికి సిపిఐ పిలుపునిచ్చిందన్నారు.. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్రబారిన తెలంగాణ నేల..నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యునిస్టులే. పటేల్ సైన్యం కాదు.తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యింది. పటేల్ సైనిక చర్య వల్ల కాదు.10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3 వేయిల గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులే.పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి.తెలంగాణ సాయుధ పోరాటాన్ని మరియు అమర వీరులను స్మరించుకుందాం...వారి ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేద్దాం.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మరియు అమరుల జీవిత చరిత్రలను.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలి.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,కిన్నెర యాదయ్య,గంగిడి రాంరెడ్డి, పందుల యాదయ్య,నీలా వెంకటయ్య, ఎండి మైనొద్దీన్,సీనియర్ నాయకులు యసాని పాండురంగారెడ్డి మండల కౌన్సిల్ సభ్యులు, మండల,పట్టణ శాఖ కార్యదర్శులు నాగవరం వెంకటేశ్వర్ రావు,జూలూరి జ్యోతిబస్, పగిల్లా బుచ్చయ్య,శ్రీపతి భూపాల్ రెడ్డి,కాటం గోవర్ధన్,ఎండి వహాబ్, కందుకూరి శ్రీను,వట్టేపు శివకుమార్,ఉడుత జంగయ్య, బొడ్డుపల్లి లక్ష్మి,కేశమోని సత్యమ్మ,పి గోపి, గంగలి పుల్లయ్య, కడారి నర్సింహా, మద్ది వెంకటయ్య, మావిళ్ల వెంకటయ్య,పుప్పాల గిరిప్రసాద్, ఎండి జాకిర్, తదితరులు ఉన్నారు.

# కేంద్ర నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు



గట్టు, లోకల్ గైడ్ :గట్టు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రలకు విడుదల చేస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పార్టీ జిల్లా నేత శివారెడ్డి గుర్తు చేశారు. మండల కేంద్రంలో శనివారం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు నాగప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా ఉండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నర్సిములు గౌడ్, వీరశేఖర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్. కృష్ణన్న పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న పుట్టినరోజు సందర్భంగా నల్లగొండ పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్ట ఎంకన్న గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలదండ వేసి బాణాసంచా కాల్చి కేకు కట్ చేసిబర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిడిపి రాష్ట్ర నాయకులు ఎల్వి యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షు ల దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం గత 50 సంవత్సరాలుగా అభివృద్ధి ఆత్మ గౌరవం రాజ్యాధికార దిశగా ఉద్యమిస్తున్నటువంటి ఉద్యమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి ఆర్ కృష్ణ అన్నగారు 2000 జీవోలుపైగా జీవోలు తీయించి ఘనత ఆర్ కృష్ణ అన్నది ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ ఉన్నప్పుడు ఆమరణ నిరాహార దీక్ష దీసిబడుగు బలహీన వర్గాలకు పే పేద విద్యార్థులకు కాలర్ షిప్ ఇన్కమ్ క్యాస్ట్ ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం కాలర్ షిప్ ఇచ్చి విధంగా ప్రభుత్వమే కట్టే విధంగా ఆనాడు ఉన్న ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది ఎన్నో హాస్టళ్లను మరియు గురుకులాలను నవోదయ స్కూల్ లను పెట్టించిన ఘనత కృష్ణన్నది ప్ ఆనాడు 21.డిమాండ్లతో నిరాహారదీక్ష తీస్తే 18 డిమాండ్ల నెరవేర్చడం జరిగింది విద్య లేనిదే రాజ్యాధికారం రాదనే విశ్వాసంతో రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బడుగు బలహీన వర్గాలకు ఓటు చైతన్యాన్ని గెలిపిస్తూ నిత్యం ఉద్యమిస్తున్నటువంటి నాయకుడు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు వచ్చేంతవరకు తన జీవితాన్ని బీసీల కోసమే పరితపిస్తూ ఉద్యమిస్తున్నటువంటి నాయకునికి ఆ దేవుడు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేటట్టు ఆ దేవుడు ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ విజయకుమార్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ జిల్లా కోశాధికారి జేరుపోతుల రమేష్ గౌడ్ బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి చిట్టి మల్ల దశరథ లకటాపురం వెంకన్న బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె నాగరాజు విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు యువజన సంఘం ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ బి మోహన్ లింగయ్య యాదవ్ వెంకటాచారి వివిధ పార్టీలకు చెందినటువంటి నాయకులు కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహిణి హత్య కేసు ఛేదించిన..సైబరాబాద్ పోలీసులు

### -సైబరాబాద్ పోలీస్ కమిషనర్..అవినాష్ మహంతి




కూకట్‌పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): కూకట్ పల్లి లోని స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్‌లో గృహిణి రేణుక అగర్వాల్ (50) హత్య కేసును సైబరాబాద్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. హత్యలో పాల్గొన్న ఇంట్లో పని చేసే ఇద్దరు హర్ష్ కుమార్ (20) రోషన్ సింగ్ (22)తో పాటు వీరిని ఆశ్రయించిన రాజు వర్మ (19)ను జార?ండ్ రాష్ట్రం రాంచీ పట్టణంలో అరెస్ట్ చేసి, కోర్టు ఎదుట హాజరు పరిచారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి సెప్టెంబర్ 10న రేణుక అగర్వాల్ భర్త, కుమారుడు బయటకు వెళ్లిన తర్వాత, హర్ష్ కుమార్ (ఇంట్లో పనిచేసేవాడు), రోషన్ సింగ్ (పక్క ఫ్లాట్‌లో పనిచేసేవాడు) రేణుకపై దాడి చేశారు. చేతులు కాళ్లు కట్టేసి, గొంతు కోసి హత్య చేశారు. అనంతరం ఆమె వద్ద ఉన్న బంగారు నగలు, డబ్బు, గడియారాలు, రోల్డ్ గోల్డ్ వస్తువులు తీసుకొని రాంచీకి పరారయ్యారు.సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా వీరి కదలికలు బయటపడ్డాయి. వెంటనే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసిన పోలీసులు, సీసీఎస్, ఎస్ఓటి సహకారంతో నిందితులను రాంచీలో పట్టుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని ఒప్పుకున్నారు. హర్ష్ కుమార్, వయసు 20, రాంచీ, జార?ండ్, రోషన్ సింగ్, వయసు 22, రాంచీ, జార?ండ్ గతంలో హత్యా యత్నం, దొంగతన కేసులు ఉన్నాయి. రాజు వర్మ, వయసు 19, రాంచీ, జార?ండ్. బంగారు నగలు16 గడియారాలు, మొబైల్ ఫోన్ లు 2, ఫ్లాట్ తాళాలు, రోల్డ్ గోల్డ్ వస్తువులను స్వాధీనం చేసుకున్నాము అని తెలిపారు. ఇంట్లో పని కుదిరి కుటుంబం కదలికలు గమనించి, డబ్బు కోసం నిందితులు ఈ దారుణానికి పాల్పడ్డారని కమిషనర్ అవినాష్ మహంతి తెలియజేశారు.



## గోపీనగర్‌లో “మన బస్తి బాట”

# 3వ రోజు విజయవంతం

### -ప్రజల సమస్యలు వినిపించిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్ గోపీనగర్ కాలనీలో “మన బస్తి బాట” 3వ రోజు విజయవంతంగా జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఉదయం నుంచే కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. “ప్రధాన సమస్యలు” తాగునీటి సరఫరా లోపం, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాలపై లైట్ల కొరత, మంజీరా నీటి సరఫరా ఉండాలన్న డిమాండ్.అస్వచ్ఛత, దోమల వ్యాధులు, మౌలిక సదుపాయాల లోపం ఉన్నది. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ..ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేస్తున్న స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే విధానం బాధాకరం. సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటాను. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా కర్తవ్యం అని రవి యాదవ్ మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వ కంటే మెరుగ్గా ఉండేది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, వెంకట చారీ, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, రాజు గౌడ్, జంగయ్య, అనిల్ యాదవ్, శంకర్, మున్నా, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, నర్సింహా, దివ్య, నిరూప, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## పఠాన్ చేరులో

## సద్దుల బతుకమ్మ సెప్టెంబర్ 29..దసరా అక్టోబర్ 2న

### -పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు పట్టణ ప్రజలు ఉత్సాహంగా ఎదురు చూస్తున్న సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29న సోమవారం, దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీ, గురువారం ఘనంగా నిర్వహించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు నిర్ణయించారు. శనివారం ఉదయం పఠాన్ చేరు శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షత వహించ గా, పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.“సద్దుల బతుకమ్మ సెప్టెంబర్ 29”పఠాన్ చేరు సాకి చెరువు కట్టపై సాయంత్రం వేడుకలు నిర్వహించనున్నట్టు సమావేశంలో ప్రకటించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, బతుకమ్మ పూల పండుగను రంగుల హరివిలాసంగా మార్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.“దసరా,అక్టోబర్ 2”దసరా వేడుకలు అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహణతో ప్రారంభమవుతాయి. అనంతరం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ పూజలు నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సఖ్యతా వాతావరణంలో ఈ పండుగలను జరుపుకోవాలి. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తాం అని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు, తదితరులు ఈ సందర్భంగా హాజరయ్యారు.



## వంగూరి వాచకం- నవరత్నాలు



**లోకల్ గైడ్** :1.పొగిడినవారు విడువొచ్చు
తెగిడినవారు కలువొచ్చు
దాని పేరే
రాజకీయారంగ దరియా.

2.ఆందోళన చెందితే
కలిగేది భయం
ఆత్మస్థైర్యం పొందితే
వెలిగేది విజయం.

3.లోపమన్నది
లేకయున్నది సృష్టి
అదేమైనా ఉన్నది
అంటే నీ అల్ప దృష్టి .

4.ఎంత గొప్ప అందమైనా
ఎండ వేడికి తరగదా
ఎంత పెద్ద చెట్టయినా
తుఫాన్ గాలికి ఊగదా.

5.ఉత్థాన పతన
సమాదరణజి
ఉత్తమ మైత్రీ
అంతఃకరణం.

6.తొలకరి పలకరింపుతో
పుడమి పులకరించు
అన్నదాతకు బాసటగా
సర్వజీవులకు ఊరట.

7.శాంతీ సహనం
సమజీవన చేతనం
క్రాంతిపథ పయనం
గౌతమ బుద్ధుని బోధనం.

8.మొగ్గ లేకుండానే
పూసే పువ్వు
ముఖాన మెరిసే
చిరునవ్వు.

9.అలక చెందితేనే
వలపు పొంగేది
అలుపు చెందితేనే
గెలుపు అందేది.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



తుర్కపల్లి, సెప్టెంబర్ 13 (లోకల్ గైడ్)సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనములు బిజెపి పార్టీ ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని ఆ సమయంలో జన సంఘ పార్టీ ఉన్న రోజుల్లో రజాకారులపై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ప్రజల తో మమేకమై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ, యాట పెంటయ్య, కందుకూరి చిన్న చలమయ్య, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, డొంకెన రాజు గౌడ్, జక్కుల వెంకటేష్, బానోతు శంకర్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, భీమారం కనకయ్య, తాడికొండ నరసింహులు, ఆకుల భాస్కర్, కందుకూరి వేణు, చిలుకూరి రమేష్, బత్తుల అనిల్ కుమార్, భీమారం నరసింహులు, గుండెబోయిన మల్లేశం, రమేష్ నాయక్, శోభన్ బాబు, జహంగీర్, బొడ్డెల్లి వంశీ పాల్గొన్నారు.

## వినూత్న పరిష్కారాలతో విధాన నిర్ణయాలు -విజయవంతంగా ముగిసిన కౌటిల్య కాలోక్వీ




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ) మూడో వార్షిక సమావేశం ‘కౌటిల్య కాలోక్వీ’ శనివారం విజయవంతంగా నిర్వహించారు. వీయూసీఏ ప్రపంచం ద్వారా మార్గనిర్దేశనం అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సమావేశం జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, విధాన నిపుణులను ఒకే వేదికపైకి తెచ్చింది. రోజంతా జరిగిన ఈ సమావేశంలో ప్యానెల్ చర్చలు, పరిశోధనా పత్రాల సమర్పణ, పాలసీ స్ప్రింట్ వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఆలోచనల మార్పిడి, వినూత్న పరిష్కారాల అన్వేషణ, భవిష్యత్ విధానాల రూపకల్పనకు ఈ వేదిక ఉపయుక్తమైందని నిర్వాహకులు తెలిపారు.భారతదేశానికి ఫిన్‌టెక్, ముందుకు సాగే మార్గం అనే అంశంపై ఇండియా బ్లాక్‌చైన్ ఫోరం అధ్యక్షుడు ప్రసన్న లోహర్, మాస్టర్ కార్డ్ దక్షిణాసియా అధిపతి అభిషేక్ లాహిరి, డీవీజీ గ్రూప్ వ్యవస్థాపకుడు రాఘవన్ వెంకటేశన్ చర్చించారు. వీరి చర్చను కౌటిల్య అసిస్టెంట్ డీన్ (పరిశోధన) డాక్టర్ అమరేంద్ర పాండే సమన్వయం చేశారు. మరోవైపు స్థిరమైన భవిష్యత్తు, వాతావరణ విధానం పేరిట జరిగిన చర్చల్లో క్లైమేట్ ట్రెండ్స్ డైరెక్టర్ ఆర్తి ఖోస్లా, ఏథర్ ఎనర్జీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రతా మిత్రా, రీసైకిల్ సస్టైనబిలిటీ సొల్యూషన్స్ లీడ్ డాక్టర్ స్వాతి సింగ్ పాల్గొన్నారు. ఈ చర్చల్లో వాతావరణ మార్పు, పర్యావరణ-సామాజిక పాలన (ఈఎస్‌జి), కార్బన్ సుంకాలు, స్థిరమైన వాణిజ్య విధానాలు, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ బాధ్యత వంటి అంశాలు ప్రధానంగా చర్చించారు. అదేవిధంగా, విద్యార్థులు, పరిశోధకులు ఆర్థిక స్థితిస్థాపకత, డిజిటల్ గవర్నెన్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ), జియోపాలిటిక్స్, సమ్మిళిత పాలన వంటి విభిన్న ఇతివృత్తాలపై పరిశోధన పత్రాలు సమర్పించారు. పాలసీ స్ప్రింట్‌లో పట్టణ పాలన, సాంకేతిక అంతరాయం, స్థిరత్వంపై ఆధార సహితమైన, వినూత్న ప్రతిపాదనలు రూపొందించారు. జట్ల మార్గదర్శకత్వం, నిపుణుల సూచనలు, విధాన అభ్యాసకులతో సన్నిహిత పరిచయాలు ఈ స్ప్రింట్‌లో భాగమయ్యాయి. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ఆలోచనలతో కూడిన విధానాలు రూపొందించడం లో ఈ చర్చలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఈ సమావేశం ద్వారా వెలువడిన ఆలోచనలు, ప్రతిపాదనలు రాబోయే సంవత్సరాలలో పాలన వ్యవస్థలను మరింత సమ్మిళితంగా, డేటా ఆధారంగా, స్థిరత్వం వైపు నడిపిస్తాయని కేఎస్‌పీపీ విద్యార్థులు, నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణంపై సమీక్ష

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫీజ్‌పేట్ డివిజన్ మాదినగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాఠశాల భవన నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని విర్తుస కంపెనీ ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి వివిధ అంశాలను సమీక్షించారు.సమీక్షలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అత్యాధునిక సదుపాయాలతో కొత్త భవనం, భవిష్యత్ తరాలకు అనుగుణంగా, ఆధునిక సదుపాయాలతో పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు చర్యలు. వసతుల విస్తరణ, తరగతి గదులతో పాటు కంప్యూటర్ ల్యాబ్‌లు, విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయాలి. అప్గ్రేడేషన్ ప్రస్తుతం ఉన్న పాఠశాలను పదవ తరగతి వరకు అభివృద్ధి చేయడం.వరద నివారణ చర్యలు, వర్షాకాలంలో పాఠశాలలోకి నీరు రాకుండా శాశ్వత పరిష్కారాన్ని అందించడం. ఈ నిర్మాణ పనుల కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, విర్తుస కంపెనీ సహకారం తీసుకొని త్వరలోనే నిర్మాణం ప్రారంభించేలా నిర్ణయం తీసుకున్నట్లు మహేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ, కె.వి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్ కురుమ, కుమార్, యాదగిరి, శివ ముదిరాజ్, రమేష్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.



# మోసగాడు అరెస్ట్




మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి: మల్కాజిగిరి, సెప్టెంబర్ 13,( లోకల్ గైడ్): కార్ల కొనుగోలు చేసి తనకు ఇస్తే, వాటిని కిరాయికు నడిపి నెలా నెలా రూ 50 వేలు ఇస్తానని నమ్మబలికి, వారి వద్ద నుంచి రూ 2 కోట్ల 80 లక్షలు వసూలు చేసి పరారైన ఘరానా మోసగాడిని నేరేడ్ మెట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నేరేడ్ మెట్ ఇన్స్ పెక్టర్ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..టేకి క్రాంతి కుమార్ అనే వ్యక్తి నేరేడ్ మెట్ లోని బలరాం నగర్ నందు ‘హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీ’ ఏర్పాటు చేశాడు. పలువురు కస్టమర్లను తన మాయమాటలతో ఆకట్టుకున్నాడు. తక్కువ ధరకు కొత్త కార్లు కొంటే, వాటిని తానే ఒక సాఫ్ట్ వేర్ కంపెనీ లో కిరాయికి పెట్టి మీకు నెలకు రూ 50,000/- కిరాయి ఇస్తానని నమ్మించాడు. సుమారు 27 మంది వద్ద నుంచి రూ 2,80,00,000/- (రెండు కోట్ల ఎనభై లక్షల రూపాయలు) తీసుకొని, వారికి కార్లు ఇవ్వకుండా, నెలసరి కిరాయి ఇవ్వకుండా వారిని మోసం చేసి ఆ డబ్బులతో ఉడాయించాడు. దీంతో బాధితులు తాము మోసపోయామని గ్రహించి టేకి క్రాంతి కుమార్ పై నేరేడ్ మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడుపై కేసు నమోదు చేశారు.శనివారం నిందితుడు టేకి క్రాంతి కుమార్ ని అరెస్ట్ చేసి,విచారణ నిమిత్తం కోర్ట్ క రిమాండ్ చేసినట్లు ఇన్స్ పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు

## దాతల సహకారంతో అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్ ): శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాశేయస్సే ప్రధానంగా పోలీసులు పని చేస్తున్నట్లు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆరు సీసీ కెమెరాలను శనివారం సబ్ ఇన్స్ పెక్టర్ పార్వతీ, ప్రధానోపాధ్యాయురాలు కే శ్రీలతలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు 24 గంటలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ ఏ చిన్న సమస్య తలెత్తిన తమ దృష్టికి వస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారానికి పోలీసులు సహాయం చేసేందుకు ముందుంటారన్నారు. అయితే అత్తాపూర్ పాఠశాలలో భద్రత చర్యలు లేకపోవడం వల్ల కొందరు పోకిరీలు పాఠశాలలో కి వచ్చి చెడు కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తమ దృష్టికి తెచ్చారన్నారు. దీంతో వెంటనే ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి ఆవురం శ్రీకాంత్ రెడ్డి సహకారం కోరడంతో తాను ముందుకు వచ్చి సేవా దృక్పథంతో పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన రేణుక గేటు మరమ్మత్తు కోసం రూ. 8 వేలు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇక అన్ని పాఠశాలలు, దేవాలయాలు, ప్రార్థన మందిరాలు, మజీదులు, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ఆదిశగా ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దాతలు ముందుకు వచ్చి శాంతి భద్రతల రక్షణ కోసం కెమెరాలు ఏర్పాటు చేసుకొంటే ఎంతో మంచిదని సూచించారు. మా పాఠశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించండి, పాఠశాల కిటికీలు, తలుపులు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారని, ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవడంతో పాటు, పాఠశాలలో రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేపించాలని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ను కోరడంతో అయన సామాజిక బాధ్యతతో దాత ( శ్రీకాంత్ రెడ్డి )సాయంతో మా పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే శ్రీలత అన్నారు. అదేవిధంగా ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసి పదవీ విరమణ పొందిన రేణుక గేటు మరమ్మత్తు కోసం ఆర్థిక సాయం అందించినందుకు ప్రత్యేకంగా ఈ దాతలు శ్రీకాంత్ రెడ్డి, రేణుకలకు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్న అత్తాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు గారు, సబ్ ఇన్స్పెక్టర్ పార్వతి లకు కృతజ్ఞతలు తెలిపారు. అత్తాపూర్ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించినందుకుగాను రాజనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ సీసీ కెమెరాల దాత శ్రీకాంత్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస సాగర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారి



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లా నూతన ఎస్.సి. అభివృద్ధి అధికారి (డి ఎస్ సి డి ఓ) గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన టి. దయానంద్ శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. దయానంద్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్, క్రమశిక్షణతో పనిచేస్తూ, షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, మరింత మందికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతకుముందు ఈయన కామారెడ్డి జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులు జడ్జీలతో భేటీ అయిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ సృజన శనివారం సందర్శించారు. పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాలో పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఎస్సారెస్పీని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తులను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం, హైకోర్టు జడ్జిలు కలెక్టర్ తో భేటీ అయ్యి ఎస్సారెస్పీ ప్రాజెక్టు గురించి, జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కేశంపేట మండలానికి

### 11.16,500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



లోకల్ గైడ్ కేశంపేట:సీఎం సహాయనిధి పేదలకు వరం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కేశంపేట మండల లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయనిధి చెక్ లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు. మండలంలో 28మంది లబ్ధిదారులకు 11 లక్షల 16 వేల 500 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కలు మంజూరయ్యాయని వెల్లడించారు. ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేష్ , మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి నాయకులు శ్రీధర్ రెడ్డి , సురేష్ రెడ్డి , నర్సింలు , రావుల పెంటయ్య , ఆమేర్ , శ్రీనాథ్ , సుందరయ్య , సుదర్శన్ , గోపాల్ ముదిరాజ్ , నరసింహారెడ్డి , గ్యార సురేష్ , లింగం యాదవ్ , పాండు , నర్సింలు , తదితరులు పాల్గొన్నారు



# హన్వాడ ఎవరెస్ట్ టాలెంట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయులుగా

-అధ్యక్షులు లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న

-జి.శ్రీనివాస్, ఓ.మహేష



హన్వాడ, (లోకల్ గైడ్ ప్రతినిధి): హ్యాన్వాడ ఎవరెస్ట్ టాలెంట్ పాఠశాల ఉత్తమ కరస్పాండెంట్ గా జి శ్రీనివాస్, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఓ.మహేష్ లు అవార్డు అందుకున్నారు. ఈ అవార్డులు ప్రదానోత్సవంలో హన్వాడకు చెందిన ఎవరెస్ట్ టాలెంట్ పాఠశాల ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని అందుకుంది. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ జి.శ్రీనివాస్, ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకోగా, అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఓ.మహేష్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డులను ట్రాస్మా జిల్లా అధ్యక్షులు లక్ష్మన్ చేతుల మీదుగా అందజేయడం విశేషం. జి.శ్రీనివాస్ విద్యారంగ సేవకు ప్రతీక ఎవరెస్ట్ టాలెంట్ స్కూల్‌ను ఒక మంచి దిశగా నడిపిస్తూ, గ్రామీణ ప్రాంతాలలోను విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో జి. శ్రీనివాస్ పాత్ర అపూర్వం. విద్యార్థులలో క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలు, ఆధునిక పాఠశాల వాతావరణం తీసుకురావడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్య సమన్వయం కల్పించడం, కొత్త కొత్త విద్యా పద్ధతులను అమలు చేయడం వంటి విషయాలలో ఆయన కృషి ప్రశంసనీయం.స్ఫూర్తిదాయక ఉపాధ్యాయుడు ఓ.మహేష్ విద్యార్థులకు పాఠాలు చెప్పడమే కాకుండా, వారికి జీవిత విలువలు నేర్పించడం లో ముందుంటారు. బోధన లో సృజనాత్మక పద్ధతులను అనుసరించి, విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా చేస్తారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తూ, చదువులో వెనుకబడిన వారిని ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహిస్తారు. విద్యార్థులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, గ్రామ ప్రజలలో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. పాఠశాలకు గర్వకారణంఈ అవార్డులు ఎవరెస్ట్ టాలెంట్ స్కూల్‌కు మరింత గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. విద్యా ప్రగతిలో విశిష్ట కృషి చేసిన జి.శ్రీనివాస్,ఓ.మహేష్ లు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అని గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం.. రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...

జిల్లా ప్రధాన న్యాయమూర్తి,

న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం



ఖమ్మం: లోకల్ గైడ్,జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తిరాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ



దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. కోర్టుకు హాజరైన కక్షిదారుల సౌకర్యార్థం భోజన, మంచినీటి సౌకర్యాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందూర్ లో హీరోయిని ఐశ్వర్య సందడి



నిజామాబాదు ,లోకల్ గైడ్ :"హాలో నిజామాబాద్? పీపుల్??.. ఎలా ఉన్నారు".. అంటూ సంక్రాంతి సినిమా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ ఇందూరులో సందడి చేశారు. నిజామాబాదు పట్టణంలో ప్రముఖ వ్యాపార షో రూం ల నిలయంగా గల హైదరాబాద్ రోడ్?లోని ప్రగతి నగర్ లో నూతనంగా నెలకొల్పిన "గోయస్ సిల్వర్ జువెలరీ"షోరూం ప్రారంభోత్సవానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు కూతురు హన్షిత రెడ్డితో కలిసి హాజరయ్యారు. షో రూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా అభిమానుల కోరిక మేరకు కాసేపు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. దేశంలోనే లార్జెస్ట్ సిల్వర్ జ్యువెలరీ షో రూమ్ గోయాజ్?ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రధాన నగరాలతో నిజామాబాద్ నగరం కూడా పోటీ పడుతోందని నటి ఐశ్వర్య పేర్కొన్నారు. ఇప్పటికే చాలా షో రూమ్ లు ఇక్కడ వెలసి ప్రముఖ వ్యాపార కూడలిగా మారిందని అన్నారు . రానున్న పండుగా సీజన్ లో ప్రజలకు సుదూర



ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా అన్ని రకాల దుకాణాలు అందుబాటులో ఉండడం ఎంతో శుభ పరిణామం అని అన్నారు . నాణ్యమైన బంగారు ,వెండి ఆభరణాల షో రూమ్ లతో పాటు రక రకాల వస్త్ర విక్రయ షో రూమ్ లు వెలిసి నిజామాబాదు పట్టణం ప్రముఖ వ్యాపార కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని కొనియాడారు .

# కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నాకు మద్దతు

-తెలిపినందుకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులను గృహ నిర్బంధం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆర్.సి.పురం కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ సమస్యల పరిష్కారం కోసం ఇందిరా పార్క్ వద్ద జరగనున్న ధర్నాకు బీజేపీ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. ఉమ్మడి మెదక్, నిజాంబాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి లను వారి రామచంద్రపురం నివాసంలోనే పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ లోని చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవాల్సిన బదులు, ప్రభుత్వం తప్పుడు విధానాలతో మరింత కష్టాలలోకి నెడుతోంది. ఈ అక్రమ హౌస్ అరెస్టులను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం విచారకరం అని అన్నారు. ఇక కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సేవాదారుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల ను చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి ఇరవైలక్షల విరాళం

జేపీ దర్గా ఎస్ కే పి రెడ్ మిక్స్ ఆర్ ఎంసి ప్లాంట్ యజమాని

సయ్యద్ ఖాజా పాషా,కాజు ను అభినందించిన ఎమ్మెల్యేపేద

విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన ఖాజు ను సన్మానించిన ఎమ్మెల్యే



లోకల్ గైడ్ కొత్తూరు.:పేద విద్యార్థుల చదువు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషికి తోడుగా కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గా కు చెందిన ఎస్ కే పిఆర్ఎంసిప్లాంటు యజమాని ఖాజు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం చేశారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా ఇరవైలక్షల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందజేశారు. పేద విద్యార్థుల శ్రేయస్సు కోసం నిర్మిస్తున్న కళాశాల భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. జేపీ దర్గాకు చెందిన ఖాజు పెద్ద ఎత్తున ఇరవైలక్షల ఆర్థిక సహాయం అందించడం గర్వించదగ్గ విషయమని, మున్ముందు మరింత మంది దాతలు వచ్చి ఆర్థిక సహాయం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం చేసిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. జేపీ దర్గా వ్యాపారస్తులు పెద్ద ఎత్తున ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు

# కొత్తూరులోని పెప్పరస్ పోర్ట్ లో సేవా పక్వాడ్ సమావేశం

ముఖ్యఅతిథిగా మండల సేవ పక్వాడ్ ఇంచార్జ్ కక్కునూరి

వెంకటేష్ గుప్తా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

సేవా పక్వాడ్ మండల కన్వీనర్ గట్టు శివలింగం అధ్యక్షతన



లోకల్ గైడ్ కొత్తూరు.:కొత్తూరు మండల కేంద్రంలోని పెప్పరస్ పోర్ట్ లో మండల సమావేశం జరిగింది, సేవా పక్వాడ్ కన్వీనర్ గట్టు శివలింగం అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశం ముఖ్య అతిథిగా కక్కునూరు వెంకటేష్ గుప్తా జిల్లా అధికార ప్రతినిధి హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ పదిహేడునుంచి అక్టోబర్ రెండువరకు జరుగుతాయని సెప్టెంబర్ పదిహేడు నాడు నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేయాలని ,ఆత్మ నిర్భన్ భారత్, మహిళా మహిళ మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం నిర్వహించాలని ,స్వచ్ఛభారత్ కార్యక్రమం చేయాలని ,యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథాన్ చేయాలని ,బూత్ స్థాయిలో చెట్లు నాటే కార్యక్రమం దీన్ దయాల్ గారికి నివాళులర్పించడం ప్రసంగం చేయాలని, దివ్యాంగులకు సన్మానం చేయాలని మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి ఘటించి, ఖాదీ ఉత్పత్తులు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిల్ సభ్యులు రమేష్ ,జిల్లా కార్య వర్గ సభ్యులు మాణిక్యం ,మండల జనరల్ సెక్రెటరీ గణేష్, వనం శీను, బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ విక్రమ్ రెడ్డి, పక్వాడ కో కన్వీనర్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ మంగలి ప్రశాంత్ ,మండల కోశాధికారి రాఘవేందర్ గుప్తా, శక్తి కేంద్ర ఇంచార్జు శ్రీధర్ చారి మరియు మండల్ కార్యదర్శి నరసింహ, బూత్ అధ్యక్షులు ప్రశాంత్ , హనుమంతు శ్రీకాంత్ , బాలరాజు, రమేష్ , అనిల్, శ్రీకాంత్, రమేష్, అనిల్ రంజిత్,,రమేశ్,అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కళాశాలలు మూసివేసిన ప్రభత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదా

**స్కలర్షిప్ పిజురియంబెర్స్మెంట్ విడుదల చేయకుండా తమాషా చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**స్థానిక సంస్థల ఎన్నికలలో విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తాం**

**ఎం.పవన్ చౌహాన్ ఏఐ ఎస్ ఎఫ్ జిల్ల అధ్యక్షుడు**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )అందాల పోటీలకు ఉన్న నిధులు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్కు లేవా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దాదపు 8.300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు బంద్ చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కళాశాలలకు వెళ్తే ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల ఇవ్వడం లేదని అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం......?

ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ వెల్లడి....



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా....?,కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వ మౌనం వహించడం సరికాదు....?,కాకతీయ యూనివర్సిటీ : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ విమర్శించారు. శనివారం నాడు ఎన్ ఎ స్టాలిన్ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8550 వేల కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉండడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజులను విడుదల చేయకుండా పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, సర్కారు ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గు చేటని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియాంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, గత మూడు విద్యా సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు రూ. 8550 వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని, ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని, కానీ ఇప్పటి వరకు ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, కొంత మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక వారి చదువులను మధ్యలోనే ఆపేశారని, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు సైతం సెప్టెంబర్ 15 నుండి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని, ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని ఇంజినీరింగ్ కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న మరియు టోకెన్లు మంజూరు అయిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పై భారం తగ్గుతుందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి ప్రభుత్వం గురి కాక తప్పదని హెచ్చరించారు

# బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్ కృష్ణన్న ఘనంగా టైగర్ కృష్ణన్న జన్మదిన వేడుకలు

**సబ్బండవర్గాల అభివృద్ధికే కృష్ణయ్య పోరాటం.**

**జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న.**

**భారీగా తరలివెళ్లిన షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన సభ్యులు**



( లోకల్ గైడ్ షాద్ నగర్)బిసి జాతిపిత,బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్,పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సేన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణన్న,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,నియోజకవర్గం కార్యదర్శి భూషణ్ నరేష్, అసెంబ్లీ సోషల్ మీడియా మొగిలేటి నరసింహులు, షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి,చౌదరిగుడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ గౌడ్,అధ్యక్షులు రాజు హాజరైయ్యి కేక్ కటింగ్ చేసి, భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ మాట్లాడుతూ,,ఆర్.కృష్ణయ్య 50సంవత్సరాల నుంచి బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు



సాధించారని తెలిపారు.దేశ చరిత్రలోనే బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని చెప్పారు.సంక్షేమ హాస్టల్లు గురుకుల పాఠశాలలో సన్నబియ్యం పెట్టియడంలో ఆర్.కృష్ణయ్య అన్న పాత్ర కీలకమన్నారు.అదేవిధంగా చట్టసభల 50శాతం రిజర్వేషన్లు కావాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.కృష్ణయ్య అని గుర్తు చేశారు.ఈ జన్మదిన వేడుకలలో జిల్లేడు చౌదరి గూడ మండల ఉపాధ్యక్షులు పుర్రె రాజు,అమృతం,చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు సి శ్రీకాంత్, ఎలుక కూడా గ్రామ అధ్యక్షులు కే యాదయ్య,బి.బంధయ్య,సి.యాదయ్య,కే.విజయ్ కుమార్ భారీగా బీసీ సేన నాయకులు పాల్గొన్నారు...

# లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తాం

## లైన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు మమతా మెడికల్ కళాశాల ప్రొఫెసర్



ఖమ్మం : లోకల్ గైడ్:లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామని, అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, రానున్న రోజులలో పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని లైన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే జగదీష్ బాబు తెలిపారు. పేద ప్రజలకు సేవ చేయటమే లక్ష్యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందని, ఆయన బాధ్యతలు చేపట్టిన 2 నెలల కాలంలో పాలు సేవా కార్యక్రమంలో చేపట్టినట్లు ఖమ్మం లైన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో సర్జన్ మమత మెడికల్ కళాశాల ప్రొఫెసర్ హెచ్ వో డీ డాక్టర్ కే జగదీష్ బాబులు అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని లైన్స్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆదుకునే లక్ష్యంతో లైన్స్ క్లబ్ ముందుకు వెళుతుందన్నారు. ఈ ఏడాది జులై 6న తాము లైన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నుండి తమతోపాటు లైన్స్ క్లబ్ సెక్రటరీ దుర్గా నాగేశ్వరావు, ట్రెజరీ రీ కృష్ణమూర్తి డాక్టర్ బీ ఎస్ రావు సహకారంతో సుమారు లక్ష రూపాయలు విలువ చేసే సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. వృద్ధులకు, విద్యార్థులకు ఎలాంటి ఆదరణ లేని మహిళలకు అండగా ఉండి తమ సొంత డబ్బులతో క్లబ్ సభ్యులు సహకారంతో వివిధ కార్యక్రమములు చేపట్టటం జరిగిందని కృష్ణవేణి, మౌనిక అనే మహిళకు రూ 14 వేలు కుట్టు మిషన్లు అందజేశామని, వైరా కి చెందిన పేద బీటెక్ విద్యార్థిని,మ చెరుకూరి నివేధిత రూ 15 వేలు అందజేసారని, ఇంటర్ విద్యార్థులకు కూడా రూ 7,000 లు, వికలాంగులకు వీలు చైర్లు అందించారని, శ్రీ రామకృష్ణ విద్యాలయంలో రూ 70,000 లతో ఆట స్థలమును అభివృద్ధి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, వైద్యులు చేసే సేవలను గుర్తించి సన్మానించామన్నారు. ఈ సేవా కార్యక్రమంలో డాక్టరు కే విశ్వేశ్వరరావు, డీపీసీ రావు, కే కృష్ణమూర్తి, అబ్దుల్ ఆలీమ్, అనంత రాములు, వి హనుమంతరావు, డాక్టర్ బుల్లికొండ శ్రీనివాస్ రావు, వెంకయ్య, గల్లా శ్రీరాములు, డాక్టర్ రాఘవరెడ్డి, సుబ్బారావు, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నట్లు డాక్టర్ జగదీష్ పేర్కొన్నారు,

# చలో గద్వాల్ కు బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కేటీఆర్ తో పాటు బయలుదేరిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) గద్వాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న గద్వాల్ గర్జన బహిరంగ సభకు హైదరాబాద్ నుండి బయల్దేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యే కౌసిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి,జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు.

## గాంధారి గ్రంధాలయంలో పలు రకాల పుస్తకాలు




కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో గల శాఖా గ్రంధాలయంలో పాఠకుల సౌకర్యార్థం పలు రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచినట్లు లైబ్రేరియన్ తెలిపారు . విద్యార్థినిలు , విద్యార్థులు , ఉద్యోగులు , నిరుద్యోగులు వ్యవసాయదారుల అందరికీ అన్ని రకాలుగా ఉపయోగపడేటట్లు పుస్తకాలు ఉన్నట్లు తెలిపారు . ముఖ్యంగా నిరుద్యోగుల కోసం పోటీ పరీక్షలకు అవసరమగు అన్ని రకాల పుస్తకములు అందుబాటులో ఉన్నాయి అన్నారు . గ్రంథాలయంలో లభించని ఎడల ఆన్ డిమాండ్ ద్వారా రీడర్స్ కోరిక మేరకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని చెప్పారు . గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకములు ఈ క్రింది విధంగా ఉన్నాయి . ఒకటి నుండి పదవ తరగతి వరకు టెక్ట్స్ బుక్స్ ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం , గురుకుల సిక్స్త్ క్లాస్ ఎంట్రన్స్ బుక్స్ , సైనిక్ స్కూల్స్ జవహర్ నవోదయ ఎంట్రన్స్ బుక్స్ ,పాలిటెక్నిక్ఐటిఐ న్యూ ఎడిషన్ బుక్స్ ఆల్ , ఇంటర్మీడియట్ అకాడమిక్ ఆల్ టెక్స్ట్ బుక్స్, మెడిసిన్ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఎంట్రన్స్ బుక్స్ , ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆల్ బుక్స్ , ఆర్ఆర్బీ టెక్నికల్ నాన్ టెక్నికల్ ఎంట్రన్స్ బుక్స్ ఉన్నాయి . అలాగే టిటిసి బీఈడీ డీఎస్సీ ఎంట్రెన్స్ ఆల్ బుక్స్ ఆర్ అవైలబుల్ , పీజీ ఆల్ సబ్జెక్టు ఎంట్రెన్స్ బుక్స్, ఐసెట్ ఎంబీఏ ఎంసీఏ ఎంట్రన్స్ బుక్స్ , కానిస్టేబుల్స్ సిఆర్పి సివిల్స్ ఆర్మీ ఎంట్రన్స్ బుక్స్ , ఫారెస్ట్ ఆఫీసర్స్ ఆల్ కాంపిటేటివ్ బుక్స్ , ఇండియన్ నావి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాంకింగ్ ఎంట్రన్స్ బుక్స్ ,ఎస్సై కాంపిటేటివ్ ఆల్ బుక్స్ , వీఆర్వో వీఆర్ఏ జిపిఓ , టి జి పి ఎస్ సి గ్రూప్ ఫోర్ బుక్స్ అండ్ మెటీరియల్ బిట్ బ్యాంక్ బుక్స్ , గ్రూప్ త్రీ బుక్స్ అండ్ మెటీరియల్స్ అండ్ బిట్ బ్యాంక్స్, గ్రూప్ 2 బుక్స్ అండ్ మెటీరియల్స్ బిట్ బ్యాంక్స్ , గ్రూప్ 1 ఆల్ మెటీరియల్స్ బుక్స్ అండ్ బిట్ బ్యాంక్స్ మెయిన్స్ ప్రిలిమ్స్ ఆల్ బుక్స్ అందుబాటుల ఉన్నాయి . సి టెట్ అండ్ ఎల్ఐసి బుక్స్ , పీజీ సెట్ నెట్ బుక్స్ తో పాటు పిల్లల కథల పుస్తకాలు సాహిత్య గ్రంథాలు , కాల్పనిక సాహిత్య గ్రంథాలు , ఇతి హసాలు , పురాణాలు , 79 సంవత్సరాల రాజకీయ చరిత్ర ప్రముఖుల జీవిత చరిత్రలు , కవులు రచయితలు వారి జీవిత చరిత్రలు , లేటెస్ట్ కరెంట్ అఫైర్స్ బుక్స్ మంత్లీ మ్యాగ్జిన్స్ ఉన్నాయి . దినపత్రికలు , వారపత్రికలు , పక్ష పత్రికలు, మాస పత్రికలు , వ్యవసాయ పాడిపంటలు , తెలంగాణ రాష్ట్ర మాస పత్రికలు , చదువర్లు కోరినటువంటి పుస్తకాలు కూడా వెంటనే అందుబాటులో ఉంచడం జరుగుతుందని లైబ్రేరియన్ వెల్లడించారు . పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## బిజెపి సీనియర్ నాయకులు సన్ గోముల శ్యామ్ సుందర్ రెడ్డి జన్మదినం సందర్బంగా వారికి షాలువాతో సత్కరించి

జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



లోకల్ గైడ్ షాద్ నగర్:- ఇలాంటి జన్మదిన శుభాకాంక్షలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మరియు బిజెపి నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, పసుల నర్సింహా యాదవ్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, రంగన్న గౌడ్, మిద్దె గణేష్, కుడుముల బాల్ రాజ్, కుమ్మరి మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, అనేమోని కృష్ణ యాదవ్, శంకర్ నాయక్, కల్వకోలు తిరుపతి, కుమార్ గుప్త, పవన్ కుమార్ రెడ్డి, వీరేందర్ నాయక్, నర్సిములు గౌడ్, సుదీర్ పటేల్, రాజు నాయక్, దినేష్ రెడ్డి, గణేష్ నాయక్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## .ఆదివాసి యువకుడికి ప్రోత్సాహకంగా రూ 30 వేల చెక్కును అందించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం : లోకల్ గైడ్ : నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి యువకుడు పట్టుదల, ఏకాగ్రతతో మొక్కలోనే దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎంఏ హిస్టరీలో సీటు సంపాదించిన పాయం కాంతారావు తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడానికి, మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ అన్నారు. శనివారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలం తాటివారిగూడెం గ్రామానికి చెందిన పాయం కాంతారావు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎం ఏ హిస్టరీలో సీటు సంపాదించాడని, అతను ఎంఏ హిస్టరీ కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా రూ 30 వేల చెక్కును అతనికి అందించారు. చెక్కు అందించిన అనంతరం యువకుడిని అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని యువకుడికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులతో షాద్ నగర్ ఎమ్మెల్యే ముఖాముఖి..

పాత్రికేయులు మారారు.. పత్రికా స్వేచ్ఛ వచ్చింది..

నాయకుల్లోను మార్పు కనిపిస్తుంది..

షాద్ నగర్ పాత్రికేయులతో ఇష్టా గోష్టి ముచ్చట్లు..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )కాలము మారింది.. తెలంగాణలో పరిస్థితులు మారాయి.. అదేవిధంగా పాత్రికేయుల తీరు కూడా మారింది.. దానికి కారణం మీడియా రంగంలో పాత్రికేయులకు కాంగ్రెస్ హయాంలో స్వేచ్ఛ పెరిగింది.. నాయకుల తీరు కూడా మారింది.. అవినీతి తగ్గింది.. అంతా బాగుంది.. ఇలాగే ఉందాం.. అసెంబ్లీని బాగు చేసుకుందాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రెస్ మీట్ కు ముందు జర్నలిస్ట్ కెపి, చెక్కల శ్రీశైలం, కస్తూరి రంగన్న, ఎలికట్ట శ్రీశైలం, అప్సర్, శ్రీనివాస్, భాస్కర్, ఇలియాస్ తదితర పాత్రికేయులతో ఆయన పిచ్చాపాటిగా (ఇష్టాగోష్టి) కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎన్నో అంశాలను ఆయన ప్రస్తావించారు. పాత్రికేయులు ఆదర్శంగా ఉండాలని, సమస్యలను స్వేచ్ఛగా వెలుగులోకి తేవాలని సూచించారు. సమస్యలపై వార్తలు రాస్తే తానతో పాటు తమ నాయకులు కార్యకర్తలు వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు. కథనాలు రాసే జర్నలిస్టు స్థాయి ఏమిటో అతడు రాసే వార్తలను బట్టి తెలిసిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నేను మారాను.. నేను అక్రమంగా సంపాదించడం లేదు.. ఎవరు ప్రచారం చేసుకోవాల్సిన అవసరం లేదని, అవతలి వ్యక్తులలో మార్పు వచ్చిందా..? లేదా అనేది జనాలకు స్పష్టంగా తెలిసిపోతుందని ఆయన అన్నారు. గతంలో షాద్ నగర్ మీడియా గురించి ముఖ్యమంత్రి మొదలుకొని మంత్రులు, ఇతర ముఖ్య నాయకులు మాట్లాడేవారని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదని అన్నారు. అదేవిధంగా రాజకీయాల్లోనూ గణనీయమైన మార్పు కనిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. నిజాయితీగా ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ ముందుకు వెళితే ఎవరికీ సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. పాత్రికేయులైన నాయకులైన పనిచేసేది సమాజం కోసమేనని పరస్పర అవగాహనతో కలిసి ముందుకు నడవాలని అన్నారు. ఆయన మాటలు అద్యంతం ఆసక్తికరంగా, ఆకట్టుకునేలా సాగాయి. ఆయన మాటల్లో వేదాంత ధోరణి, ఆధ్యాత్మికత, పరిపక్వత కనిపించింది. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసిలు పి వెంకట్రాంరెడ్డి విశాల శ్రావణ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పఠాన్ చేరు లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం చేశారు. గత 25 ఏళ్లుగా ప్రతి సంవత్సరం నిరంతరంగా గురుపూజోత్స వ వేడుకలు నిర్వహించి ఉపాధ్యాయులను గౌరవించడం అభినందనీయం అని ఎంపీ రఘునందన్ రావు ప్రశంసించారు.



గురువు లేకుండా సమాజం పురోగతి సాధించడం సాధ్యం కాదని, గురువులే నవ సమాజానికి దిక్సూచులు అని పేర్కొన్నారు. పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంతకాలం నిరంతరంగా ఉపాధ్యాయుల గౌరవార్థం వేడుకలు నిర్వహించడం అరుదైన ఘనత అని అన్నారు. ఉపాధ్యాయుల సన్మానం తన అదృష్టమని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఉపాధ్యాయులను సత్కరించడం సమాజానికి ఆదర్శమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ల సమావేశం.



పాలకుర్తి (లోకల్ గైడ్)టీపీసీసీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్‌లు ఝాన్సీ రాజేందర్ రెడ్డి,కస్బా శ్రీనివాస్, ప్రొఫెసర్ కత్తి వెంకట్ స్వామి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రణాళికలపై ముఖ్యమైన చర్చలు నిర్వహించారు. ఈ సమావేశం ఝాన్సీ రెడ్డి నివాసంలో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. ఇందులో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించే విధానాలు, బూత్ స్థాయి వరకు పార్టీ శ్రేణులను చురుకుగా పనిచేయించే వ్యూహాలు, స్థానిక సమస్యలను ప్రజల ముందు ఉంచడం, అభ్యర్థి బలాన్ని ప్రజలకు వివరించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి, ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలనే నిర్ణయం తీసుకున్నారు. పార్టీకి అనుకూల వాతావరణం ఉన్నందున సమిష్టి కృషితో విజయం సాధించగలమని నేతలు నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నేతలు కార్యకర్తలకు హుందాతనంతో పనిచేసి, ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింతగా పెంచాలని పిలుపునిచ్చారు.

## ఆదివాసి హక్కులు చట్టాలపై సెమినార్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం మండలంలో ఆదివాసి అభ్యుదయ భవనంలో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ 13వ తారీకు సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు చట్టాల పై సెమినార్ లో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఆదివాసి హక్కుల, చట్టాలపై అవగాహన పై మాట్లాడుతూ ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్యాల గ్రామంలో యువకుడు అదృశ్యం

కుటుంబ సభ్యుల ఆందోళన



మిడ్జిల్ సెప్టెంబర్ 13:(లోకల్ గైడ్):నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం మామిళ్లపల్లి గ్రామానికి చెందిన పట్టపర్ల శివ గౌడ్ వయస్సు 35 అనే వ్యక్తి శుక్రవారం అదృశ్యమయ్యాడు. భార్య అనూష వయస్సు 26 ఫిర్యాదు మేరకు మిడ్జిల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు వివరాల ప్రకారం శివ గౌడ్ కారు డ్రైవర్ ఆయన భార్య అనూష గృహిణి ఇద్దరూ 05 వ తేదిన వడ్యాల గ్రామంలోని వారి బంధువైన వరలక్ష్మి ఇంటికి కారులో వచ్చారుఅదే విధంగా, 12 న ఉదయం 1:00 గంటల సమయంలో శివ గౌడ్ "కారు సర్వీసింగ్ చేయించుకొని వస్తా" అని చెప్పి వడ్యాల నుండి కల్వకుర్తికి బయలుదేరాడు. కానీ అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు అతనికి కాల్ చేసినప్పటికీ ఫోన్ స్విచ్ ఆఫ్ గా కనిపించింది. అప్పటి నుంచి శివ గౌడ్ ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు అన్ని ప్రాంతాలలో గాలించినప్పటికీ అతని ఆచూకీ తెలియకపోవడంతో అనూష స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని శివ గౌడ్ ఆచూకీ కోసం దర్యాప్తు ప్రారంభించారు.

## మామునూర్ పోలీస్ శిక్షణ కళాశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్.

డూప్యూటీ కమాండెంట్ కాల్నాల్ ఎస్ ఎస్ రాందురై



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):12 రోజుల జాతీయ సమైక్యత శిబిరం శనివారం రోజుతో క్యాంపు ముగిసింది అని దూప్యూటీ కమాండెంట్ కాల్నాల్ ఎస్ ఎస్ రాందురై తెల్పినరు. వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నింబాల్కర్ వీర్ చక్ర క్యాంపు కామ్మండెంట్ గా కొనసాగిన రెండు డైరెక్టర్ రేట్లు ఆంధ్రప్రదేశ్,



తెలంగాణ, బీహార్ ,జార?ండ్ రాష్ట్రాల నుండి 600 మంది క్యాదేట్స్ ఈ సమైక్య శిబిరంలో పాల్గొన్నట్లు, దేశసమైక్యత, సంస్కృతి, సాంప్రదాయాలు ,ఆహార అలవాట్లు, భాష,ఒకరిని ఒకరు షేర్ చేసుకునే విధంగా సమైక్యస్ఫూర్తితో ఒకరి సాంప్రదాయాలు మరొకరు గౌరవించే విధంగా ఈ క్యాంపు యొక్క ఉద్దేశమని మనందరం భారతీయులమని విధంగా సందేశం ఇవ్వడం జరుగుతుందని బీహార్ ,ఝార?ండ్ సంస్కృతిని తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ వివిధ బెటాలియన్ల క్యాడెట్స్ గౌరవించడం వారి భాషను నేర్చుకోవడం అక్కడి సంస్కృతిని నేర్చుకోవడం వారి సంప్రదాయాలను నేర్చుకోవడం వారి చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ ప్రదేశాల యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవడం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఆహార అలవాట్లు భాష ఓరుగల్లు సంస్కృతి సాంప్రదాయాలు వరంగల్ చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రదేశాల సందర్శన తెలుసుకొని మనందరం దేశ సమైక్యత కోసం చేయి చేయి కలిపి నిస్వార్ధంగా దేశ సేవ కోసం యువ భారత నిర్మాణంలో, సైన్యంలో భాగస్వాములు కావాలని తెలిపారు. క్లోసింజ్ కార్యక్రమానికి పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి, క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై కాడేట్స్ పాలు చుచనలు చేసినారు. 43 జిల్లాలు నుండి 600 మంది పోలుగోన్నారు..ఈ క్యాంపు శిక్షణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, క్యాంపు అడ్జెంట్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్ ,క్యాంప్ సుబేదార్ మేజర్జై రామ్ సింగ్, జె సి ఓ లు కదం, సౌరస్య, సుతార్, సందీప్ పవార్,సూపరిండెంట్ అరుణ, బిహెచ్ఎం సందీప్, సందీప్ పాటిల్, నిఖిలేష్, కుమారస్వామి, సంధ్య, కాత్యాని,సాజిని, దత్తు సతీష్ ,మహేష్, సంతోషి, రవి , దీపక్,రచన, కల్పనా సింగ్, సరిత, కావ్య, గణేష్, అంజి, కమల్ కిషోర్,ప్రవీణ్, ఉమేష్, దశరతం, ట్రైనింగ్ అధికారులు, తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ ,బీహార్, జార?ండ్ 600 క్యాడేట్స్ ఈ 12 రోజుల ఏక్ భారత్ శ్రష్ట భరత్.. 1.క్యాంపు లో పాల్గొంటున్నారు. అని రాముదురై తెలిపినారు. వరంగల్ గ్రూప్ తరుపున విజనికి సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## దళిత జర్నలిస్టు ఫోరం 10వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శ్రీనివాస్ కాలనీలో కో ఆపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పాల్వంచ వారి నివాస చాంబర్లో దళిత జర్నలిస్టు ఫోరం 10వ రాష్ట్ర మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెల్లి కనకేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 19 నిర్వహిస్తున్న 10వ మహాసభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రత్నకుమార్, వార్త తరంగాలు స్టాఫ్ రిపోర్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నవీన్, కాకతీయ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏబీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కంచు శ్రీనివాస్, అశ్వరావుపేట ఆర్సి ఇన్చార్జి, గాండీవం బుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంతన్న ను కలిసిన బీసీ కమిషన్ చైర్మన్



జనగామ టాన్ ( లోకల్ గైడ్ ) :- బీసీ కమిషన్ నియమించి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంతన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీకమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, రంగు బాలలక్ష్మి. ఈ సందర్భంగా ఏడాది కాలంలో కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా కులగణన, బీసీ లకు 42 శాంతం రిజర్వేషన్ గురించి చర్చించారు. కులగణన జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ తీసుకున్న నిర్ణయం. ఇంతటి బృహత్ కార్యక్రమాన్ని విజయవంతంగా తెలంగాణాలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. భువనగిరి ఎంపీ కిరణన్న కూడా కమిషన్ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీకి ఘనంగా సన్మానించిన

## -బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన కమిటీని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీసీలు, విశ్వబ్రాహ్మణులు సహా అన్ని సంఘాలు ఐక్యంగా కలిసి పనిచేస్తేనే సామాజిక, రాజకీయ హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నూతన కమిటీలో అధ్యక్షునిగా మారోజు ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులుగా అంబిడి రఘు చారి, ప్రధాన కార్యదర్శిగా పవిత్ర ఆంజనేయులు చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బసవపురం నరేంద్ర చారి, కోశాధికారిగా పసుమాముల శ్రీధర చారి, గౌరవ సలహాదారుగా వలబోజు మాణిక్య చారి, సలహాదారుగా గోవిందా చారి ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా వలబోజు రవికాంత చారి, పిడిశెట్టి వేణుగోపాల్, వలబోజు శ్రీకాంత్ చారి, సుంకోజ్ సంతోష్ చారి, నడిమింటి యాదగిరి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, స్థానిక అధ్యక్షులు హరి, అభిమానంగా యన్ రెడ్డి, కుశాల్ రెడ్డి, కృష్ణ చారి, బాల రాజు యాదవ్, రఘు యాదవ్, రాఘవేందర్, గోపి చారి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడలధికారి అశోక్ కు అభినందన... ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను హనుమకొండ లో పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శనివారం అభినందించారు. హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివై ఎస్ఓ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు పేరు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టిఎల్ఎం మేళ విజయవంతం



లోకల్ గైడ్ /బషీరాబాద్:బషీరాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాధికారి డి.రాములు ఆధ్వర్యంలో టి.ఎల్.ఏం మేళ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తము తయారుచేసి తీసుకువచ్చిన వివిధ సబ్జెక్టుల టిఎల్ఎం (టీచర్ లర్నింగ్ మెటీరియల్) ప్రదర్శించారు. తెలుగు, గణితం ,ఇంగ్లీష్, ఈవీఎస్ సబ్జెక్టుల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు టిఎల్ఎం లను జిల్లాస్థాయిలో జరిగే టి ఎల్ ఎం మేలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో తిరుమల స్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా స్థాయికి ఎంపిక అయిన టి ఎల్ ఎం వివరాలుతెలుగు టిఎల్ఎం 1) నస్రీన్ బేగం ఎంపీపీఎస్ మైల్వార్ పాఠశాల 2) కే.శారద, ఎంపీపీఎస్ బాబు నాయక్ తండ 3) కే.అశ్విని , ఎంపీపీఎస్ కంసాన్పల్లి గణితం టిఎల్ఎం 1) టీ.గాయత్రి ఎంపీపీఎస్ నవలగా 2) కే.అశ్విని ఎంపీపీఎస్ కంసాన్పల్లి 3) శరణ్ ఎంపీపీఎస్ రెడ్డి ఘనపూర్ ఇంగ్లీష్ టిఎల్ఎం 1) అమీషా సమీరా ఎంపీపీ ఎస్ బషీరాబాద్ 2) టి. గాయత్రి ఎంపీపీఎస్ నవల్గా ఈవీఎస్ టిఎల్ఎం 1) అఫ్రీన్ బేగం ఎంపీపీ ఎస్ బషీరాబాద్ 2) లావణ్య ఎంపిపిఎస్ కంసాన్పల్లి 3)షాహిన్ ఉన్నిసా ఎంపీపీ ఎస్ మైల్వార్



# సుదీర్ఘ పోరాటయోధుడు ఆర్. కృష్ణయ్య.

- బీసీల హక్కుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగశీలి.
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్.
- ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు.



లోకల్ గైడ్/ తాండూర్: బీసీల హక్కుల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన సుదీర్ఘ పోరాట యోధుడు ఆర్. కృష్ణయ్య అని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ మార్ అన్నారు. శనివారం, తాండూరు పట్టణంలో బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో, రాజ్యసభ సభ్యులు, జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, బీసీల పోరాట యోధుడు, ప్రజా ఉద్యమ నాయకుడు ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో.... తాండూర్ పట్టణంలోని 25వ వార్డులో ఉన్న అంగన్వాడి సెంటర్ లో పేద పిల్లలకు బ్యాగులు, ప్లేట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ... ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం 50 ఏళ్లుగా అర్నిశలు పోరాడుతూ, కోట్లాదిమంది గుండెల్లో నిలిచిన ప్రజా ఉద్యమ నాయకులు ఆర్ కృష్ణయ్య అని అన్నారు.వారి త్యాగాలు, ఆత్మవిశ్వాసం, ధైర్యం బీసీ వర్గాల ఎదుగుదలకు మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని కొనియాడారు.ఆర్ కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో, ఆయన నాయకత్వంలో గత 20 ఏళ్లుగా పనిచేయడం చాలా సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,రిటైర్డ్ ఎస్సై సాయప్ప, బిసి రాష్ట్ర నాయకులు సయ్యద్ షకూర్, జిల్లా బిసి నాయకులు గడ్డం వెంకటేష్,బిసి సోషల్ మీడియా ఇంచార్జి బస్వారాజ్, బీసీ మహిళా సంఘం ప్రతినిధులు అనిత, నరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, జగదీశ్వరి, మండలాల అధ్యక్షులు నరేందర్, బసంత్ కుమార్, బిసి నాయకులు గడ్డం వెంకటేష్, పరమేష్, టైలర్ రమేష్, అశోక్, ప్రజారాజ్యం,బాలాజీ ఠాకూర్, అజిత్ ఠాగూర్, జోసఫ్, గోపాల్, రాజు, బిసి యువ నాయకులు, బిసి మహిళాలు, అంగన్వాడి టీచర్లు రత్నమాల, సుజాత, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులతో రాజకీయం సిగ్గు చేటు

- పదేళ్ల పాలనలో మీరు చెల్లించిన ఫీజులెన్నో చెప్పండి.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకాయిలకు గత పాలకులే కారణం.
- ప్రతిపక్షాలకు యూత్ కాంగ్రెస్ నాయకుల సవాల్.



లోకల్ గైడ్/ తాండూర్: విద్యార్థులతో రాజకీయం చేయడం సిగ్గుచేటు.చదువుకునే విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దుర్మార్గమని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. శనివారం, పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ....పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మీరు చెల్లించిన ఫీజు రీయింబర్స్‌మెంట్స్ లెక్కేంతో చెప్పాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో....బీఆర్ఎస్ కు అనుబంధంగా ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీల కళాశాలకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్స్ చెల్లించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కిందని ఎద్దేవ చేశారు. ఉద్యమ నాయకులుగా తాండూర్ లో తిరుగుతున్న ఉద్యమ నాయకుడికి, పదేళ్ల మీ ప్రభుత్వంలో విద్యార్థులకు సంబందించిన కాస్మోటిక్, మెస్ చార్జీలు పెంచే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు.కానీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని కొనియాడారు. పదేళ్ళల్లో ఒక్క రోజు కూడ యూనివర్సిటీలను సందర్శించడానికీ గత ముఖ్యమంత్రికి సమయం దొరకలేద అని వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వం సంకెళ్లు లేని రాజ్యం నడుస్తుంది దీనికి నిదర్శనం ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి సందర్శనే, వచ్చే డిసెంబర్ లో కూడా ఓయూ లో భారీ బహిరంగ సభ పెట్టి యూనివర్సిటీలకు ప్రభుత్వం నుండి భారీ నిధులు కేటాయించబోతుంధని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్, బిజెపి పాలనలో దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగలను మెసం చేస్తూనే వస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో 60 వేల నిరుద్యోగ కుటుంబల్లో ఉద్యోగాలు ఇచ్చి వారి జీవితల్లో వేలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని స్పష్టం చేశారు.పదేళ్ళల్లో హైదరాబాద్ రోడ్డు గూర్చి మాట్లాడని నాయకులు తాండూర్ రోడ్ల గూర్చి మాట్లాడటానికి సిగ్గుండాలి. తాండూర్ అభివృద్ధి గూర్చి మాట్లాడే నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వీరేశం, మహేష్, అల్తాప్, రఫిక్, రఘు, నవీన్, ప్రశాంత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణలో అటవీశాఖ పోలీస్ శాఖల ధైర్యవంతమైన సమన్వయ చర్యలు,



ఖమ్మం: లోకల్ గైడ్,:ఖమ్మం జిల్లా, కొనిజర్ల సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్‌లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూములు మరియు కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు అక్రమ ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారం అందింది. ఈ భూములు మాత్రమే కాదు, వాటిలో ఉన్న జీవ వైవిధ్యం, వన్యప్రాణులు మరియు భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి సంపద కూడా తీవ్రమైన ముప్పును ఎదుర్కొన్నాయి.ఈ పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షితంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు.ఈ ఘటన అడవుల రక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది చూపిన నిబద్ధత, ధైర్యసాహసం మరియు త్యాగంకు ప్రతీక. పోలీస్ శాఖ కూడా వెంటనే సహకరించి ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది.గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా మరియు అలవాటైన అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది.ప్రస్తుతం జిల్లాలో %ఎష్టుఘుశ్రీఖ% అడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, పగలు-రాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియా మరియు పై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి గారు పేర్కొంటూ –"ప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు, వన్యప్రాణులు మరియు జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయి" అన్నారు.ఈ సంఘటన ప్రభుత్వ ఆస్తులు, వనరులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ఐక్యంగా చూపిన ధైర్యసాహసానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచ

# ఎస్సీ హాస్టల్ లో పేరెంట్స్ మీటింగ్






(లక్షెట్టిపేట లోకల్ గైడ్)లక్షెట్టిపేట, సెప్టెంబర్ 13: పట్టణంలోని ప్రభుత్వ దళిత అభివృద్ధి బాలుర వసతి గృహంలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సహాయ సంక్షేమాధికారి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా హాస్టల్లో నాణ్యమైన భోజనం,ఇతర వసతులు, చదువు పట్ల వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయురాలు సునంద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న రోడ్డు

-కొద్దిపాటి వర్షం పడినప్పుడల్లా ఇదే పరిస్థితి.

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, వాహదారులు.



లోకల్ గైడ్ / బంట్వారం:మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక వైపు నుండి కొల్లం బసవేశ్వర దేవస్థానానికి వెళ్లే రోడ్డు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఛిద్రమయ్యాయి. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండుకుని, చెరువులను తల పిస్తున్నాయి. అటుగా వెళ్లే రైతులు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. గత కొన్నేళ్ల నుంచి రోడ్డు గంతలతోనే దర్శనమిస్తోంది. చిన్నపాటి వర్షాని కి నీరంతా చేరి, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఈ రోడ్లలో నిత్యం పొలాలకు వెళ్లే రైతులు, వాహనదారులు, ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్లలో తు నీరు నిలువ ఉంటోందని వాపోతున్నారు. దీంతో ఈ మార్గాల్లో రాకపోకలు సాగించే రైతులు, వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, చొరవ తీసుకొని,రోడ్లకు మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలోని హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా



జనగామ జిల్లా. లోకల్ గైడ్ (ప్రతినిధి):-జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు లో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షా వలి చిల్లా వద్ద ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులుయాకుబ్ షా వలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామపట్టణంతో పాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారుఅనంతరం ఊరేగింపుతో సందల్ కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

# రోడ్డుపై వదలి వేసిన మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలను వెంటనే తొలగించాలి

## బీఆర్ఎస్ నాయకులు దాచపోయిన సాయినాథ్



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, (లోకల్ గైడ్): నేరేడ్ మెట్ శిరిడి సాయి కాలనీ లోని బేతోలు మార్థోమా శైరాన్‌చర్చ్ ఎదురుగా రోడ్డుపై వదలి వేసిన మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ నాయకులు దాచపోయిన సాయినాథ్ కోరారు. స్థానికుల ఫిర్యాదుతో శనివారం మల్కాజిగిరిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిశీలించారు. వెంటనే మల్కాజిగిరి సర్కిల్ ఏఎంహెచ్ ఓ మంజులను ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను ఆమెకు వివరించారు. త్వరగా ఈ రోడ్డు మధ్యలో ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని, గత 10 రోజుల నుండి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ కాలనీలోని చర్చి ఎదురుగా నూతనంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, సదరు కాంట్రాక్టర్ మట్టి కుప్పలు, చెట్టుకొమ్మలుఅలాగే వదలి వేశారని వెంటనే దీనిని తొలగించక పోవడంతో శిరిడి సాయి కాలనీ వాసులు, యాదవ బస్తి వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతే గాకుండాసమీపంలోనే సెంట్ థామస్ హైట్ స్కూల్ ఉండటంతో వాహనాదారులకు, స్కూల్ విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు.వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, శ్రీకాంత్, గంగపుత్ర రవి, సక్కుబాయి, చరణ్ అరవింద్, నిశాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు కళలకు ప్రాధాన్యం.

- సంపూర్ణ వికాసానికి సాంస్కృతిక కార్యక్రమాలే పునాది.
- కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి.
- చైతన్య కళాశాలలో అట్టహాసంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.




లోకల్ గైడ్/తాండూర్: చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని చైతన్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం, పట్టణంలోని తులసి గార్డెన్ లో ఫ్రెషర్స్ డే వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. దీంట్లో భాగంగా, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలు విడివిడిగా చేసిన డ్యాన్స్ లు, మిమిక్రీ, స్క్రిప్ట్ లు, డైలాగులు, ఎగిరెగిరి వేసిన చిందులు, చిలిపి వేషాలు అధ్యాపకులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.కాగా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను



వెలికితీయడం కోసం క్రీడలు, సంగీతం, నృత్యం, నాటకాలు వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కళాశాల అధ్యాపకులను ఆదేశించారు. పుస్తకాలతోనే కాకుండా సాంస్కృతిక రంగంలోనూ విద్యార్థులు పాల్గొంటే సంపూర్ణ వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా,విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్నారు. మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, కాలేజీకి, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట 77వ వార్షికోత్సవంలో
# అమరవీరులకు ఘనంగా జోహార్లు నివాళులు
### సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల కేంద్రంలో ఉన్న సీపీఐ కార్యాలయం వద్ద తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ, తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందాం అంటూ అమరవీరులకు జోహార్లు, నివాళులు అర్పించి ఘనమైన నివాళి అర్పిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన 77వ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు తొత్తులుగా ఉన్న పటేల్ పట్వారి జమీందారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలకు జోహార్లు తెలిపి వారి స్ఫూర్తిని నేటి యువతరానికి అందిస్తామన్నారు. 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల సాయుధ పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం జరిగిందన్నారు. భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణలుగా చూపే మతోన్మాద కుట్రలను తిప్పి కూడదమన్నారు. పటేల్ చీకటి ఒప్పందం ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయిందే తప్ప పటేల్ సైనిక చర్యల వల్ల కాదన్నారు. సాయిధ పోరాటంలో 4,000 మంది యువకిశోరాలు చనిపోయారని, 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టిన చరిత్ర సీపీఐ పార్టీ దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సీపీఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, సీనియర్ నాయకులు నూక తిరుపతిరావు, పాలంచ రామారావు, సహాయ కార్యదర్శులు, కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, పాలెం సత్యనారాయణ, కోడి రెక్కల రాజారావు, కొవ్వాసిదేవయ్య, భీమయ్య, మడకం నందయ్య, మురళి, గుండె సమ్మయ్య, నూప రాము, డబ్బా శంకర్, గుండి శ్రీను, మడకం కమలేష్, మడకం సోమయ్య, సుక్కయ్య, పోశయ్య, దేవి, మంగమ్మ, నరసమ్మ, అనసూర్య, జోడి రామయ్య, దీపక్, మహేష్, ముత్తయ్య, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతన్నకు తీరని తిప్పలు




మహబూబ్ నగర్ జిల్లా (ప్రతినిధి)(లోకల్ గైడ్ ) సెప్టెంబర్ 13(జడ్చర్ల )నవాబు పేట్ మండలం కేంద్రంలో రైతు వేదిక వద్ద వేలమంది రైతులు యూరియా కొనుగోలు చేయాలని రైతులు పంట పొలానికి అదును తప్పిపోతుందని ఆవేదనతో యూరియా సరఫరా కేవలం అంతంత



మాత్రమే అందడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రానికి కేవలం 900. బ్యాగులు రాగా కొల్లూరు గ్రామానికి 300, 600 యూరియా బస్తాలు మండల కేంద్రం గ్రామాలకు సరఫరా చేయగా కొల్లూరు నవాబుపేట్ లో సుమారు 1500 మంది పైగా భారీ లైన్ లో యూరియా కోసం రైతులు వేదిక దగ్గర నిలబడి ఎదురుచూస్తున్నారు రైతులకు ఒక పట్టా పుస్తకానికి ఒక యూరియా బస్సు చొప్పున టోకన్లు నవాబు పేట్ లో కొల్లూరు గ్రామంలో ఒక రైతుకు రెండు యూరియా బ్యాగులో ఇవ్వడంతో ప్రజలు ఇది సరిపోదని కనీసం నుండి నాలుగు బస్తాలు ఇవ్వాలని రైతులు ఆవేదనతో వ్యక్తం చేస్తున్నారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం -కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, సెప్టెంబర్ 13, ( లోకల్ గైడ్): కాలనీలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనే తన ధ్యేయమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా తరుణ ఎన్ క్లేవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు , పారిశుద్ధ్యం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమస్యలతో పాటు దోమలు అధికంగా ఉన్నందున ఫాగింగ్ చేయించాలని, కార్పొరేటర్ ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...స్థానికులు తన కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హమీనిచ్చారు. వెంటనే ఎలక్ట్రికల్ ఏఇ శ్రీనివాస్ తో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీ పెంచాలని కోరారు. అదే విధంగా వీధి దీపాల సమస్యపై స్ట్రీట్ లైట్స్ ఏఇ వెంకటేష్ తో మాట్లా డారు. దోమల బెడద నివారణకు ఫాగింగ్ ముమ్మరం చేయాలని ఎంటమాలజీ ఏఈ వనజను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ జయకు మార్, సెక్రటరీ సురేష్, కమిటి సభ్యులతో పాటుగా, ఈస్ట్ ఆనంద్ బాగ్ వెల్ఫేర్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, కోశాధికారి రవికుమార్, బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలు కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ను ఎన్ఓసి అందజేత ఎమ్మెల్యే యన్నెం శ్రీనివాసరెడ్డి.



మహబూబ్ నగర్ జిల్లా బహన్వాడ మండల కేంద్రానికి చెందిన పెంటయ్య కుమార్తె దాసరి లక్ష్మమ్మ, హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.2,50,000 మంజూరు ఎన్ఓసి పత్రమును హన్వాడ మండల కేంద్రంలో బాధితురాలు తండ్రి పెంటయ్య కి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి, టంకర కృష్ణయ్య యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు సత్యం, రాములు , యాదిరెడ్డి, వెంకటయ్య, గంగపురి, రఘుపతి రెడ్డి, బొక్కి రాములు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా ఎరువు బస్తాలకై రైతుల ఇక్కట్లు



కామారెడ్డి ,లోకల్ గైడ్ : వ్యవసాయం సాగు రైతుల పాలిట శాపంగా మారింది . ఆరుకాలం కష్టపడి సాగుచేస్తున్న పంట చేతికందుతా లేదా అని రైతన్నలు దిగాలు చెందుతున్నారు . ముఖ్యంగా యూరియా ఎరువు బస్తా కై రైతులు నానా ఇక్కట్లను ఎదురుకొంటున్నారు . పంట సంరక్షణకై గడ్డి మందు మొదలు రకరకాల రసాయనిక ఎరువుల పై ఆధార పడిన రైతులు వాటి కొనుగోలుకై అవస్థలు ఎదుర్కొంటున్నారు . వ్యవసాయ సాగుకు పెట్టుబడి భారం కాగా ,మరో ప్రక్క ప్రకృతి కూడా కన్నెర్ర చేసింది . పంట ఏపుగా ఎదుగుతున్న తరుణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు అల్లకల్లోలం చేసింది . కామారెడ్డి జిల్లాలో కనివిని ఎరుగని రీతిలో భారీ వర్షాల వరదల వల్ల కొన్ని చోట్ల పంట భూముల్లో ఇసుక మేటలు వేయగా , వందలాది ఎకరాల భూముల్లో పంట నష్టం వాటిల్లింది . దీనితో రైతులు కోలుకోలేని దెబ్బ తిన్నారు . మరో ప్రక్క మిగిలిన పంటలైన రక్షించుకొందాం రక్షించుకొందామంటే రసాయనిక ఎరువుల కొరత వెంటాడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు . రైతులకు సరిపడు ఎరువులు అందుబాటులో లేక అగచాట్లు ఎదురుకొంటున్నారు . ముఖ్యంగా రాష్ట్రంలో యూరియా కొరత అధికంగా ఉంది . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు అద్దం పడుతుంది . ఒక పక్క సరిపడు నిలువలు ఉన్నాయి రైతులు ఆందోళన చేయద్దని చెపుతూనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి రాష్ట్రానికి కావాల్సిన యూరియా ఎరువు సరిపడా రాలేదని పేర్కొనడం సర్వసాధారణమైనది . గతంలో ఇలాంటి ఇబ్బందులు



ఉండేవికాదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని ఇబ్బందులే ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఒక యూరియా బస్తా కొరకు సొసైటీల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు . అయిన యూరియా బస్తా లభించక రైతులు ఇబ్బంది పడుతున్నారు . ఉమ్మడి నిజామాబాదు , కామారెడ్డి జిల్లాల్లో ప్రతి రోజు రైతులు పలు చోట్ల గత నెల రోజులుగా సొసైటీ ల వద్ద బారులు తీరుతున్నారు . చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు . అయిన కష్టాలు తీరడం లేదు . రసాయన యూరియా బస్తా ల కంటే నానో యూరియాను వాడాలని వ్యవసాయాధికారులు చూచిస్తున్న రైతులు పెడచెవిన పెడుతున్నారు . నానో కంటే యూరియా బస్తాలకే చాలా మంది రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు .పోలీస్ స్టేషన్ల పాలైన రైతులు ఇదిలా ఉండగా కామారెడ్డి జిల్లాలో రైతులను అదుపుచేయలేక పోలీసులు నానా అవస్థలు పడ్డ సంఘటన శనివారం బీబీపేట్ మండల కేంద్రంలో జరిగింది . పోలీస్ స్టేషన్లో రైతులను కూర్చోబెట్టి యూరియా టోకెన్లు పంపిణీ చేశారు .కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని సొసైటీ వద్దకు యూరియా కోసం రైతులు భారీగా భారీగా తరలివచ్చారు .రైతులను కట్టడి చేయలేక అందరిని పోలీస్ స్టేషన్ కు తరలించి ఆరుబయట కురుచో బెట్టారు . చివరికి పోలీస్ స్టేషన్లో సొసైటీ సిబ్బంది రైతులకు టోకెన్లు పంపిణీ చేశారు . కేవలం 600 బస్తాల యూరియా మాత్రమే రావడంతో, ఎవరికి పంపిణీ చేయాలో అర్థంకాక చివరికి సొసైటీ సిబ్బంది చేతులెత్తేశారు . దీనితో రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకొంది . ఈ యూరియా సమస్య ఎటు దారితీస్తోందో వేచిచూడాల్సిందే . రానున్న స్థానిక సంస్థల ఎన్నికలనాటికి రైతుల యూరియా సమస్యను పావుగా వాడుకొని లబ్ధిపొందాలని ప్రతిపక్ష రాజకీయ పక్షాలు ఎదురుచూస్తున్నాయి . మరో పక్క ఇదే అదునుగా రైతాంగాన్ని ఉసిగొల్పి ప్రభుత్వ వ్యతిరేక కార్యరూపం దాల్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు

## అడవుల రక్షణలో అటవీశాఖ
## పోలీస్ శాఖల ధైర్యవంతమైన సమన్వయ చర్యలు,




ఖమ్మంలోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా, కొనిజర్ల సెక్షన్, తుమ్మలపల్లి సౌత్ బీట్‌లోని కంపార్ట్మెంట్ నం. 49లో ప్రభుత్వానికి చెందిన విలువైన అడవి భూములు మరియు కోట్ల రూపాయల విలువైన సహజ వనరులు అక్రమ ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయనే సమాచారం అందింది. ఈ భూములు మాత్రమే కాదు, వాటిలో ఉన్న జీవ వైవిధ్యం, వన్యప్రాణులు మరియు భవిష్యత్ తరాలకు అవసరమైన ప్రకృతి సంపద కూడా తీవ్రమైన ముప్పును ఎదుర్కొన్నాయి.ఈ పరిస్థితుల్లో అటవీశాఖ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిఘటన, బెదిరింపులు ఎదురైనా, వాహనాన్ని ధైర్యంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఖమ్మం తరలించే సమయంలో కూడా ఎనిమిది నుండి పది మోటార్ సైకిళ్లపై వచ్చిన వ్యక్తులు సిబ్బందిని వెంబడించి, వాహనాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. అయినప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా, ఐక్యంగా స్పందించి వాహనాన్ని సురక్షితంగా ఖమ్మం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించారు.ఈ ఘటన అడవుల రక్షణ కోసం అటవీశాఖ సిబ్బంది చూపిన నిబద్ధత, ధైర్యసాహసం మరియు త్యాగంకు ప్రతీక. పోలీస్ శాఖ కూడా వెంటనే సహకరించి ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది.గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా మరియు అలవాటైన అక్రమ దందాలు చేసే శక్తులు అడవి భూములను ఆక్రమించడానికి, చెట్లను నరికివేయడానికి, మట్టిని తవ్వడానికి తరచూ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో అటవీశాఖ ఇప్పటికే అనేక వాహనాలను స్వాధీనం చేసి ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడింది.ప్రస్తుతం జిల్లాలోఅడవి భూములు ఆక్రమణకు గురై ఉన్నాయని అధికారికంగా గుర్తించబడింది. ఈ నేపథ్యంలో డ్రోన్ సర్వేలు, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు, పగలు–రాత్రి పహారా ఏర్పాటు చేయబడింది. భవిష్యత్ తరాలకు అవసరమైన అడవులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ల్యాండ్ మాఫియా మరియు పై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.ఖమ్మం జిల్లా అటవీశాఖ అధికారి గారు పేర్కొంటూ“ప్రభుత్వానికి చెందిన కోట్ల విలువైన భూములు, వన్యప్రాణులు మరియు జీవవైవిధ్యం ప్రమాదంలో ఉన్నప్పటికీ, అటవీశాఖ సిబ్బంది వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ఎదుర్కొని ఆస్తులను కాపాడారు. అడవుల రక్షణ కోసం ఎటువంటి రాజీ లేకుండా కఠిన చర్యలు కొనసాగుతాయి” అన్నారు.ఈ సంఘటన ప్రభుత్వ ఆస్తులు, వనరులు మరియు వన్యప్రాణులను రక్షించడానికి అటవీశాఖ మరియు పోలీస్ శాఖలు ఐక్యంగా చూపిన ధైర్యసాహసానికి ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలిచ

# బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు
### -ఎంపీ ఆర్.కృష్ణయ్య ఘనంగా జన్మదిన వేడుకలు
### -బేరి రామచందర్ యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య జన్మదిన సందర్భంగా పలువురు బీసీ నాయకులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, ఆర్కే సాయన్న, పట్లూరి కృష్ణమోహన్, కొంటు ముకుందం, తమ్మ చంద్రమౌళి, ఎం.వి.ఎస్ నాయక్, కొంటు సుమన్, చైర్మన్ ఇస్మాయిల్, చేతిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శ్రీ శైలం గౌడ్, సిద్ధార్థ ముదిరాజ్, వినాయక్ పటేల్, బి.సైదమ్మ, బి. సురేష్, నోముల ప్రవీణ్ కుమార్, పి.రాజేందర్, తదితర బిసి నాయకులు శుభాకాంక్షలు తెలియ జేశారు. మరెందరో బీసీ నాయకులు ఆర్.కృష్ణయ్య తమ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వికాస తరంగిణిచే ఉచిత షుగర్ ,బి.పి నిర్ధారణ పరీక్షలు




తొర్రూర్ (లోకల్ గైడ్)తొర్రూరు డివిజన్ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో టొరెంట్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో వికాస తరంగిణి తొర్రూర్ శాఖ నిర్వహణలో ఉచిత బిపి షుగర్ పరీక్షల నిర్ధారణ శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ వికాస్ తరంగణి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ముందుగా తమ కుమారుడు రోహిత్ జన్మదిన సందర్భంగా ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి శాశ్వత ఉపాహార ప్రసాద వితరణ చేశారు . అనంతరం మాట్లాడుతూ ,ప్రజలు షుగర్ బీపీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిర్ధారణ అయిన వారు తగు జాగ్రత్తలు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ,డాక్టర్ల సూచనలను పాటించాలని అన్నారు. వికాస్ తరంగణి పి.ఆర్.ఓ ఇమ్మడి రాంబాబు ఆరోగ్య శిబిర ఇన్చార్జి నల్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రకాష్ తరంగిణి భక్తి కార్యక్రమాలతో పాటు ,సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపట్టడం జరుగుతుందని శ్రీశ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ శిబిరంలో 159 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దారా నాగ శివప్రసాద్, తమ్మి ఉపేందర్, మధు, బొల్లం సత్యనారాయణ సునీత ,,కొనే ప్రభాకర్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సూరత్ లో డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు ఘన సన్మానం...
### ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు
### జనరల్ బోగీలు సాధించిన ఘనతకు ప్రశంసలు



లోకల్ గైడ్ మహబూబాబాద్ ప్రతినిధి: ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు జనరల్ బోగీల డిమాండ్ తో దేశవ్యాప్త ప్రధానమంత్రి కి కోటి ఉత్తరాల ఉద్యమాన్ని చేపట్టి, 12 రాష్ట్రాలు ప్రత్యక్షంగా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసి, 40 లక్షల ఉత్తరాలను రాయించి, ప్రతి ఎక్స్ప్రెస్ రైల్లో నాలుగు భోగీలుసాధించిన ఉద్యమకారుడు, సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సూరత్ లోని లింభాయత్ ప్రాంతంలోని మార్కండేశ్వర మహాదేవ్ మందిరంలో పద్మశాలి కుల బాంధవులు శనివారం నాడు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిత్య సమాజ సేవకుడు డాక్టర్ అశోక్ రైల్వే బోగిలను సాధించడమే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలలో గత 20 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణ పై ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడడం గొప్ప కార్యమని, అంతేకాకుండా కరోనా మహమ్మారి విజృంభించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలు బైక్ యాత్ర చేస్తూ 189 రోజులపాటు, 18,600 కిలోమీటర్లు గ్రామ గ్రామాన తిరుగుతూ సుమారు ఎనిమిది లక్షల మందికి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేయడం పద్మశాలి బిడ్డగా సూరత్ ప్రజలు గర్విస్తున్నారని తెలిపారు. గుజరాత్ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు గోనే సోమయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జనరల్ బాడీ మెంబర్లు, సూరత్ మార్కండేయ జనరల్ సమాజ ఉప కమిటీలు, బ్రాంచ్ సమాజాల ప్రతినిధులు దాసరి శ్రీనివాస్, గోనె రమేష్, రాపోలు బుచ్చి రాములు, ఎలిగేటి నగేష్, మచ్చ వీరన్న, తుమ్మ రమేష్, జక్కాని నరసయ్య, దుస్స ఉపేందర్ చలమల నరేందర్, దుస్సా ఉపేందర్, గౌరీ యతి రాజయ్య, తోట బుచ్చయ్య, ఆడెపు హరిప్రసాద్ లతోపాటు, అహ్మదాబాద్ నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సీనియర్ బిజెపి నాయకులు కొండ ఆర్తి రాజేష్ లు పాల్గొని డాక్టర్ అశోక్ సేవలను కొనియాడారు.

# సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల తల్లిదండ్రుల సమావేశం



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి మాడిశెట్టి నరసింహస్వామిఈ రోజు సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ మహబూబాబాద్ జిల్లా పరిధిలో గల మొత్తం (24) వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ (తల్లిదండ్రుల సమావేశము) ఏర్పాటు చేయడము జరిగినది. అన్ని వసతి గృహాలలో తల్లిదండ్రులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని వారి విలువైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది,అట్టి సూచనలు సలహాలు తూచా తప్పకుండా పాటించి భవిష్యత్తులో అన్ని వసతి గృహాలు సజావుగా నడపడానికి ఎంతో తోడ్పడు తున్నవి ఇట్టి వసతి గృహాలలో వసతి గృహ అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది పాల్గొని విజయవంతము చేయనైనది, ఇట్టి పేరెంట్స్ కమిటీ సమావేశాలు జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.నరసింహస్వామి, ఎస్సీ బాయ్స్ హాస్టల్ బలపాల, బాలికల హాస్టల్ కురవి , మరిపెడ , లలో స్వయంగా పాల్గొని విజయవంతముగా చేశారు.

# అత్యవసర పనులను పర్యవేక్షించిన కలెక్టర్



కామారెడ్డి , లోకల్ గైడ్ : కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం విస్తృతంగా పర్యటించి , అత్యవసర పనుల పురోగతిని పర్యవేక్షించారు . ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న హౌసింగ్ బోర్డ్ వైకుంఠధామం యందు అత్యవసరంగా ఏర్పాటు చేయబడుతున్న రోడ్డు పనులను మరియు వాటర్ సప్లై ఫిల్టర్ బెడ్ ను సందర్శించారు . పర్యటనలో వెంట ఉన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు , రెవెన్యూ అధికారుల కు వెంటనే అత్యవసరంగా పునరుద్ధరణ పనులను చేపట్టవలసిందిగా ఆదేశించారు . అలాగే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించవలసిందిగా సూచించారు . తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు



కలగకుండా చూడాలని అన్నారు . ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో వీణ, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి , మున్సిపల్ ఇంజనీర్ శంకర్, వేణు ప్రసాద్, కామారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ రవి , రెవెన్యూ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్ డ్రైవర్లకు బస్ పాస్ లు ఇవ్వాలి




రేపల్లె (:రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్లకు ఆన్ కాల్ డ్రైవర్లుగా డ్యూటీలు,బస్ పాసులు ఇవ్వాలి సమస్యల పరిష్కారం కోసం డిపో వద్ద ఆందోళన నిర్వహిస్తాం..మరియు సిఐటియు బాపట్ల జిల్లా మహాసభల్లో భాగంగా సెప్టెంబరు 27న రేపల్లెలో జరిగే కార్మికప్రదర్శన,బహిరంగసభను హైర్ బస్ డ్రైవర్స్ పాల్గొని జయప్రదం చేయాలి అని..సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ పిలుపులి.... సిఐటియు కార్యాలయంలో జరిగిన మదర్ థెరిస్సా హైర్ బస్ (అద్దె బస్) ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్స్ ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించడానికి రేపల్లె డిపో అధికారులు చొరవ చేయాలని లేని నేపథ్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు,ప్రధానంగా హైర్ బస్ డ్రైవర్లు కి ప్రభుత్వ హామీలో భాగంగా ఆన్ కాల్ డ్రైవర్లుగా ఆర్టీసీ డిపో ప్రభుత్వ బస్ డ్యూటీలు ఇవ్వాలని 35మంది రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్లు ఉంటే కొత్తగా సెలెక్ట్ చేసిన ఆన్ కాల్ డ్రైవర్లకు డ్యూటీలు కేటాయిస్తున్నారు కానీ ఎక్కువ సంఖ్యలో ఉండి ఎప్పటి నుండో అనేక సంవత్సరాల నుండి హైర్ బస్ డ్రైవర్స్ గా రేపల్లె డిపో పరిధిలో ఉపాధి పొందుతున్న వారికి డ్యూటీలు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి కోల్పోతున్నారని అధికారులు ఒంటెద్దు పోకడలు మానుకోవాలని అన్నారు,ప్రతి హైర్ బస్ మీద 3 డ్రైవర్లకు బస్ పాసులు ఇవ్వవలసి ఉన్నప్పటికీ అనేక ఆంక్షలు పెట్టి బస్ పాసులు ఇవ్వడం లేదని ఇతర డిపోలో ఇస్తున్న విధంగానే బస్సు పాస్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ప్రభుత్వ ఆర్టీసీ బస్ డ్యూటీలకు గతంలో చెల్లించినా మొత్తంలో డ్యూటీకి 400రూ రాష్ట్ర వ్యాప్తంగా తగ్గించటం వల్ల పెరిగిన ధరల్లో భాగంగా ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని యధాతథంగా డ్యూటీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు,సిఐటియు బాపట్ల జిల్లా మహాసభల్లో భాగంగా సెప్టెంబరు 27వ తేదీ రేపల్లె పట్టణంలో జరిగే కార్మిక ప్రదర్శన,బహిరంగ సభలో రేపల్లె డిపో పరిధిలో హైర్ బస్ డ్రైవర్ల అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మదర్ థెరిస్సా హైర్ బస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు,యూనియన్ సభ్యులు భాను,డి.శ్రీనివాసరావు ఇతర డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ ,ఆల్కహాల్ కు ప్రజలు దూరంగా వుండాలి




రేపల్లె : ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు .అందులో భాగం గా ఈరోజు తేది.13.09.2025 న శనివారం ఉదయం 11.30 గంటలకు కూచినపూడి గ్రామంలో గల సచివాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలందరికి డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టూరి శ్రీ రామ్ ప్రసాద్ గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల యొక్క అక్రమ రవాణా మరియు దుర్వినియోగం ,వాటి వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు.అదే విధంగా డ్రగ్స్ యొక్క అమ్మకం ,కొనుగోలు,రవాణా గురించిన సమాచారం మీకు తెలిసిన యెడల కంట్రోల్ రూమ్ నెం.14405 కి కానీ , నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి నెం. 9490455599 కి కానీ తెలియపరచాలని అయన తెలిపారు.సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని అయన తెలిపారు. అదే విదంగా అందరి చేత డ్రగ్స్ రహిత సమజాన్ని నిర్మించడానికి అందరం మా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం లో సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు,గ్రామస్తులు మరియు నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ ఆల్కహాల్ నిబంధనలకు వ్యతిరేకంగా అమ్మిన సేవించిన నేరం




రేపల్లె : ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు.అందులో భాగం గా ఈరోజు తేది.13.09.2025 న శనివారం స్థానిక ఎం ఆర్ ఓ కార్యాలయం ఆవరణంలో ర్యాలీఏర్పాటు చేసి న ప్రజలందరికి డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా రేపల్లె ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ దివాకర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల యొక్క అక్రమ రవాణా మరియు దుర్వినియోగం ,వాటి వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు.అదే విధంగా డ్రగ్స్ యొక్క అమ్మకం ,కొనుగోలు,రవాణా గురించిన సమాచారం మీకు తెలిసిన యెడల కంట్రోల్ రూమ్ నెం.14405 కి కాన ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి కి తెలియపరచాలని అయన తెలిపారు.సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని అయన తెలిపారు. అదే విదంగా అందరి చేత డ్రగ్స్ రహిత సమజాన్ని నిర్మించడానికి అందరం మా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం లో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి నిధులతో సిమెంట్ రోడ్లు మరియు కాలువలు నిర్మాణం చేయిస్తున్న విల్లూరి



ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధి ప్రాంతంలో వేలంపేట ఉడ్ యార్డు స్ట్రీట్ లో 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లూరి భాస్కరరావు దగ్గర ఉండి మరి అక్కడ ప్రజల సమస్యలు తెలుసుకొని సుమారు 25 లక్షల రూపాయలు అభివృద్ధి నిధులతో సిమెంట్ రోడ్లు మరియు కాలువలు నిర్మాణం చేపించడం జరిగినది కార్యక్రమంలో 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# 35వ వార్డు లో విల్లురి భాస్కరరావు జన్మదిన వేడుకలు



: విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో అంబరాన్ని అంటే సంబరాలతో 35వ వార్డు కార్పొరేటర్ విల్లురి భాస్కరరావు జన్మదిన వేడుకలు విశాఖ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆశీస్సులతో 35వ వార్డు ప్రజల ఆశీస్సులతో అంగరంగ వైభవంగా ముందుగా శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ అమ్మవారి ప్రసాదం భక్తులకు వితరణ చేసి తదుపరి కొబ్బరి తోట వి ఎం ఆర్ మార్ట్ దగ్గర ఉన్న కార్యాలయంలో భారీ కేక్ కట్ చేయడం జరిగినది రామక్రిష్ణ రైతు బజార్ వారి ఆధ్వర్యంలో సుమారు 500 మందికి మహా అన్నదాన కార్యక్రమం చీరల పంపిణీ జరిగినది తదుపరి మధ్యాహ్నం ఒంటిగంటకు ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జీవీఎంసీ 35 వ వార్డు శానిటేషన్ సిబ్బంది మరియు యు జి డి సిబ్బంది మలేరియా సిబ్బంది డ్రింకింగ్ వాటర్ సిబ్బంది జీవీఎంసీ ఎలక్ట్రికల్ లైట్స్ సిబ్బంది మరియు 35 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు మిత్రబృందం మొత్తం కలిపి సుమారు ఒక 500 మంది శ్రేయోభిలాషులకు ఆతిథ్యం ఆయన దగ్గర ఉండి మరి వడ్డించడం జరిగినది కార్యక్రమ%శీ% లో 35 వార్డు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బొచ్చ రామిరెడ్డి సెక్రెటరీ భక్తి మంగరాజు మహిళ నాయకురాలు కంటిపిల్లి వరలక్ష్మి చరకం మనమ్మ పితాని మునమ్మ లలిత పలువురు నాయకులు పాల్గొన్నారు.అలాగే ఈరోజు జరిగిన ఈ చక్కటి కార్యక్రమం అంతా కార్యక్రమానిర్వహకులు శ్రీ భక్తి మంగరాజు నిమ్మ శ్రీనివాసరెడ్డి అలుపున దుర్గారెడ్డి మన వంకాయల శ్రీనివాసరావు గుజ్జు సురేష్ రెడ్డి చరకం మనమ్మ ఈజీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

# పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీలు మృతి..



:గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామంలో శనివారం కురిసిన భారీ వర్ష ప్రభావానికి పిడుగుపాటుకు ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందారు.అన్నపర్రుకు చెందిన తన్నీరు నాగమ్మ,దేవరపల్లి సామ్రాజ్యం కూలి పనులకు వెళ్లి వర్షం పడటంతో తిరిగి ఇంటికి వస్తుండగా కొప్పర్రుబి అన్నపర్రు రహదారిలో చాకలి చెరువు వద్ద పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీస్ ,రెవెన్యూ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఇరు కుటుంబాలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

# గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ కు అభినందనలు తెలిపిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు



:గుంటూరు జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తమీమ్ అన్సారియా, గారిని శనివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ గుంటూరు జిల్లా కమిటీ , నగర కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు జిల్లా అభివృద్ధి కోసం జర్నలిస్టుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని యూనియన్ నాయకులు భరోసా ఇచ్చారు.కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ.. “మీడియా సమాజానికి అద్దం లాంటిది. గుంటూరు జిల్లా ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికా ప్రతినిధుల సహకారాన్ని ఆశిస్తున్నాను” అని అన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు ఎస్ ఎన్ మీరా, కే రాంబాబు, గుంటూరు నగర అధ్యక్ష కార్యదర్శులు కే వెంకయ్య, కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె రాజా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యుడు పర శ్యామ్, నగర ఉపాధ్యక్షులు ఏ. వీరభద్ర రావు బి. వెంకటేశ్వరరావు , కోశాధికారి సుభాని, సహాయ కార్యదర్శులు కే సుజి బాబు, జి అప్పారావు, కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, కోటి, పవన్ నాయుడు, మనీ, నాగ, సీనియర్ జర్నలిస్టులు దశరద రామిరెడ్డి, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాకు తొలి మహిళా కలెక్టర్‌గా కృతిక శుక్లా బాధ్యతల స్వీకరణ

## స్వాగతం పలికిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



..పల్నాడు జిల్లా నూతన కలెక్టర్‌గా కృతిక శుక్లా శనివారం (సెప్టెంబర్ 13, 2025) బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె జిల్లాకు తొలి మహిళా కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కృతిక శుక్లాను కలిసి స్వాగతం పలికారు.ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మొదటి మహిళా కలెక్టర్‌గా కృతిక శుక్లా నియామకం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులందరికీ ఎటువంటి ఆటంకం లేకుండా అందేలా చూడాలని కోరారు. అలాగే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా సానుకూలంగా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.పల్నాడు జిల్లా అభివృద్ధికి కృతిక శుక్లా నాయకత్వం కీలకంగా మారనుందని, ఆమె నియామకం జిల్లా ప్రజల్లో సానుకూల అంచనాలను రేకెత్తిస్తోందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు




:సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మండల కార్యదర్శి అబ్రహం డిమాండ్ చేశారు. శనివారం అమరచింత పట్టణంలో సిపిఐ మండల కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వాలు చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులు అని గుర్తు. గత ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చాక ఆ మాటే మరిచిపోయారని ఆరోపించారు. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూరియా కొరత పై వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. యూరియా కొడతాను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. యూరియా లేఖ రైతులు ఆగమవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండడం బాధాకరమన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తుందని ప్రజా వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా మాకు కమ్యూనిస్టులు మాత్రమే పోరాటం కాకుండా కలిసి వచ్చే శక్తులన్నీ కేంద్రంపై పోరాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గద్దె దిగితేనే ఈ దేశానికి రక్షణ ఉంటుందని ఆయన అన్నారు. సిపిఐ మండలంలోని సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిందని సమస్యల పరిష్కారం కోసం ప్రజలను జాగృతం చేసి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవీందర్ శ్యాంసుందర్ కుతుబ్ లక్ష్మీనారాయణ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# ఏపీ రెవెన్యూ అసోసియేషన్ డివిజన్ స్థాయి ఎన్నికలు ఏకగ్రీవం



:ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రేపల్లె రెవిన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు శనివారం జరిగాయిఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ , రేపల్లె రెవిన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు స్థానిక తహసీల్దార్ వారి కార్యాలయంలో ది. 13.09.25న ఘనంగా జరిగాయి ఈ ఎన్నికలకు పిట్టలవాణిపాలెం తహసీల్దార్ డి వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారిగా, ఎం ఆర్ ఐ కె. శ్రీనివాసరావు సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించినారు, సంఘం నియమనిబంధనలు మేరకు రేపల్లె రెవిన్యూ డివిజన్ యూనిట్ ఎన్నికలు జరిగాయిఅని ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు తెలియజేశారు రేపల్లె రెవిన్యూ డివిజన్ యూనిట్ రెవిన్యూ అసోసియేషన్ ఎంపికైన కమిటీ వివరములు ఆయన తెలియజేస్తూఅధ్యక్షులు కె.నెహ్రబాబు, తహసీల్దార్,సహాధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, ఎస్ ఎ,ఉపాధ్యక్షులు - జి ఎల్ ఎస్ ఆర్ ప్రసన్న, ఎస్ ఎ,, ఉపాధ్యక్షులు- ఎం. ప్రసాద్, ఎం ఆర్ ఐఉపాధ్యక్షులు- అన్నే,ఎం ఆర్ ఐసెక్రటరీ టి. చంద్రశేఖర్ ఎస్ ఎజాయింట్ సెక్రటరీ -ఈ. యస్వంత్ కింగ్స్, జె ఎ సీ ఎ జాయింట్ సెక్రటరీ - ఏ లోకనాధ్ హరికృష్ణ, జె ఏ సీ ఎ జాయింట్ సెక్రటరీ- ఎస్ కె. జాహిరా భాను, జె ఏకోశాధికారి పి.విజేంద్ర రావు, ఎస్ ఎఇ సి మెంబర్- కె. రవికుమార్ ఎం ఆర్ ఐఈ సీ మెంబెర్ - ఎం . శరత్ బాబు, జె ఏఇ సి మెంబర్ - ఎం. సాయి వెంకట్, టైపిస్టడి సి కౌన్సిల్- ఎన్. సత్యనారాయణ, డి టిడి సి కౌన్సిల్- యస్. శ్రీనివాసరావు, డి టిఏకగ్రీవంగా ఎంపిక కాబడ్డారు ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులు చేత ఎన్నికల అధికారి సంఘ బైలా ప్రకారం ప్రమాణం చేయించి వారికీ ఎన్నకైనా ఉత్తర్యులు అందచేసారుఅనంతరం ఎన్నికైన కమిటీ సభ్యులు అందరిని బాపట్ల జిల్లా అధ్యక్షులు సి.హెచ్. సురేష్ బాబు శుభాకాంక్షలు తెలిపి రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఓంకార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు టీ. నిరంజన్ మరియు జిల్లా కమిటీ సభ్యులు, వి ఆర్ ఓ లు, వి ఆర్ ఎలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ రేపల్లె లో బైకుల వేలం

:రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను ఈనెల 16వ తేదీ బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్సి నెంబర్ 13/20252 అనుసరించి 27 జూన్ 2025 ప్రకారం వేల వేయుటకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలియజేశారు తాళం వేసేందుకు బజాజ్ పల్సర్ , హొండా యాక్టివా వాహనాలు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనగలరాన్నారు

# జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ నాయక్



గాంధారి:హైదరాబాదులో నిర్వహించిన తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహ సమావేశాన్ని నిర్వహించారుజాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ ను కలిసిన సర్దార్ నాయక్ తెలంగాణ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారుజాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ అలాగే రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో గాంధీ భవన్ లో కార్యనిర్వహక సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్ పాల్గొన్నారువివిధ అంశాలపై చర్చించారు ఓటు చోరి , జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, %ౕజ% యాప్‌తో, సోషల్ మీడియా జిల్లా 7 నెలల నివేదిక ఇంచార్జ్ మరియు అధ్యక్షుడు సమర్పించాలి స్థానిక నాయకుల నాయకత్వానికి 20% సీట్ల కేటాయింపు తీర్మానించారు

# బార్ల లైసెన్స్ పొందేందుకు ఈనెల 17వ తేదీ వరకు గడువు పొడిగింపు




:ఏపీలో మూడోసారి బార్ల లైసెన్స్ గడువు ప్రభుత్వం పెంచినట్లు రేపల్లె ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూమరోసారి బార్ల లైసెన్స్ దరఖాస్తులకు అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు సెప్టెంబర్ 17న సాయంత్రం 6 గంటల వరకు గడువు.. 18న లాటరీ విధానంలో లైసెన్సులు మంజూరు.. ఏపీలో 840 అన్‌రిజర్వ్, 84 గీత కార్మికులకు బార్ల కేటాయింపు.. ఇంకా మిగిలిన 432 బార్లకు రీ-నోటిఫికేషన్ జారీ.. ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎక్సైజ్ శాఖ. ఒక్కో షాపుకు కనీసం నాలుగు దరఖాస్తులు రావాల్సి ఉందని తెలియజేశారు .

# అమరచింతలో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



అమరచింత మండలంలోని పలు గ్రామాలకు చెందిన 12 బాధితులకు శనివారం అమరచింత పట్టణంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని కిష్టం పల్లి పామిరెడ్డి పల్లి, కొంకని వానిపల్లి, ధర్మ పురం, గ్రామాలకు చెందిన బాధితులు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి బాధితులకు నాలుగు లక్షల 25వేల రూపాయలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బాధితులకు మండల అధ్యక్షులు కేజీ మహేందర్రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పోసిరి గారి విష్ణు మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ చెక్కులను అందజేశారు

# ఫలించిన మంత్రి వాకిటి శ్రీహరి కృషి



: మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో భూములు కోల్పోతున్నటువంటి రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ శనివారం హైదరాబాద్ సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాలివాకిటి శ్రీహరి, నారాయణపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు పర్నిక రెడ్డి గార్లు కలిసి విజ్ఞప్తి చేశారు.స్పందించిన సీఎం మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో మక్తల్, నారాయణ పేట నియోజకవర్గాల్లో భూములు కోల్పోతున్నటువంటి రైతులు సంతోష పడేలా సరైన నష్టపరిహారం ఇప్పిస్తామని సీఎం గారు అన్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మమ్మల్ని,మా ప్రాంతాన్ని, మా ప్రాంత రైతులను దృష్టిలో పెట్టుకొని ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇస్తానని తెలియజేసిన మన ప్రియతమ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల తరఫున, మక్తల్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అప్పుడైనా,ఇప్పుడైనా, పేదోడి గురించి గానీ రైతుల గురించి గానీ ఆలోచించేది ఈ భారత దేశంలో ఏ పార్టీ అయినా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.

# సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 36 వార్డ్

పరిధిలో గల శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయానికి

వెళ్లే ఘాట్ రోడ్డు వద్ద స్ట్రీట్ లైట్లు కొరకు శంకుస్థాపన కార్యక్రమం



: వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు 36 వార్డ్ పరిధిలో శ్రీసత్యనారాయణ స్వామి గుడి ఘాట్ రోడ్లో లైట్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఘాట్ రోడ్ లో 16.80 లక్షలతో ఫోల్స్, లైట్ లు ఏర్పాటు సత్యనారాయణ స్వామి దేవాలయం విశాఖపట్నంలో ముఖ్యమైన దేవాలయం, ఎక్కువమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు దేవాలయానికి వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాము ఘాట్ రోడ్లో లైటింగ్ ఏర్పాటు, మిగిలిన సదుపాయాలు కల్పించి దేవాలయం రూపురేఖలు త్వరలో మారుస్తాము భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాము ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో వెనకాడే ప్రసక్తే లేదు గతంలో కమ్యూనిటీ హాల్స్ సచివాలయాలకు కేటాయించారు అవసరమైన చోట నూతన కమిటీ హాల్స్ నిర్మిస్తాము నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, గ్రామాలకు ఆర్చులు రెండు, మూడు నెలల్లో సమకూరుస్తాము ఇప్పటికే అన్ని పనులకు టెండర్లు పూర్తయినాయి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తాము కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరిజోన్స్, జనసేన నాయకులు మాసిపోగురాజు, ఆలయ ఈవో టి. రాజగోపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆవిర్భించిన

12ఏళ్ల తర్వాత ఫోటోగ్రాఫర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో మొదటి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్.



( :తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెంకట్ రెడ్డి , మరియు రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ నేతృత్వంలో రేవంత్ రెడ్డి వారి నివాసంలో కలిసి రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారురాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కెమెరాల పైన విధిస్తున్న 18 వలన ఫోటోగ్రాఫర్స్ పై స్థోమతకు మించిన భారం పడుతుందని అది రీయింబర్స్మెంట్ రూపంలో తిరిగి ఇప్పించాలని కోరడం జరిగిందిఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. హైదరాబాద్ పట్టణంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఫోటో భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరిగిందిఅర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారుఅనంతరం హైదరాబాద్ లో నిర్వహిస్తున్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు,అధ్యక్షులు %ాఖ%.హుసేన్ గారు,కోశాధికారి మాధవరెడ్డి రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు గారు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి గారు మరియు వైస్ ప్రెసిడెంట్ వీరేశ్ గారు మరియు రాష్ట్ర శేఖర్ గౌడ్ గారు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆవిర్భించిన

12ఏళ్ల తర్వాత ఫోటోగ్రాఫర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో మొదటి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్.

తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెంకట్ రెడ్డి , మరియు రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ నేతృత్వంలో రేవంత్ రెడ్డి వారి నివాసంలో కలిసి రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారురాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కెమెరాల పైన విధిస్తున్న 18 లన ఫోటోగ్రాఫర్స్ పై స్థోమతకు మించిన భారం పడుతుందని అది రీయింబర్స్మెంట్ రూపంలో తిరిగి ఇప్పించాలని కోరడం జరిగిందిఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. హైదరాబాద్ పట్టణంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఫోటో భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరిగిందిఅర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారుఅనంతరం హైదరాబాద్ లో నిర్వహిస్తున్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు,అధ్యక్షులు హుసేన్ గారు,కోశాధికారి మాధవరెడ్డి రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు గారు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి గారు మరియు వైస్ ప్రెసిడెంట్ వీరేశ్ గారు మరియు రాష్ట్ర శేఖర్ గౌడ్ గారు పాల్గొన్నారు

# రాజభద్రయ్య కు కార్పొరేషన్ పదవి ఖాయం

హామీ ఇచ్చిన టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్యకు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవికి అన్ని విదాల అర్హుడని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శనివారం హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా రాజభద్రయ్య టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు పూల బోకే అందించి,శాలువాతో సత్కరించి,తన బయోడాటాను అందించారు.ఈ సందర్బంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు సహకరించాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఈ సందర్బంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేసిన రాజభద్రయ్య పేరు అదీష్టానం దృష్టిలో ఉందని, ఆయన పేరును సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లి రాజభద్రయ్య కు తప్పకుండ నామినేటెడ్ పదవి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంచాల దామోదర్, బొడ్డు ప్రసాద్, విష్ణు,యాకస్వామి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడబిడ్డల, ఆత్మగౌరవానికి ప్రతీక, బొడ్డెమ్మ, బతుకమ్మ.

వాడవాడల్లో బొడ్డెమ్మ పండుగ



- చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలలో వాడవాడలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా బాలికలు, అమ్మాయిలు, శనివారం ఘనంగా నిర్వహించారు,తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది బతుకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకునే పండుగే బొడ్డెమ్మ, తెలంగాణ ప్రాంతంలో కనిపించే



ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతంలోని గోచరించడం ఒక ప్రత్యేకత బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కోలుస్తారు భాద్రపద శుద్ధ సప్తమి రోజు నుండి అమావాస్య వరకు 9 రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటారు ఈ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీ నుండి శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి చెక్క పీట పైన పుట్టమన్ను అలాగే చెరువులో తీసుకువచ్చిన మట్టితో ఐదు సోపానాల వరకు వలయకారముగా పేర్చి, ఇంటి ముందుఎర్ర మన్ను తోఅలికి బియ్యపు పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి ఆపైన గౌరమ్మను పెట్టి పువ్వులు ఉంచి పూజ చేస్తారు సాయంత్రం వేళలో ఇంటిముందు లేక దేవాలయాల్లో పెళ్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మను ఆటపాటలతో ఆడుకుంటారు బతుకమ్మ పాటల వల్లే ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ వలయాకారముగా తిరుగుతూ లయబద్ధంగా పాడుతూ ఆనందో ఉత్సవాలతో గడుపుతారు బొడ్డెమ్మ బొడ్డెమ్మ,,, కోల్ బిడ్డలఎందరేకోల్ ఎందరే,,,,,కోల్, అంటూ పాడుతారు 9 రోజులు బొడ్డెమ్మ ఆటలను ఆడి యధావిధిగా చెరువులో నిమజ్జనం చేస్తారు, ఆ తర్వాత బతుకమ్మను పేర్చుతారు ఈ బతుకమ్మ వేడుకలను పెండ్లి అయినా మహిళలు జోరుగా సంబరంబుగా జరుపుకుంటూ ఉండగా బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపుకోవడానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాడన్నది గ్రామీణ ప్రాగాడ విశ్వాసం,

# తెలంగాణ రైతాంగ సహాయదా పోరాటంతోనే సాధ్యమైంది

కర్రె బిక్షపతి నేదునూరి జ్యోతి



తెలంగాణలో హైదరాబాద్ నిజాం అమానుషమైన నియంతృత్వ ఫ్యుడల్ విధానాలు అవలంబిస్తూ, ప్రజలను తీవ్రంగా నిర్బంధిస్తూ స్త్రీలకూ రక్షణ లేకుండా వెట్టి చాకిరి కొనసాగిస్తూ ప్రజల్ని నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్న నిజాం తాబేదారులను దొరల గుండాలను మట్టి కరిపించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాలుగువేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూమిని పంచి, నాలుగు వేల అమరవీరులను అందించిన విప్లవ వీర చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ అని కర్రే బిక్షపతి హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శినేదునూరి జ్యోతి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తెలిపారు.శనివారం రోజున హసన్పర్తి మండల కేంద్రంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా హాజరైన కర్రే బిక్షపతి, నేదునూరి జ్యోతి మాట్లాడుతూ రజాకార్ గుండాలను, నిజాం సాయుధ దళాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభ పిలుపుతో రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుమ్ మైనోద్దీన్ సాయుధ ప్రతిఘటనకు పిలుపునివ్వడం జరిగిందన్నారు.జాగిరిదారులు భూస్వాములు వ్యవసాయ కార్మికులపై రైతులపై స్త్రీలపై



తిరగబడ్డ ప్రజలపై లాఠీ తూటాలు కురిపిస్తుంటే మట్టి మనుషులకు చైతన్య అందించి బంధుగు లు పట్టించి దొరల పెత్తనాన్ని నైజాం సైన్యాన్ని భారత సైన్యాలను మట్టికరిపించిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాట విప్లవ వీరులు అందించిన రక్త చరిత్ర తెలంగాణ విముక్తికి కారణమన్నారు. ఈ ప్రాంతంలో తోకల కొమురరెడ్డి, పాడి మల్లారెడ్డి, పాడి చంద్రారెడ్డి గంగిల్ల లింగారెడ్డి, రేణికుంట్ల ఐలయ్య పురేడి మల్లయ్య వీరు పేద ప్రజల విముక్తి కోసం కుటుంబాలను త్యాగం చేసి అమరాత్వం పొందిన వీరులని కొనియాడారు, వీరి స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ రాజ్యాంగ రక్షణ లౌకిక వ్యవస్థ సామాజిక న్యాయం కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఆదిరి శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్ర ను వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడాన్ని తిప్పికొట్టి సాయిధ పోరాట చరిత్ర ను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ సీనియర్ నాయకులు భారత్ బచావో నాయకులు దొమ్మటి ప్రవీణ్ కుమార్,షేక్ బాబు, రేణిగుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, గోపరాజు భద్రయ్య,బందెల తిరుపతి, వడ్లూరి సుధాకర్ ముజీగా అజయ్ లక్ష్మయ్య, క్షరాశాల, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక ట్రాక్టర్ బోల్తా..

- ప్రాణాలతో బయటపడ్డ కూలీలు



శంకరపట్నం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో సిమెంట్ ఇటుకలు రవాణా చేస్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. శనివారం మానకొండూరు మండలం కొండపల్కల గ్రామానికి చెందిన సిమెంట్ ఇటుకల లోడ్ ట్రాక్టర్ ధర్మారం గ్రామంలో ఓ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తరలిస్తున్న క్రమంలో ధర్మారం చేరుకోగానే ఇటీవల కురిసిన వర్షాలకు దారి కుంగిపోయి ట్రాక్టర్ పంట పొలంలో బోల్తా పడింది. ప్రమాదాన్ని గ్రహించిన ట్రాక్టర్లో కూర్చున్న ఇద్దరు కూలీలు చాకచక్యంగా వ్యవహరించి బయటకు దూకి ప్రాణాలు రక్షించుకున్నారు. స్థానికులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని చూడగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి..

ఈ నెల 15న మండలంలో అమరవీరుల వర్ధంతి వేడుకలు..

హాజరుకానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..

విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి...



:- సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి,చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్థామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

# మల్లికార్జున ఆలయానికి విరాళాలు ఇచ్చిన బి ఆర్ ఎస్ నాయకుడు



చేవెళ్ల న్యూస్ :చేవెళ్ల మండల పరిధిలోని రేగడిగానాపూర్ గ్రామంలో నిర్మిస్తున్నటువంటి మల్లికార్జున స్వామి ఆలయానికి గొల్లపల్లి గ్రామానికి చెందినటువంటి బి ఆర్ ఎస్ యువ నాయకుడు విగ్నేష్ గౌడ్ తన వంతుకు 51,000/రూపాయలు గుడినిర్మాణానికి తనవంతుకు సహాయం చేసినందుకు రేగడిగానాపూర్ కురుమ సంఘం తరుపున గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# కిట్స్ వరంగల్ ఫ్యాకల్టీ కోసం జెన్ వి సొల్యూషన్స్ ఇండస్ట్రియల్ విజిట్



: హైదరాబాద్‌కు కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్(కిట్స్ డబ్ల్యు) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నెట్‌వర్క్డ్- సిఎస్ఎన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12, 2025న ఫ్యాకల్టీ కోసం ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహి ంచింది. హైదరాబాద్‌లో ఉన్న జెన్ వి సొల్యూషన్స్ పరిశ్రమను విజయవంతంగా సందర్శించిన 23 మంది కిట్స్ కళాశాల ఫ్యాకల్టీ పాల్గొన్నారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, మరియు అదనపుకార్యదర్శిహుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, విద్యార్థులు మరియు అధ్యాపకులకు ప్రయోజనం చేకూర్చేలా పారిశ్రామిక సందర్శనను విజయవంతంగానిర్వహించినందుకు సిఎస్ఎన్ విభాగాన్ని అభినందించారు ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జెన్ వి సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటస్వామి మాట్లాడుతూ, విద్యా మరియు పరిశ్రమ సహకారం, కన్సల్టెన్సీ అవకాశాలను అన్వేషించడం,అధ్యాపక నైపుణ్యాలను పెంపొందించడం, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందించడం మరియు ప్లేస్‌మెంట్ సహాయం కోరడం వంటి లక్ష్యాలు ఉన్నాయని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం ఫలితంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు అత్యాధునిక సాంకేతికతలు మరియు పరిశ్రమ పద్ధతులకు బలోపేతం చేయడం మరియు కృత్రిమ మేధ ఏ ఎల్ ఆధారిత సాంకేతిక పరిష్కారాలలో పరిశోధన మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోహైదరాబాద్‌లోని జెన్ వి సొల్యూషన్స్‌కు చెందిన సిఇఒ సుజాత కరుకూరి, సిఎస్ఎన్ విభాగాధిపతి మరియు ప్రొఫెసర్ డాక్టర్ వి శంకర్, సిఎస్ఎన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వొడితల స్వాతి మరియు సిఎస్ఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లకు అమెరికా ప్రతిపాదన




న్యూయార్క్ : రష్యన్ చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు, జి 7 దేశాలు అంగీకరించినట్లు తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.

## రైతు ప్రభుత్వం అంటూ రైతులను ముంచుతున్నారు



**హైదరాబాద్, :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు యూరియా కోసం విపరీతమైన ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. "వరి పొట్ట దశలో ఉంది. వారం రోజుల్లో యూరియా రాకపోతే రైతుల దిగుబడి తీవ్రంగా పడిపోతుంది. రైతు ప్రభుత్వం అంటూనే రైతులను ముంచుతున్నారు" అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. "రేవంత్ రెడ్డి మాటలు బుడ్డ ర్ ఖాన్ మాటల్లా ఉన్నాయి. అబద్ధపు హామీలే తప్ప రైతులకు ఎలాంటి సహాయం చేయడం లేదు. కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపించాలన్న ఆలోచన తప్ప రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ఆయన విమర్శలు చేశారు. "రెండు లక్షల 20 వేల కోట్ల అప్పులు చేసి రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా పూడ్చలేదు. నాలుగు లక్షల కోట్లతో ఎక్కడైనా ఒక్క ప్రాజెక్ట్ కట్టావా? ఒక బ్రిడ్జ్ అయినా కట్టావా?" అని ప్రశ్నించారు. రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని, లేకుంటే రైతులతో పాటు మహిళలను తీసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. "కబర్దార్ ఇక మౌనంగా ఉండం" అని ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 2026 నాటికి రెడీ.. భోగాపురం ఎయిర్‌పోర్టుపై శుభవార్త చెప్పిన కేంద్ర మంత్రి..!



**అమరావతి,:** భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 86 శాతం పూర్తయిందన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. టెర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డ పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు. కాగా.. రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలి దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

## చర్లపల్లి ఘటనపై మంత్రి కీలక నిర్ణయం



**హైదరాబాద్, :** హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటుచేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టుకున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కనుమరుగు కానున్న ఈశాన్య రుతుపవనాలు?!



అనూహ్యం.. అసాధారణం.. ఆశ్చర్యం.. నైరుతి రుతుపవనాలు 'సంప్రదాయ' గతి తప్పాయి. వాతావరణ మార్పు, భూతాపం నేపథ్యంలో అవి దారి తప్పి ఆధునిక 'పోకడ' పోతున్నాయి. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల నడక కొద్దిగా మారింది. భవిష్యత్తులో ఇదే నడత కొనసాగితే మన దేశానికి ముప్పు తప్పదు!!. ఈ నెల తొలి వారంలో భారత వాతావరణ విభాగానికి చెందిన ఓ ఉపగ్రహం తీసిన ఛాయాచిత్రం రుతుపవన గమనంపై వాతావరణ నిపుణుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. హిమాలయ పర్వత శ్రేణుల వరకు వెళ్లి.. గోడకు కొట్టిన బంతిలా వెనక్కు రావాల్సిన రుతుపవనాలు కొంత కట్టు తప్పి టిబెట్ పీఠభూమి ప్రాంతంలోకి ప్రవేశించాయి. హిమాలయాలకు ఆవల ఉండే టిబెట్ పీఠభూమిలో అవపాతం తక్కువ. అందుకే ఈ ప్రదేశం ఎప్పుడూ పొడిగా కనిపిస్తుంది. శీతాకాలంలో హిమపాతం, వసంత రుతువులో పశ్చిమ అలజడుల వల్ల కొద్దిపాటి వర్షపాతం మాత్రమే అక్కడ నమోదవుతాయి. అలాంటి శుష్క టిబెట్ ప్రాంతంలో నైరుతి తేమ గాలులు తాజాగా వానలు కురిపించాయి. నైరుతి రుతుపవనాల తేమగాలులు హిమాలయాల హద్దును దాటేసి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ మీదుగా టిబెట్ ప్రాంతంలోకి ప్రవేశించినట్టు ఉపగ్రహ చిత్రం స్పష్టంగా చూపుతోందని వాడియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన గ్లేసియాలజిస్ట్ మనీష్ మెహతా చెప్పారు.

### ఇండియాకు ప్రత్యేక వరం.. రుతుపవనాలు!

వేసవిలో సముద్ర జలాలు వేడెక్కి నీరు ఆవిరై బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి బయలుదేరే తేమగాలులు నైరుతి రుతుపవనాల రూపంలో భారతదేశమంతటా విస్తరించి జూన్–సెప్టెంబరు నెలల్లో వర్షాలు కురిపిస్తాయి. వాటి ప్రయాణం ఉత్తరానికి వచ్చేటప్పటికి ఎదురుగా హిమాలయ పర్వత శ్రేణులు ఎత్తుగా, పెట్టని కోటలా అడ్డు నిలుస్తాయి. ఎత్తైన హిమాలయాలను దాటుకుని ముందుకు వెళ్లలేక నైరుతి రుతుపవనాలు తిరోగమిస్తాయి. తమలో మిగిలివుండే తేమతో హిమాలయ పర్వత శ్రేణుల నుంచి అవి వెనక్కు మరలుతాయి. తిరుగుపయనంలో ఈశాన్య రుతుపవనాల పేరిట అక్టోబరు, నవంబరు నెలల్లో వర్షిస్తూ మళ్లీ సముద్రం బాట పడతాయి. ప్రయాణంలో వర్షిస్తూ తేమను కోల్పోతూ ఉంటాయి కనుక... నైరుతితో పోలిస్తే మనకు ఈశాన్య రుతుపవనాల వర్షపాతం తక్కువ. రుతుపవన ప్రక్రియ భారతదేశానికి ప్రత్యేకం. దేశంలో సాగునీరు, తాగునీటికి రుతుపవనాలే ఆధారం. భూతాపం, వాతావరణ మార్పు, పశ్చిమ అలజడులు/కల్లోలాలుగా పిలిచే వాతావరణ ప్రక్రియల వల్ల నైరుతి రుతుపవనాలు టిబెట్ వైపు వెళ్లి ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఎత్తు తక్కువ ఉండే దారుల గుండా నైరుతి తేమ గాలులు టిబెట్లోకి ప్రవేశించి ఉండొచ్చని అంటున్నారు. అయితే.. నైరుతి రుతుపవనాలు మున్ముందు ఇలాగే టిబెట్ చేరుతూ అక్కడ తరచూ వర్షాలు కురిపించడం ఆరంభిస్తే... హిమనీనదాల (గ్లేసియర్స్)లోని మంచు కరుగుదలలో, నదీ ప్రవాహాల తీరుతెన్నుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. నైరుతి కాస్తా తుర్రుమని టిబెట్ పారిపోతే మనకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. భారతదేశంలో వర్షపాతం తగ్గుతుంది. వ్యవసాయం, ఆర్థిక రంగాలపై ప్రభావం పడుతుంది.

తాగునీటికి కటకట తప్పదు. రుతుపవనాలనే నమ్ముకుని బతుకుతున్న దేశం మనది. ఏదో ఒక సీజన్లో రుతుపవనాలు ముఖం చాటేసినా తర్వాత సంవత్సరంలోనైనా మంచి వానలు పడకపోతాయా అని ఆశగా ఎదురుచూస్తారు రైతన్నలు. నైరుతి రుతుపవనాలు భౌగోళికంగా 'హిమాలయ కంచె' దూకి ప్రతి సీజన్లోనూ ఆవలి టిబెట్ వైపునకు పూర్తిగా మరలిపోయేట్టయితే... అవి ఇక తిరిగి వెనక్కు రావు! అప్పుడిక ఈశాన్య రుతుపవనాలు అనేవే ఉండవు!! ఒకవేళ కొంత భాగం తిరిగొచ్చినా ఆ తేమలేని, బలహీన పవనాలతో కురిసే వర్షాలు, కలిగే ప్రయోజనం నామమాత్రమే. భయపెట్టాలని కాదు గానీ... ఆ దుస్థితి రాకూడదనే ఆశిద్దాం. వాతావరణ మార్పు ప్రభావంతో ఎన్నో వింతలు చూస్తున్నాం. నిరుడు కురిసిన వర్షాలకు సహారా ఎడారి ఇసుక తిన్నెలు సరస్సులను తలపించిన సంగతి మరచిపోతే ఎలా?!

# రష్యాపై ఆంక్షల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న అమాడెయా

### భలే మంచి చౌక బేరము
### రూ.3 వేల కోట్ల పడవ
### రూ.1,000 కోట్లకే అమ్మకానికి
### పెట్టిన అమెరికా ప్రభుత్వం



అమాడెయా.. ఓ భారీ విలాసవంతమైన పడవ. దీనిని అమెరికా ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. వాస్తవ ధర సుమారు రూ.3 వేల కోట్లు కాగా, అనేక కారణాలతో దీనిని సుమారు రూ.వెయ్యి కోట్లకే ఇవ్వాలనుకుంటోంది. రష్యాకు చెందిన చమురు వ్యాపారి, అపర కుబేరుడు సులేమాన్ కెరిమోవ్ మోజుపడి తయారు చేయించుకున్న పడవ ఇది. 2017లో నిర్మించిన ఈ పడవలో 6 డెక్కులున్నాయి. ఆధునిక వసతులతో కూడిన ఎనిమిది భారీ గదులు, జిమ్, సినిమా థియేటర్, లాబ్‌స్టర్ ట్యాంక్, పియానో రూం, స్విమ్మింగ్ పూల్, అత్యాధునిక మసాజ్ సెంటర్‌తోపాటు హెలిప్యాడ్ కూడా అమాడెయాలో ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టిన వేళ ఆ దేశంపై అమెరికా మిత్రుదేశాలు తీవ్ర ఆంక్షలు విధించాయి. తమ దేశాల్లోని రష్యా ప్రభుత్వ, బడా పారిశ్రామిక వేత్తలు, వ్యాపార ప్రముఖుల వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకుంటోంది. ఇలా స్వాధీనం చేసుకున్న ఆస్తుల్ని అమ్మేసి, ఆ డబ్బును ఉక్రెయిన్‌కు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందులో భాగంగానే అమెరికా ప్రభుత్వం క్లెప్టోక్యాప్చర్ టాస్క్‌ఫోర్స్‌ను 2022లో ఏర్పాటు చేసింది. ఈ విషయం తెలిసిన రష్యా చమురు వ్యాపారి సులేమాన్ కెరిమోవ్ తన అమాడెయా అనే భారీ పడవను సుదూరంగా ఉన్న ఫిజీలోని మారుమూల దీవిలో దాచి ఉంచాడు. అమెరికా నిఘా సంస్థలు, క్లెప్టో క్యాప్చర్ టాస్క్‌ఫోర్స్ దీని జాడను కనిపెట్టాయి. ఫిజీ నుంచి దీనిని అమెరికాకు తీసుకువచ్చాయి. ఇది సుమారు మూడేళ్ల క్రితం ఘటన. అప్పటి నుంచి అమాడెయా శాన్‌డియాగో తీరంలో ఉంది. ఫిజీ నుంచి తరలింపు, నిర్వహణ తదితరాలకే అమెరికా ప్రభుత్వం దీనిపై 3.2 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టింది. స్వాధీనం చేసుకున్న సమయంలో దీని విలువను సుమారు రూ.2,000 కోట్లుగా నిర్ధారించారు. అయితే, ప్రస్తుత విలువ రూ.700 కోట్ల నుంచి రూ.వెయ్యి కోట్ల వరకు ఉన్నట్లు నిపుణులు మదింపు చేశారు. ప్రపంచంలోని 50 మంది నుంచి 100 మంది వరకు ఉన్న అత్యంత ధనవంతులకే ఇలాంటి బోట్‌ను కొనగలిగే సత్తా ఉందని అంచనా వేశారు.

### న్యాయ వివాదం..

అమాడెయా వాస్తవ యజమాని ఎవరనే విషయమై మూడేళ్లుగా న్యాయపోరాటం సాగుతోంది. ఇది తమదేనంటూ అసలు యజమాని, రష్యా బిలియనీర్ అయిన సులేమాన్ కెరిమోవ్‌తోపాటు రష్యా ఇంధున సంస్థ రోస్‌నెఫ్ట్ మాజీ అధికారి ఎడ్వర్డ్ ఖుదైనటోవ్, మిల్లిమారిన్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ న్యూయార్క్ కోర్టులో పిటిషన్లు వేశాయి. అయితే, కెరిమోవ్ అమెరికా ఆంక్షలును ఉల్లంఘించినందుకు ఈ పడవ యాజమాన్య హక్కులు అమెరికాకే ఉంటాయని 2023 మార్చిలో న్యూయార్క్ సర్క్యూట్ కోర్టు జడ్జి డేల్ హో ప్రకటించారు. దీంతో, అమెరికా ప్రభుత్వం ఇటీవల దీనిని వేలానికి పెట్టింది. వేలం పాటలో పాల్గొనే వారు కోటి డాలర్లను డిపాజిట్‌గా చెల్లించాల్సి ఉయిటుంది. కాగా, క్లెప్టోక్యాప్చర్ టాస్క్ ఫోర్స్ ద్వారా స్వాధీనం చేసుకున్న అమాడెయా వంటి అనేక పడవలు, విమానాలు, విలాసవంతమైన ఆస్తుల్లో చాలావరకు ప్రస్తుతం న్యాయపోరాటాన్ని ఎదుర్కొంటున్నాయి. ఎడ్వర్డ్ ఖుదైనటోవ్ మాత్రం అమెరికా అన్యాయంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. న్యూయార్క్ సర్క్యూట్ కోర్టు తీర్పుపై అప్పీల్ చేశామని, నవంబర్‌లో తీర్పు వచ్చే అవకాశముందని చెబుతున్నారు. తీర్పు తమకు అనుకూలమైతే అమాడెయా పూర్తి విలువను అమెరికా ప్రభుత్వం చెల్లించక తప్పదని స్పష్టం చేస్తున్నారు.

# విద్వేషాలను పెంచే హత్య




ఆయనేమీ అమెరికా ప్రభుత్వంలో కీలక పదవి నిర్వహిస్తున్నవాడు కాదు. కనీసం రాజకీయ నాయకుడు కూడా కాదు. కానీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సైద్ధాంతిక ఉపకరణాలు అందిస్తున్నవారిలో... 'అమెరికాను మళ్లీ మహోత్కృష్టంగా మారుద్దాం' (మాగా) ఉద్యమానికి తోడ్పడుతున్నవారిలో అతి ముఖ్యుడు. మూడు పదుల వయసు లోని మితవాద క్రియాశీల కార్యకర్త చార్లీ కిర్క్‌ను యూటా వ్యాలీ విశ్వవిద్యాలయంలో బుధవారం దుండగుడు కాల్చి చంపిన వైనం ఇప్పుడు అమెరికాను ఊపిరాడకుండా చేస్తోంది. ప్రముఖులను, ఉన్న పదవుల్లోని వారినీ భౌతికంగా నిర్మూలించాలని చూసే సంస్కృతి అమెరికాకు కొత్తగాదు. కానీ ఈమధ్య అది పెరిగింది. ట్రంప్ ఎన్నికల ప్రచార సభల్లో ఆయనపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. మిన్నెసోటా ప్రతినిధుల సభ స్పీకర్ ఎమెరిటా మెలిసానూ, ఆమె భర్తనూ ఇటీవలే కాల్చి చంపారు. అమెరికాలో తుపాకుల పరిశ్రమ పలుకుబడి అధికం. తుపాకి సంస్కృతిని రద్దుచేయటం మాట అటుంచి, కనీసం పరిమితులు విధించాలని చూసినా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. తుపాకి కలిగివుండటం పౌరుల హక్కని, దాన్ని రద్దు చేయటమంటే జీవించే హక్కును కాలరాయటమేనని వాదిస్తారు. రిపబ్లికన్ పార్టీలో ఇలాంటివారు ఎక్కువున్నా, డెమాక్రటిక్ పార్టీలో కూడా తక్కువేం లేరు. కిర్క్ తుపాకులకు అనుకూలం. దానిపై ఒక విద్యార్థి ప్రశ్నకు జవాబు చెబుతుండగానే ఆయన హత్యకు గురయ్యారు. అమెరికాలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా అసహనం పెరిగింది. ఒక అంశంపై వాదం, ప్రతివాదం సంస్కృతి కనుమరుగవుతోంది. వినాలన్న యోచన లేదు. ఉన్నా వాదనకు జవాబు చెప్పలేక, అతనికి/ఆమెకు దురుద్దేశాలు అంటగట్టడం, అభాండాలేయటం, దౌర్జన్యానికి దిగటం పెరిగింది. ఏకీభవించకున్నా ఆ వాదనను గౌరవించాలన్న స్పృహ కొరవడింది. ఒక విశ్వాసాన్ని కలిగివున్న వ్యక్తిని హతమార్చినంత మాత్రాన ఆ విశ్వాసాన్ని నిర్మూలించటం అసాధ్యం. కానీ దురదృష్టవశాత్తూ దీన్ని నమ్ముకునే ధోరణి ప్రబలుతోంది. కిర్క్ డ్రాపౌట్ అన్న మాటేగానీ అసాధారణ ప్రతిభావంతుడు. కేవలం 18 యేళ్ల వయసులోనే 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' సంస్థ నెలకొల్పి తన మితవాద భావాలను బలంగా చెప్పగలిగే



ఉపన్యాసకుడిగా రూపొందాడు. ఖజానా బాధ్యతాయుత నిర్వహణ, స్వేచ్ఛాయుత మార్కెట్లు, పరిమిత పాలనా వ్యవస్థ తదితర అంశాలపై విద్యాసంస్థల్లో ఉపన్యాసాలిచ్చాడు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడే 22 ఏళ్ల వయసులో 'మాగా' ఉద్యమానికి అంకితమై పనిచేశాడు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఓటర్లుగా నమోదై రిపబ్లికన్లకు ఓటేయటం వెనక కిర్క్ కృషిని గురించి చెబుతారు. అరిజోనా వంటి డెమాక్రటిక్ ప్రభావిత ప్రాంతం రిపబ్లికన్ల వైపు మొగ్గటంలో అతనిపాత్ర ప్రధానమైనది. మహిళలు, గర్భస్రావాలు, ట్రాన్స్‌జెండర్లు తదితర అంశాల్లోఅతని వైఖరిని చాలామంది జీర్ణించుకోలేరు. జాతి, మత, వర్ణ, లింగ వివక్షను నిషేధించే 1964 నాటి పౌర హక్కుల చట్టం పెద్ద తప్పిదమని కిర్క్ భావన. భారతీయులకు కిర్క్ తీవ్ర వ్యతిరేకి. 'శ్వేత జాతీయులకు ఉద్యోగాలు రావాలి... మీరంతా ఖాళీ చేసి పొండి' అని పిలుపునిచ్చాడు. తన భావాలపై ప్రశ్నించవచ్చంటూ కాలేజీలు, వర్సిటీల సందర్శన మొదలు పెట్టాడు. ఆ భావాలను పూర్వపక్షం చేస్తే అతని వాదన బలహీనపడుతుంది. కానీ భౌతిక దాడికి దిగటం వల్ల కిర్క్ భావాల బలం పెరుగుతుంది. ఈ మరణం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో సామాజిక మాధ్యమాల్లోని వ్యాఖ్యలే చెబుతాయి. 'మనది యుద్ధం. కిర్క్ నేలకొరిగిన యుద్ధ వీరుడు. వ్యక్తిగత భేదాలు పక్కనబెట్టి ఒక్కటై పోరాడాలి' అని మితవాద వ్యూహకర్త స్టీవ్ బేనన్ పిలుపునిచ్చారు. 'మనల్ని ప్రశాంతంగా బతకనీయకపోతే మనకున్న ప్రత్యామ్నాయాలు రెండే– పోరాడటం లేదా మరణించటం' అని ఎలాన్ మస్క్ అన్నారు. 'వామపక్షవాదులారా... మనం సంభాషించుకుందాం లేదా యుద్ధానికి దిగుదాం. మీ నుంచి మరో బుల్లెట్ బయటికొస్తే ఇక ఆఎంపిక మిగలదు' అని నటుడు జేమ్స్ వుడ్స్ హెచ్చరించారు. ఏదేమైనా ఈ వాతావరణంలో అక్కడివారే కాదు... వలసపోయినవారూ అప్రమత్తంగా ఉండక తప్పదు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com



## ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన విజయ్



చెన్నై : వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజరు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నేటి నుంచి ఎన్నికలు జరిగే వరకు ఆయన రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయనున్నారు. అయితే విజరు పార్టీని స్థాపించిన తర్వాత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మొదటగా ఆయన తిరుచ్చి నుంచే తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఈరోజు ఉదయం చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో తిరుచ్చికి వచ్చిన ఆయనకు ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన ఆయన అభిమానులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ప్రచార వాహనం ఎక్కారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

## తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగు రోజులు భారీ వర్షాలు



అమరావతి : అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మరో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడనం కేంద్రీకృతమైందని ఐఎండీ తెలిపింది. 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని అంచనా వేసింది.

### ఎపిలో, తెలంగాణలో భారీ వర్షాలు

అల్పపీడనం ప్రభావంతో ఎపిలో మూడు నాలుగు రోజులు అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువొచ్చని వివరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణలోనూ 5 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేశాయి. రేపటి రోజున పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలతోపాటు 30 -40 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## మోడీ మణిపూర్ పర్యటన హాస్యాస్పదం : ఖర్గే



న్యూఢిల్లీ : మణిపూర్‌లో చెలరేగిన అల్లర్లు గత రెండేళ్లకు పైగానే కొనసాగుతున్నాయి. అక్కడ కుకీలు, మైతీలు మధ్య జరిగిన ఘర్షణల కారణంగా వందలాది మంది మృతి చెందారు. అయినప్పటికీ ఇన్నేళ్లలో ఒక్కసారి కూడా మోడీ మణిపూర్‌లో పర్యటించలేదు. దీంతో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈ నేపథ్యంలో శనివారం మోడీ మణిపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటించాలని మోడీ ప్లాన్ చేసుకోవడం హాస్యాస్పదమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ పర్యటన టోకెనిజమని.. గాయపడిన ప్రజలకు మోడీ చేసిన తీవ్ర అవమానం అని దుయ్యబట్టారు. సహాయ శిబిరాల్లో ప్రజల కష్టాలు వినకుండా ఇంఫాల్, చురచంద్‌పూర్‌లలో జరగబోయే రోడ్‌షోలలో మాత్రమే మోడీ పాల్గొనడం పిరికితనమే తప్ప మరొకటి కాదు అని ఖర్గే ఎక్స్‌పోస్టులో విమర్శించారు. మోడీ పలుమార్లు విదేశీ పర్యటనపైనా ఖర్గే కామెంట్ చేశారు. 'మణిపూర్ రాష్ట్రంలో హింస వల్ల 300 మంది చనిపోయారు. 67 వేల మంది నిరాశ్రయులయ్యారు. 1500 మంది గాయాలపాలయ్యారు. మోడీ మాత్రం 46 విదేశీ పర్యటనలు చేశారు. రాష్ట్రంలోని మీ పౌరులతో రెండు సానుభూతి మాటలను చెప్పడానికి ఒక్కసారి కూడా అక్కడ పర్యటించలేదు. చివరిగా మీరు 2022 జనవరిలో పర్యటించారు. అది కూడా ఎన్నికల కోసం. మీ డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చాక మణిపూర్ అమాయక జీవితాలను బుల్డోజ్ చేసింది' అని ఖర్గే అన్నారు.

## మిజోరాంలో చారిత్రక రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ



మిజోరాం : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం మిజోరాంలో చారిత్రక రైల్వే లైన్‌ను ప్రారంభించారు. మిజోరాంలోని బైరాబి-సైరాంగ్ రైల్వే లైన్‌ను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. మిజోరాంకు రాలేకపోయినందుకు క్షమించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భగా మోడీ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కేవలవం రైల్వే కనెక్షన్ కంటే ఎక్కువ అని, ఇది మిజోరాం పరివర్తనకు జీవనాడిగా అభివర్ణించారు. ఇది జీవితాలను, జీవనోపాధిని విప్లవాత్మకంగా మారుస్తుందన్నారు. రైతులు, వ్యాపారాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే పర్యాటకం, రవాణా రంగాల్లో.. ఉపాధి అవకాశాలు సృష్టించడానికి వీలు కల్పిస్తుందని వివరించారు. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా చెప్పారు. 2025-26 మొదటి త్రైమాసికంలో దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి చెందిందని, ఇది ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఎగుమతుల పురోగతే కారణం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మేడ్-ఇన్-ఇండియా ఆయుధాలే కీలక పాత్ర పోషించాయన్నారు. ఇక జీఎస్టీ సంస్కరణలను కూడా ప్రధాని ప్రశంసించారు. అనేక ఉత్పత్తులపై పన్నుల భారం తగ్గిందని, దీంతో పేద కుటుంబాలపై భారం తగ్గిందని చెప్పారు. టూత్‌పేస్ట్, సబ్బు, నూనె, నిత్యావసర వస్తువులపై ఇప్పుడు 5 శాతమే జీఎస్టీ ఉందని అన్నారు. తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన మందుల ధరలు కూడా తగ్గాయని వెల్లడించారు. మిజోరం రాజధాని ఐజ్వాల్‌కు రైల్వే లైన్ వేసే ప్రాజెక్టుకు ప్రధాని మోడీ 2014లో శంకుస్థాపన చేశారు. అప్పటివరకు మిజోరంలోని బైరాబి వరకు మాత్రమే రైల్వే లైను ఉండేది. అసోం సరిహద్దుకు సమీపంలోని ఈ స్టేషన్ వరకు లైన్ ఉన్నప్పటికీ మిజోరం ప్రజలకు పెద్దగా ఉపయోగం లేకపోవడంతో, రాజధాని ఐజ్వాల్‌ను కలిపే లక్ష్యంతో ఈ బైరాబి నుంచి ఐజ్వాల్ పక్కనుండే సారురంగ్‌కు లైన్ ప్రాజెక్ట్ చేపట్టారు. రూ.5 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయ్యేసరికి రూ.8 వేల కోట్లకు పైగా ఖర్చయ్యింది. ఈ ప్రాజెక్ట్ రాజధానికి రైల్ కనెక్టివిటీ ఏర్పడింది.

## విద్య, వైద్యం జాతీయాకరణ జరగాలి



విద్య-, వైద్య రంగాలలో నెలకొన్న అసమానతలు తొలగించకుండా సామాజిక,-ఆర్థిక-, రాజకీయ -సాంస్కృతిక రంగాలలో సమానత్వం సాధించడం అసాధ్యం. ప్రజల మధ్య సోదర భావం, జాతీయ ఐక్యత, సమైక్యత సాధించాలంటే విద్య,-వైద్య రంగాలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా తగు చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ విద్య, -వైద్య సంస్థలపై ప్రజలకు విశ్వాసం కలిగించేందుకు తగిన కృషి జరపాలి. అంతర్గత వలసాధిపత్యాన్ని, వనరుల దోపిడీ, తరలింపును నిరసిస్తూ తెలంగాణ ప్రజలు ప్రజాస్వామిక పద్ధతుల్లో సుదీర్ఘకాలం పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. విద్య, -వైద్యరంగాలలో ప్రైవేట్, కార్పొరేట్ విధానాన్ని సంపూర్ణంగా నిషేధిస్తూ సమగ్ర చట్టం తేవాలి. విద్య-, వైద్యం పేరిట జరిగే దోపిడీని అరికట్టాలి. ప్రజలందరికీ ఒకే రకంగా ఉపయోగపడేలా కమ్యూనిటి (ప్రజా) విద్యాలయాలు,-వైద్యశాలలు స్థాపించి అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించి ప్రజలకు అందుబాటులో వుంచాలి. ప్రభుత్వ ఉద్యోగాలకు, పదవులకు ప్రభుత్వ విద్యా సంస్థలల్లో చదివిన వారే అర్హులు అనే నిబంధనను విధిగా తీసుకు రావాలి. ప్రభుత్వ ఉద్యోగులు, -ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివించాలనే విధి విధానాలను రూపొందించాలి. పాలకులకు ఒక న్యాయం, ప్రజలకు వేరొక న్యాయం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. పాలకులు, -ప్రజలు అందరూ ఒకే రకమైన విద్య, -వైద్య సదుపాయాలు పొందాలి. అందుకోసం విద్య-, వైద్య రంగాలలో సమూల మార్పులు తేవాల్సివుంది. ఈ సామాజిక లక్ష్యం నెరవేరాలంటే యుద్ధప్రాతిపదికన విద్య, -వైద్య రంగాలను జాతీయాకరణ చేయడమే ఏకైక పరిష్కార మార్గం. రాజకీయ పార్టీలు విద్య-, వైద్యంపై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి. విద్య-, వైద్యం జాతీయాకరణ జరిగేంత వరకు ఆయా పార్టీలు, ప్రజాసంఘాలు, ఉద్యమ, ఉద్యోగ, హక్కుల సంఘాలు ప్రజలపక్షం వహిస్తూ ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలి. విద్య, వైద్యం సమాజపరమైన ఉమ్మడి అంశంగా పరిగణిస్తూ పాలకుల విధానంలో మార్పురావాలి. పాలకులు తమకు తాముగా ప్రభువులుగానో, గొప్పవాళ్ళుగానో ఊహించుకుంటూ ప్రజలకన్నా భిన్నమైన వసతులను, సౌకర్యాలను, రక్షణలను పొందుతున్నారు. నిజానికి ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులుగా, ప్రజాధనానికి రక్షకులుగా ఉండాలి. పాలనలో నిజాయితీ, పారదర్శకత, చిత్తశుద్ధి, అంకితభావం అన్నింటికి మించి ప్రజాస్వామిక, మానవీయ విలువలు పాటించాలి. విద్య, -వైద్యంలో నిర్మాణపరమైన, నిర్వాహణ పరమైన లోపాలను గుర్తించి ప్రజాస్వామిక విలువల దృష్టితో సవరించాలి. కులాల పేరిట, మతాల పేరిట విద్యా సంస్థల ఏర్పాటు, వసతి గృహాల ఏర్పాటు తక్షణమే రద్దు చేయాలి. వసతి గృహాలు ఒక చోట, -విద్యాలయాలు మరొక చోట అనేది కూడా సరైంది కాదు. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు ఒకే క్యాంపస్‌లో వుండే విధంగా మండల కేంద్రం యూనిట్‌గా ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులు- విద్యార్థులు అదే క్యాంపస్‌లో నివాసం ఉండేటట్లు చూడాలి. అన్ని రకాల అవసరాలు, సౌకర్యాలు అక్కడే ఏర్పాటు చేయాలి. 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువే విద్యార్థులు ప్రతి మండలంలో సగటున 8 నుండి 10 వేల వరకు ఉంటారు. ఒకే చోట ఈ మొత్తం విద్యార్థులకు సరిపడా అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పించడం పెద్ద కష్టమైన పనేమీ కాదు. మొత్తం విద్యా బోధనను ఇంగ్లీష్ మీడియంలోనే నిర్వహించాలి. పాఠశాల స్థాయి నుండే అనుభవపూర్వక విద్యను ప్రవేశపెట్టాలి. కులవృత్తులను వృత్తి విద్యా కోర్సులుగా పరిగణించాలి. కంప్యూటర్ విద్యను ప్రాథమిక స్థాయి నుండే తప్పనిసరి చేయాలి. ఉన్నత విద్య కోసం నిర్వహించే అన్ని రకాల పోటీ పరీక్షలను రద్దుచేయాలి. పిజి, పిహెచ్‌డి చదువులకోసం జిల్లా కేంద్రంగా అన్ని రకాల కోర్సులతో యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలి. విద్యా సంస్థల సమయ పాలన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్ణయించాలి. మిగతా సమయాన్ని అనుభవపూర్వక వృత్తి విద్యకు కేటాయించాలి. ఇంటర్ మీడియేట్‌లో ఉన్న స్వేచ్ఛపూరిత అడ్మిషన్ ప్రక్రియనే అన్నిరకాల ఉన్నత చదువులకు వర్తింప చేయాలి. ప్రస్తుత విద్యా వ్యవస్థలో నెలకొని ఉన్న లోపాలను గుర్తించి సవరించాలి. ఇంటర్ తర్వాత అన్ని రకాల డిగ్రీ, పిజి, పిహెచ్‌డి కోర్సులకు నేరుగా అవకాశం కల్పించాలి. ప్రజాస్వామిక, శాస్త్రీయ, లౌకిక దృక్పథంతో విద్యా నిర్మాణంజరగాలి. చదువులకు, కొలువులకు సంబంధంలేని విద్యా విధానాన్ని తొలగించాలి. ప్రైవేట్ విద్య-, వైద్య సంస్థలను, కోచింగ్ సెంటర్లను పూర్తిగా నిషేధించాలి. ఇప్పటివరకు ప్రైవేట్ విద్య, -వైద్య సంస్థల్లో పనిచేసిన అధ్యాపకులకు, డాక్టర్లకు అనుభవం, అర్హతలను, అవసరాలను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆర్ఎంపి, పిఎంపిలుగా ఉన్న గ్రామీణ వైద్యులకు అర్హత, అనుభవాలను బట్టి శిక్షణ ఇచ్చి ప్రభుత్వ గ్రామీణ వైద్య సహాయకులుగా నియమించాలి. వివిధ సంక్షేమ పథకాల పేరుతో విద్య, -వైద్య రంగాల నుండి ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు చేరుతున్న నిధులతో ప్రభుత్వమే నాణ్యమైన, మెరుగైన చక్కటి విద్య-, వైద్యాన్ని ప్రజలకు అందించవచ్చు. అంగన్వాడీ కేంద్రాలను, పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చి దిద్ది, (ఎల్‌కెజి, యుకెజి) విద్యను అందించాలి. విద్య,- వైద్య సేవల నిమిత్తం ప్రజల నుండి ఏ రూపేన, ఏ విధమైన ఖర్చులు, ఫీజులు వసూలు చేయరాదు. మొత్తం నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. దేశరక్షణ రంగంతో సమానంగా విద్య-, వైద్య రంగాలను పరిగణించి నిధులు కేటాయించాలి. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు విద్య-, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపులు ప్రస్తుత అవసరాలకు ఏమాత్రం సరిపడవు. ఈ రెండు రంగాలకు వేరువేరుగా కనీసం 20 శాతానికి తగ్గకుండా బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రజలు, ప్రభుత్వం ఈ రెండు రంగాలపై ప్రధాన దృష్టి సారించాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విద్య,-వైద్య సంస్థలను పూర్తిగా రద్దుచేసి వాటి స్థానంలో ప్రజా విద్య, వైద్య శాలలను నిర్మించాలి. విద్య, వైద్యం జాతీయాకరణ జాతికి జీవంపోసి బతుకుకు భరోసా నిస్తుంది. మానవహక్కులు, -ప్రాథమిక హక్కుల పరిరక్షణకు విద్య, వైద్యం జాతీయాకరణ ప్రధానమైనది. విద్య-, వైద్యం జాతీయాకరణ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం, ఆవశ్యకతను గుర్తించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రజాస్వామిక హక్కులను, ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రజల పక్షాన నిలవాల్సి ఉంది. సామాజిక, -ఆర్థిక, రాజకీయ రంగాలలో సమానత్వాన్ని, న్యాయాన్ని సాధించడానికి, జాతీయ సమైక్యత- సమగ్రతను కాపాడటానికి, ప్రజాస్వామిక పౌరసమాజ నిర్మాణానికి విద్య, వైద్యం జాతీయాకరణ దోహద పడుతూ సకల జనుల సమగ్రాభివృద్ధికి ప్రేరణగా నిలుస్తుంది. విద్య-, వైద్యం జాతీయాకరణ భారత జాతీయ సమాజానికి దారిచూపే వెలుగు రేఖ అవుతుంది.

## వీసాలపై వెయ్యికళ్ల నిఘా




అమెరికాలోని భారతీయ విద్యార్థుల కదలికలపై నిఘా పెంచిన సంగతి తెలిసిందే. భారత దేశంనుంచి విద్యార్థులు నిజంగా చదువులకోసం వచ్చారా లేదా చట్ట వ్యతిరేకంగా ఏవైనా ఉద్యోగాలు చేస్తున్నారా? సరైన అధికారిక పత్రాలతో వచ్చారా? వాళ్ల బ్యాంకు లావాదేవీలు ఎలా ఉన్నాయి? తదితర అంశాలపై తీవ్రంగా నిఘా కొనసాగుతోంది. అదేవిధంగా ఇప్పుడు తాజాగా హెచ్1బి, ఎఫ్1 వీసాదారుల అనధికారిక సంపాదనపైనా నిఘా పెడుతున్నారు. ఈ మేరకు పన్ను చెల్లింపుదారుల సమాచారాన్ని ఇమిగ్రేషన్ అధికారులకు ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అందించడం మొదలైంది. పన్నులు చెల్లించిన, దాఖలు చేసిన ఆదాయం కంటే అనధికారిక సంపాదనపైనే పరిశీలించడం ప్రారంభమైంది. దీంతో సైడ్ ఇన్‌కమ్‌పై ఆధారపడే అనేక మంది వలసదారులను అమెరికా నుంచి పంపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలో ఇప్పుడు వలసదారులకు సైడ్ ఇన్‌కమ్‌ను నేరంగా పరిగణించే పరిస్థితి ఏర్పడింది. రాయబార కార్యాలయాలు, పోర్టుల వద్ద ప్రవేశ సమయంలో హెచ్1బి వీసాదారులను ఈ విషయాలపై ప్రత్యేకంగా ప్రశ్నిస్తున్నారు. గతంలో విద్యార్థులుగా ఉన్నప్పుడు అనధికారికంగా ఎలాంటి వ్యవహారాలు సాగించారో ఆరా తీస్తున్నారు. దీనికి తోడు సోషల్ మీడియా వెట్టింగ్ ద్వారా వీసాదారుల ప్రవర్తనను పరిశీలిస్తున్నారు. కొన్ని నెలల క్రితం అమెరికాలో చదువుకుంటున్న విద్యార్థులు తమ యూనివర్శిటీల క్యాంపస్‌ల బయట పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారన్న అనుమానం ఎక్కువైంది. అమెరికా యూనివర్శిటీల్లో లక్షమందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరందరిపై నిఘా కొనసాగుతోంది. అమెరికాలో ఎంఎస్ చేసిన తరువాత తాత్కాలిక ఉద్యోగాలు చేసుకోవడానికి (ఇవి కూడా స్కిల్డ్ మాత్రమే) ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఒపిటి) ఇస్తారు. 202324 గణాంకాల ప్రకారం భారతీయ విద్యార్థులు 97,556 మంది ఒపిటి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒపిటి చేసిన తరువాత ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా మరికొంత కాలం అమెరికాలో ఉండవచ్చు. అయితే ఇప్పుడు అలాంటి అవకాశం కనిపించడం లేదు. ఎంఎస్ పూర్తయిన వెంటనే ఉద్యోగం వస్తే సరేసరి. లేకుంటే మూటాముల్లె సర్దుకుని వెంటనే స్వదేశానికి బయలుదేరక తప్పదు. అమెరికా వెళ్లడంకోసం ఒక్కో విద్యార్థి సగటున రూ. 35 లక్షల నుంచి రూ. 49 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. వీరు అమెరికాలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేసి అప్పులు తీర్చగలుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒపిటి ఎత్తివేస్తే తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందని ఆవేదన చెందుతున్నారు. విద్యార్థులు చదువుకోసం కాకుండా వేరే ఉద్యోగాల కోసమో, ఉపాధి కోసమో వచ్చినట్టు తేలితే చిక్కులు తప్పవు. ఇదంతా అమెరికాలోని ఉద్యోగాలు అమెరికా వాళ్లకే (మేడ్ ఎగైన్ గ్రేట్ అమెరికా మాగా) అన్న నినాదం ఊపందుకుంటోంది. అమెరికాలో మొత్తం జనాభాలో 1.5 శాతం వరకు ప్రవాస భారతీయుల ఉనికి కనిపిస్తోంది. అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న వివాదం ఎక్కువవుతోంది. ఇదే వీసాదారుల పాలిట శాపంగా తయారవుతోంది. హెచ్1బి వీసాల్లో 70 శాతం భారతీయులే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులన్న ద్వేషం జడలు విప్పుతోంది. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకుని పనిచేయించుకోవడంతో ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించవలసి వస్తోందని ట్రంప్ ప్రభుత్వం లెక్కలు తీస్తోంది. ఏటా దాదాపు 10,000 మంది హెచ్1బి వీసాదారులతోపాటు 60,000 నుంచి 70,000 మంది విద్యార్థులు అమెరికాకు వస్తుంటారు. వీరిలో 80% కంటే ఎక్కువ మంది యువతరం ఐటి, ఫైనాన్స్‌లో పనిచేస్తున్నవారే ఉంటున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆశయానికి ఈ హెచ్1బి ప్రక్రియ దెబ్బతీస్తుందని ట్రంప్ అభిప్రాయం. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది.ద

వీసా తిరస్కరణలు అత్యధికంగా పెరిగాయి. మన దేశంనుంచి అమెరికాకు వెళ్లడానికి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హెచ్1బి వర్క్ పర్మిట్, ఎఫ్1 స్టూడెంట్ వీసా, హెచ్4 డిపెండెంట్ వీసా, హెచ్3 వీసా, 01 వీసా, పి వీసా, ఆర్1 రెలీజియన్ వీసా ఈ విధంగా నాన్ ఇమిగ్రెంట్ వీసాల ద్వారా అమెరికాకు వెళ్తుండటం పరిపాటిగా వస్తోంది. అయితే ఇప్పుడు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఇకపై మరో దేశంలో ఇంటర్వ్యూకు హాజరయ్యే అవకాశం లేదని తాజా నిబంధనలు చెబుతున్నాయి. వీరు తమ స్వదేశంలోనే అమెరికా ఎంబసి, కాన్సులేట్‌లో మాత్రమే ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ కోసం షెడ్యూల్ చేసుకోవాలని కొత్త నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. కొవిడ్ సమయంలో భారత్‌లో వీసా అపాయింట్‌మెంట్ కోసం దాదాపు మూడేళ్ల కాలం ఎదురు చూడవలసి వచ్చేది. దీంతో చాలా మంది భారతీయులు థాయ్‌లాండ్, సింగపూర్, జర్మనీ, బ్రెజిల్ వంటి దేశాలకు వెళ్లి త్వరగా వీసాలు పొందేవారు. ఇప్పటికే భారత్‌లో బీ1, బీ2 వీసాల ఇంటర్వ్యూలకు సుమారు మూడున్నర నెలల సమయం పడుతోంది. కొత్త నిబంధనల వల్ల ఎన్ని నెలలు పడుతుందో చెప్పలేం. ఇలాంటి కఠినతర ఆంక్షల కారణంగానే హెచ్1బి వీసాదారులు ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి ఇతర దేశాలపై మొగ్గు చూపడం ప్రారంభమైంది.

## అరుదైన క్యాన్సర్‌కు స్పార్క్ థెరపి



అమెరికాలోని వైద్యనిపుణుల బృందం క్యాన్సర్ అరుదైన రూపం అడెనాయిడ్ సిస్టిక్ కార్సినోమాకు చికిత్స చేయడంలో స్టెప్ అండ్ షూట్ స్పాట్ స్కానింగ్ ప్రోటాన్ ఆర్క్ థెరపీ (స్పార్క్) అనే అత్యంత అధునిక ప్రక్రియను విజయవంతంగా నెరవేర్చగలిగారు. ఈ చికిత్స ప్రోటాన్లను ఉపయోగించి కణితిని లక్షంగా చేసుకుని చుట్టుపక్కల కణజాలానికి హాని జరగకుండా చూస్తుంది. ఈ పద్ధతిలో రేడియేషన్ బీమ్ కణితి (ట్యూమర్) చుట్టూ తిరుగుతూ కణితికి మరింత ఎక్కువ మోతాదులో రేడియేషన్ అందిస్తుంది. ప్రోటాన్ పుంజం ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఆగి, ఆపై కణితి ఒక భాగాన్ని స్కాన్ చేస్తుంది. ఆ తర్వాత ప్రోటాన్ పుంజం మరో ప్రదేశానికి కదులుతుంది. అక్కడ కూడా కణితిని స్కాన్ చేస్తుంది. ఇలా ఒకదాని తర్వాత మరొకటిగా కణితి అంతటా స్కాన్ చేస్తుంది. ఈ పద్ధతిలో ముఖ్యమైన ప్రయోజనాలు ఏమిటంటే తక్కువ దుష్ప్రభావాలు ఉంటాయి. చుట్టుపక్కల కణజాలానికి హాని అంతగా ఉండదు. అందువల్ల చికిత్స తర్వాత దుష్ప్రభావాలు కూడా తక్కువగానే ఉంటాయి. కణితిని చాలా కచ్చితంగా లక్షం చేసుకుంటుంది. సాధారణ ప్రోటాన్ చికిత్సలతో పోలిస్తే చికిత్స సమయం తక్కువ. తల, మెడ, ప్రోస్టేట్ కాన్సర్లకు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు, ఇతర క్యాన్సర్లకు ఈ చికిత్సను ఉపయోగిస్తారు. సాధారణంగా రేడియేషన్ థెరపీలో అలసట, వికారం, మింగడంలో ఇబ్బంది వంటి దుష్ప్రభావాలు ఉంటాయి. కానీ ఈ ఆర్క్ థెరపీలో ఇలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయి. లేదా అసలు ఉండకపోవచ్చు. అమెరికా వైద్య నిపుణుల బృందం ఈ ఆర్కె థెరపీకి సంబంధించి మూడు సాంకేతిక ప్రక్రియల ఫలితాలను బేరీజు వేశారు. ప్రస్తుత ప్రామాణిక ఆరోగ్యభద్రత విధానం ఎస్ఎఫ్ఒ ఐఎంపిటి, స్టెప్ అండ్ షూట్ స్పార్క్, పూర్తి డైనమిక్ స్పార్క్ (కంప్యూటర్లతో ఉత్తేజపర్చడం). ఎస్ఎఫ్ఒ ఐఎంపిటీ కన్నా ఈ స్పార్క్ ప్రక్రియలు మెదడుకు సంబంధించి కణతుల్లో 10% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఆప్టికల్ చియాసిమ్‌కు 56% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఆప్టికల్ చియాసిమ్ అంటే మెదడులో ఎక్స్ ఆకారంలో ఉండే నేత్ర నాడీ వ్యవస్థ. నోటి కుహరం (ఓరల్ కెవిటి)కు 72% వరకు, స్పైనల్ కెనాల్‌కు 90% వరకు రేడియేషన్ డెలివరీని తగ్గిస్తాయి. ఈ విధానం కచ్చితంగా చెప్పుకోతగినదని పరిశోధకులు చెబుతున్నారు. తల, మెడలో ఉండే కణతులు డోస్ డెలివరీని పరిమితం చేయడం అనేది క్లిష్టతరమైన ప్రక్రియగా వైద్య నిపుణులు పేర్కొన్నారు. భరించగల స్థాయి కన్నా ఎక్కువ రేడియేషన్ డోస్‌ను ఆయా అవయవాలు గ్రహిస్తే సరిచేయలేని నష్టాన్ని కలిగిస్తాయని చెప్పారు. పూర్తి డైనమిక్ స్పార్క్ చికిత్స నిర్వహించడం మంచిదే కానీ ఆర్క్ చికిత్సలు రెండింటిలో భేదం స్వల్పమే. డైనమిక్ స్పార్క్‌లో డోస్ శక్తి, డెలివరీని నిరంతరం సర్దుబాటు చేయవలసి వస్తుంది. అదే స్టెప్ అండ్ షూట్ ప్రక్రియలో ముందుగా నిర్ణయించిన రూపకల్పన ప్రకారం మెషిన్ అనుసరిస్తుంది. అదీ కాక డైనమిక్ స్పార్క్ ప్రక్రియ ఇంకా అభివృద్ధి దశలో ఉందని, ప్రస్తుత సమాచార వ్యవస్థతో రెగ్యులేటరీ క్లియరెన్స్ కోసం నిరీక్షిస్తోందని పరిశోధకులు చెప్పారు. స్టెప్ అండ్ షూట్ స్పార్క్ చికిత్స అందుకున్న 46 ఏళ్ల మహిళకు పేరోటిడ్ గ్లాండ్ క్యాన్సర్ ఉంది. ఈ క్యాన్సర్ ఆమె ముఖం నాడీ వ్యవస్థ ద్వారా ఆమె కపాలం కింద వరకు పాకింది. 2024 ఆగస్టు లో ఈ బృందం ఆమెకు ఈ చికిత్స ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. స్టెప్ అండ్ షూట్ స్పార్క్ చికిత్స 33 సెషన్లు పూర్తి చేయించారు. ఈ చికిత్స పూర్తయిన తరువాత ఆమె స్వల్పంగా చర్మం నొప్పి కలిగిందని, తినేటప్పుడు లేదా పనులు చేసేటప్పుడు ఎలాంటి సమస్యలు రాలేదని పేర్కొంది. కపాలం దిగువ భాగం వంటి క్లిష్టమైన ప్రదేశాలకు డోస్ డెలివరీ కచ్చితంగా ఉండేలా చేయడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాధి సాధారణంగా లాలాజల గ్రంథులను ప్రభావితం చేస్తుంది. ఇది రొమ్ము, లాక్టియల్ గ్రంథులు, ఇతర స్రావకణజాలాల్లో కూడా తలెత్తుతుంది. నెమ్మదిగా సమీపంలోని కణాలను, నరాలకు పాకుతుంది. దీని రోగ నిర్ధారణ, నివారణ చికిత్స సవాళ్లతో కూడుకున్నది. ఈ అడెనాయిడ్ సిస్టిక్ కార్సినోమా లక్షణాలను పరిశీలిస్తే కణితి ఉన్న ప్రదేశం వద్ద నొప్పి ఎక్కువగా ఉండి అసౌకర్యం కలిగిస్తుంది. లాలాజల గ్రంథి ప్రాంతాల్లో గడ్డ లేదా వాపు వస్తుంది. ముఖనరాలు బలహీనం కావడం లేదా పక్షవాతం రావడం జరుగుతుంది. మింగడానికి ఇబ్బంది పడతారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. నిరంతరం దగ్గు లేదా గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి తీవ్రమైన లక్షణాలు పరిశీలిస్తే నరాలు ప్రభావితమైతే తిమ్మిరి లేదా జలదరింపు కలుగుతుంది. వ్రణం పుట్టి రక్తస్రావం జరుగుతుంది. ఈ వ్యాధిని మూడు రకాలుగా విశ్లేషించారు. ఒక్కో రకం విభిన్న ప్రవర్తనలు, రోగ నిరూపణలు ఉంటాయి. క్రిబ్రిఫార్మ్, గొట్టపురకం, ఘనరకం అనే ఈ మూడు రకాలను వైద్యులు ఆయా లక్షణాల బట్టి గుర్తించవలసి ఉంటుంది. క్రిబ్రిఫార్మ్ రకం జల్లెడలాంటి హిస్టోలాజికల్ నమూనాను కలిగి ఉంటుంది. ఇది అత్యంత సాధారణ రూపం. ఇది నెమ్మదిగా పెరుగుతుంది. దీన్ని గుర్తించడం కష్టం. ఆలస్యంగా రోగ నిర్ధారణ జరుగుతుంది. గొట్టపు రకం ఇది నెమ్మదిగా పెరుగుతుంది. ఇతర రకాలతో పోలిస్తే ఇది తేలికపాటి లక్షణాలను, నరాల ప్రమేయం తక్కువగా ఉంటుంది. ఘనరకం అత్యంత దూకుడుగా ఉంటుంది. కణితి ద్రవ్యరాశితో వేగంగా పెరుగుతుంది. మెటాస్టాటిస్ ప్రమాదం ఎక్కువ. తరచుగా ఇంటెన్సివ్ చికిత్స, పర్యవేక్షణ అవసరం. ప్రామాణిక చికిత్సలకు ఒకంతట ఇది లొంగదు. నిరంతరం ముఖం నొప్పిగా ఉన్నా, వాపు లేదా మింగడంలో ఇబ్బంది ఉన్నా వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. సకాలంలో రోగ నిర్ధారణ జరిగి, చికిత్స తీసుకుంటే సమస్యల ప్రమాదం తగ్గుతుంది. వెంటనే చికిత్స చేయకుండా అశ్రద్ధ చేస్తే కణితులు ఊపిరితిత్తులు, ఎముకలు, లేదా కాలేయానికి వ్యాపిస్తాయి. నొప్పి లేదా పక్షవాతానికి దారి తీస్తాయి. మింగడం ఇబ్బందిగా మారి, శ్వాస తీసుకోవడం లేదా మాట్లాడడం కష్టం అవుతుంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499